మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 23.09.2026 | సంపుటి : 01 | సంచిక : 264 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 23.09.2026 | Volume : 01 | Issue :264 | Pages : 12 | Cost : 2/- |





## రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్

- ముగ్గురు చిన్నారుల మృతి తీవ్ర విషాదం.. మరో 23 మందికి గాయాలు
- ప్రతి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: కేటీఆర్



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 22 :** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మరో 23 మంది చిన్నారులు గాయపడిన నేపథ్యంలో వారికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం మిగతా2లో...

## అట్టడుగు వర్గాల అభివృద్ధే

# ప్రభుత్వ లక్ష్యం

- దళితులు, ఆదివాసీలు, గిరిజనులను దృష్టిలో ఉంచుకునే సంక్షేమ పథకాలు
- పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలి: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** దళితులు, ఆది వాసీలు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.మంగళవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై నిర్వహించిన కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరాగాంధీని దళితులు, ఆదివాసీలు, గిరిజనులు ఇప్పటికీ మరిచిపోలేదని పేర్కొన్నారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదేనని కొనియాడారు. ఆమె స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 31 శాతం మంది లబ్ధిదారులు దళితులేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. మిగతా2లో...



## ఆదిలాబాద్ రిమ్స్‌లో

# అగ్ని ప్రమాదం

- ఏసీ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృతి
- 24 మందికి అస్వస్థత ..ప్రయివేటు ఆస్పత్రులకు తరలింపు
- విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఆస్పత్రిని సందర్శించినవైద్యారోగ్య శాఖ మంత్రి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 22 :** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తల్లి గర్భం నుంచి బయటకు వచ్చి కండ్లు కూడా సరిగా తెరవని నవజాత శిశువులు చికిత్స పొందుతున్న ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రంలో ఏసీలో షార్ట్‌సర్క్యూట్‌తో పేలుడు సంభవించింది. దీంతో ఒక్కసారిగా మిగతా2లో...

## వందే మాతరం పాడకుంటే జైలు శిక్ష కరెక్ట్ కాదు: సుప్రీంకోర్టు

**హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** జాతీయ గీతం 'వందేమా తరం'ను పూర్తిగా పాడేందుకు అభ్యంతరం వ్యక్తం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వానికి జాతీయ గీతం నిడివి, పరిధిని పెంచేందుకు అధికారం ఉందని, ఇది వ్యక్తిగత, సామూహిక మతస్వేచ్ఛను మిగతా2లో...



## ఒప్పందాన్ని తిరస్కరిస్తే .. ఇరాన్‌ను నాశనం చేస్తాం

- ఐరాస జనరల్ అసెంబ్లీలో ట్రంప్ బెదిరింపు



**న్యూయార్క్ సెప్టెంబర్ 22 :** పశ్చిమాసియాలో యుద్ధం ముగిం పుపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దాడులను పునఃప్రారంభించాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకో వాల్సి ఉందన్నారు. నవంబర్ 3న జరిగే మధ్యంతర ఎన్నికల మిగతా2లో...

## అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్

**హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్. లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాసేపట్లో ఆయనను కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి హైదరాబాద్ ఎర్రగడ్డలోని లక్ష్మీభాస్కర్ నివాసంతో పాటు మరో 7 ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి, మణికొండ, మిగతా2లో...



## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల

# ప్రదానోత్సవం

- దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న అనంత్ నాగ్
- ఉత్తమ నటుడి అవార్డును అందుకున్న మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్
- 'కల్కి 2898 ఏడీ'కి రెండు జాతీయ అవార్డులు
- తెలుగు సినిమాలు 'పుష్ప 2', 'కమిటీ కుర్రోళ్లు', '35.. చిన్న కథ కాదు', 'లక్కీ భాస్కర్'కు అవార్డులు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** ప్రతిష్ఠాత్మకమైన 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో తారల తళుకుబెళుకుల మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వేదికగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పలువురు ప్రముఖ సినీ నటులు, సాంకేతిక నిపుణులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, బాలీవుడు నటుడు కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. భ్రమయుగం చిత్రానికి మమ్ముట్టిని, చందూ ఛాపియన్ చిత్రానికి కార్తిక్ ఆర్యన్‌ను ఈ అవార్డు వరించింది. ఉత్తమ చిత్రంగా ఆర్టికల్ 370 నిలిచింది. ఈ చిత్రంలో నటించిన యామీ గౌతమ్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. అమరన్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజ్‌కుమార్ పెరియసామి అవార్డును అందు కున్నారు.సత్తా చాటిన తెలుగు సినిమాలు... జాతీయ అవార్డుల్లో మిగతా2లో...

## మూడు రాష్ట్రాల్లో 12 రాజ్యసభ

# స్థానాలకు ఎన్నికలు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 12 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. వీటిలో యూపీలో 10, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికల నోటిఫికేషన్ సెప్టెంబర్ 29న విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 వరకు గడువు విధించారు. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన, 9న ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు మిగతా2లో...

## భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు


2లో

## దసరాకు కొత్త పింఛన్లు

- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు


2లో

మన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ



# విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**● యాదాద్రి ప్లాంట్‌లో 4,000 మెగావాట్లకు కేవలం 400 మెగావాట్ల ఉత్పత్తి ● రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం: హరీశ్‌రావు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ముఖ్యనేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు 7 గంటలకు మించి విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆయన విమర్శించారు. 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ప్రస్తుతం కేవలం 400 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సామర్థ్యం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్టీపీసీ 800 మెగావాట్ల ప్లాంట్‌ను అందిస్తామని ప్రతిపాదించినప్పటికీ ప్రభుత్వం నిరాకరించిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తక్కువ వోల్టేజీ విద్యుత్ కారణంగా రైతుల వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రైతులకు నిరంతరాయం గా, నాణ్యమైన విద్యుత్ అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు సినిమాలు సత్తా చాటాయి. 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు లభించాయి. 'కల్కి 2898 ఏడీ' ప్రజాదరణ పొందిన ఉత్తమ చిత్రంగా నిలిచింది. అలాగే సినిమాకు అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషించిన ప్రొడక్షన్ డిజైనర్ నితిన్ జిహానికి బెస్ట్ ప్రొడక్షన్ డిజైనర్ అవార్డు లభించింది. 'కల్కి 2898 ఏడీ' చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు అశ్వినీదత్, స్వప్నదత్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని అవార్డులు అందుకున్నారు.
'పుష్ప 2' చిత్రానికి ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్‌గా సుకుమార్ జాతీయ అవార్డును అందుకున్నారు.
ఇక కమిటీ కుర్రోళ్లు, 35.. చిన్న కథ కాదు, లక్కీ భాస్కర్ సహా పలు చిత్రాలు వివిధ విభాగాల్లో మొత్తం 9 అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం.
'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి రెండు కేటగిరీల్లో వచ్చిన అవార్డులను మేకర్స్ అందుకున్నారు.
పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి, శ్రీ రాధా దామోదర స్టూడియోస్ తరపున నిహారిక కొణిదెల 'ఉత్తమ తెలుగు చిత్రం' విభాగంలో 'రజత కమలం' అవార్డును స్వీకరించగా, దర్శకుడు యదు వంశీ కూడా ఈ ప్రతిష్టాత్మక అవార్డుని అందుకున్నారు.
ఈ చిత్రానికి పి. రవి కుమార్ 'ఉత్తమ మేకప్' అవార్డును అందుకున్నారు.
ఈ వేడుకకు నాగబాబు, పద్మజ కొణిదెల, ఫణి అడపాక తదితరులు హాజరయ్యారు.

# మూడు రాష్ట్రాల్లో 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్టు ఈసీ ఒక ప్రకటనలో వెల్లడించింది. యూపీలో నవంబర్ 25తో ముగియనున్న 10 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీరిలో బిజెపికి చెందిన అరుణ్‌సింగ్, గీతా శాక్య, నీరజ్ శేఖర్, బృజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, హర్దీప్‌సింగ్ పురి ఉన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్‌గోపాల్ యాదవ్, బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన రామ్‌జీ గౌతమ్ పదవీకాలం కూడా ముగియనుంది. మాజీ ఉపముఖ్యమంత్రి దినేశ్ శర్మ రాజీనామాతో మరో రాజ్యసభ స్థానం సెప్టెంబర్ 11 నుంచి ఖాళీగా ఉంది. అండమాన్-నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన నేపథ్యంలో ఆయన రాజీనామా అమల్లోకి వచ్చింది. ప్రస్తుత అసెంబ్లీ బలాబలాల ప్రకారం యూపీలో బిజెపి నేతృత్వంలోని కూటమి 8 స్థానాలు, సమాజ్‌వాదీ పార్టీ 2 స్థానాలు గెలుచుకునే అవకాశముందని రాజకీయ లెక్కలు సూచిస్తున్నాయి. దీంతో బీఎస్పీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చు. ఇక ఉత్తరాఖండ్‌లో బిజెపి సభ్యుడు నరేశ్ బన్సాల్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఆ ఒక్క స్థానానికి ఎన్నిక జరగనుంది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో నటులు కోయెల్ మల్లిక్‌గా ప్రసిద్ధి చెందిన రుక్మిణి మల్లిక్ జూలై 16న రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికైన సభ్యులు 2032 ఏప్రిల్ 2 వరకు మిగిలిన పదవీకాలాన్ని కొనసాగిస్తారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మంటలు చెలరేగడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. వైద్య సిబ్బంది కేకలు వేస్తూ బయటకి వచ్చి ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు వస్తున్నాయని తెలపడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ విభాగానికి చేరుకుని 27 మంది నవజాత శిశువులను కాపాడారు. అందులో ఒకరు అప్పటికే మృతి చెందారు. ఇద్దరు చిన్నారులు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ప్రాణం కోల్పోయారు.

**అర్ధరాత్రి ఉరుకులు పరుగులు**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్)లోని ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రంలో సోమవారం 11.45 గంటల సమయంలో కు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ విభాగంలోని రిసెప్షన్ వద్ద ఉన్న ఏసీలో షార్ట్‌సర్క్యూట్‌తో పేలుడు సంభవించింది. అందులోని గ్యాస్ లీకై దట్టమైన పొగ అలుముకుంది. అక్కడున్న వైద్యులు, సిబ్బంది భయంతో పరుగులు తీశారు. దీంతో అక్కడ ఏం జరుగుతుందో తెలియని అయోమయం నెలకొంది. తల్లిదండ్రులు, కుటుంబీకులు కొంత మంది సిబ్బంది లోపలకు వెళ్లి చిన్నారులను ఒక్కొక్కరినీ బయటకు తీసుకొచ్చారు. అప్పటికే చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రుల రోదనలు, చిన్నారుల ఏడుపులతో ఆ వార్డు దద్దరిల్లింది. మిగతా వార్డుల్ల చికిత్స పొందుతున్న రోగుల సహాయకులు, వైద్య సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. కొంతమంది సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి నవజాత శిశువులను కాపాడారు. అయినప్పటికీ ఓ శిశువు పొగతో ఊపిరాడక ప్రాణం కోల్పోయింది. ప్రమాద తీవ్రత పెరగకుండా ఆ వార్డులో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో ఇంక్యుబేటర్లు పనిచేయడం ఆగిపోయాయి. వెంటిలేటర్లపై ఉన్న నలుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్ధరాత్రి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ రిమ్స్‌కు చేరుకుని సంఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులను జిల్లా కేంద్రంలోని ప్రయివేటు చిల్డ్రన్ ఆస్పత్రులకు తరలించారు.

**కండ్లు తెరవక ముందే ఆగిన ఊపిరి**

ఇచ్చోడ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన సలీంఖాన్(ఫీర్‌ఖాన్)-సబానాఖాన్‌కు శుక్రవారం పాప జన్మించింది. ఏడు నెలలకే పాప జన్మించడంతో ఎస్ఎన్‌సీయూలో ఉంచారు. షార్ట్ సర్క్యూట్‌తో మంట లు వ్యాపించడంతో ఊపిరాడక చిన్నారి మృతి చెందింది. ఇంద్రవెల్లి మండలంలోని గిన్నెరకు చెందిన షేకుబాయి-కుమ్ర దినేష్ దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ జన్మించింది. ఎనిమిది నెలలకే బిడ్డ పుట్టడంతో ఎస్ఎన్‌సీయూలో ఉంచారు. పొగ వల్ల అస్వస్థతకు గురైన చిన్నారిని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన సబా సమ్రిన్-తౌఫిక్ దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ జన్మించింది. బరువు 1100 గ్రాములే ఉండటంతో ఎస్ఎన్‌సీ యూలో ఉంచారు. పొగతో ఊపిరాడక చిన్నారి అస్వస్థతకు గురైంది. మొదట జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం నిర్మల్, అక్కడి నుంచి నిజామాబాద్‌కు తరలించారు. అక్కడికి చేరుకునే సమయంలోనే చిన్నారి మృతిచెందింది.

**సమగ్ర విచారణ చేపడతాం : మంత్రి దామోదర రాజనర్సింహ**

వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జడ్ చోంగ్తూ, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో మంగళవారం రిమ్స్‌కు చేరుకున్నారు. ఎస్ఎన్‌సీయూతో పాటు పలు వార్డులను పరిశీలించారు. రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. దాదాపు గంటకుపైగా పలువురు రోగులతో మాట్లాడి సంఘటన తీరు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ ఆడిట్‌లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లో అందే నివేదిక ఆధా రంగా తగు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా 150 పడకలతో కూడిన మాతా శిశుసంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేప డతామన్నారు. వంద రోజుల్లో రిమ్స్ ప్రక్షాళన చేపట్టి రూపురేఖలు మార్చుతామన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని చెప్పారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని వివరించారు. తెలంగాణలో 3 కోట్ల 48 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని సీఎం తెలిపారు. సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మెరుగైన భోజనం అందించగలుగుతున్నామని చెప్పారు. ఈ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బాధితులకు అందించాల్సిన నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. "చదువొక్కటే జీవితాలను మారుస్తుంది. అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదు. పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించండి. రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల అభివృద్ధికి కృషి చేద్దాం. ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

# రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కారణంగానే ఇంతటి దుర్ఘటన చోటుచేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. అభంశుభం తెలియని చిన్నారులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ వైద్య రంగం నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలోని పరిస్థితులపై జిల్లా స్థాయి బీఆర్ఎస్ నాయకులు పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికీ చర్యలు తీసుకోలేదని కేటీఆర్ పేర్కొన్నారు. పిల్లల వార్డులో అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ పర్యవేక్షణ లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర ఘటన చోటుచేసుకుందని విమర్శించారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తక్షణమే తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విద్యుత్, అగ్నిమాపక, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారులను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కేటీఆర్ కోరారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# వందే మాతరం పాడకుంటే జైలు శిక్ష కరెక్ట్ కాదు: సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఉల్లంఘించదని తెలిపింది. వందేమాతరంలోని ఒకటి లేదా అన్ని చరణాలను పాడటానికి అభ్యంతరం తెలిపేవారిని శిక్ష?ర్హమైన పరిణామాలకు గురిచేయకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం పేర్కొంది. ఇక్కడ జాతీయ గీతం ఏమిటనేది వివాదాస్పదం కాదని, జాతీయ గీతం ఎలా ఉండాలి, అది రెండు చరణాలా లేదా నాలుగు చరణాలా అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయిస్తుందని ధర్మాసనం పేర్కొంది. అయితే ఆర్టికల్ 25, 26 (మత స్వేచ్ఛ)ను ఉల్లంఘించలేరు లేదా మనస్సాక్ష?కి విరుద్ధంగా వ్యవహరించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోలేరని స్పష్టం చేసింది. జాతీయ గీతంలోని ఒకటి లేదా అన్ని చరణాలను ఆలపించాలా వద్దా అనేది వ్యక్తి తన మనస్సాక్షి ప్రకారం నిర్ణయించుకోవచ్చని, అందుకు నిరాకరించినందుకు అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోరాదని ధర్మాసనం తెలిపింది. మత స్వేచ్ఛ, రాజ్యాంగబద్ధమైన సహనం, మౌనంగా అభ్యంతరం తెలిపే హక్కును సమర్థిస్తూ 1986లో 'బిజోయ్ ఇమ్మాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటికీ వర్తిస్తుందని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. చరిత్రను శ్రద్ధగా చదివిన ఎవరికైనా జాతీయ గీతం గురించి తెలిసి ఉంటుందని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుండే 'వందేమాతరం' జాతీయ గీతంగా ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే నిర్ధారణకు రావడానికి ఆచార వ్యవహారాలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. జనవరిలో హోంశాఖ జారీ చేసిన పరిపాలనా ఆదేశాలు, జూలైలో తదుపరి సర్క్యులర్‌తో కలిపి, జాతీయ గౌరవానికి అవమానాలను నివారించే (సవరణ) చట్టం, 2026ను సవాలు చేస్తూ ప్రముఖ కర్ణాటక గాయకుడు, రచయిత టి.ఎం. కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం నుండి కోర్టు స్పందన కోరింది.

# ఒప్పందాన్ని తిరస్కరిస్తే .. ఇరాన్‌ను నాశనం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఇరాన్‌తో ఒప్పందం కుదురుతుందని అంచనా వేస్తూనే, ఒకవేళ ఒప్పందాన్ని తిరస్కరిస్తే ఇరాన్‌ను నాశనం చేస్తామని బెదిరించారు. మంగళవారం ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ట్రంప్ ప్రసంగిస్తూ ఇరాన్‌కు రెండు ప్రత్యామ్నాయాలను సూచించారు. ఒకటి.. దేశాన్ని పునర్నిర్మించుకోవడానికి వీలు కల్పించే ఒప్పందం చేసుకోవడమా లేక అమెరికా సైనిక చర్యను కొనసాగించడమా తేల్చుకోవాలని హెచ్చరించారు. "నేను ఇస్లామిక్ రిపబ్లిక్‌ను త్వరగా నాశనం చేయాలా? లేక వారి మనుగడకు అవకాశం లేకుండా భవిష్యత్తు వైభవం లేదా తరాలపై ఆశ లేకుండా నరకానికి పంపాలా?" అని ట్రంప్ అన్నారు. అమెరికా సైనిక చర్యను ట్రంప్ సమర్థించడంతో ఇరాన్ ప్రతినిధులు వాకౌట్ చేశారు. దీంతో హాలులో కేవలం ఒక ప్రతినిధి మాత్రమే మిగిలినట్టు సమాచారం. అదే విధంగా "వారు ఒకప్పుడు మధ్యప్రాచ్యంలో పెత్తనం చెలాయించేవారు, కానీ ఇప్పుడు అలా లేరు" అని ఇరాన్‌ను ప్రపంచంలోనే ఉగ్రవాదా నికి ప్రధాన స్పాన్సర్‌గా ట్రంప్ అభివర్ణించారు. టెహ్రాన్‌తో ఒప్పందం కోసం వాషింగ్టన్ పదేపదే ప్రయత్నించిందని, కానీ ఇరాన్ ఆ ప్రయత్నాలను తిరస్కరించిందని చెప్పారు. టెహ్రాన్ తన క్షిపణి , డ్రోన్ సామర్థ్యాలను విస్తరిస్తోందని, అవి ఐరో పాకు ముప్పు కలిగించగలవని కూడా ట్రంప్ ఆరోపించారు.

**ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ పిలుపు**

టెహ్రాన్‌పై ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ ఆయా దేశాలను కోరారు . వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులను ఖండించినందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి ధన్యవాదాలు తెలిపారు. "ఇప్పుడు మనం ఒత్తిడిని కొనసాగించడంలో అంతే ఐక్యంగా ఉండాలి" అని ఆయన అన్నారు. హోర్ముజ్ జలసంధి గుండా యూఎస్ నౌకాదళం 1 బిలియన్ బ్యారెళ్లకు పైగా చమురును రవాణా చేసిందని అన్నారు.

# అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో ఆయనకు ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. అలాగే యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట్‌లో నాలుగు ఓపెన్ ప్లాట్లతో పాటు విశాఖపట్నంలో 800 చదరపు గజాల ఓపెన్ ప్లాట్ గుర్తించామని చెప్పారు. అలాగే బ్యాంకు ఖాతాల్లో రూ. 41లక్షలు, పోస్టాఫీసులో రూ. 12 లక్షలు డిపాజిట్ల రూపంలో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇక ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో రూ. 35 లక్షలు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ. 29.55 లక్షలు పెట్టుబడులు పెట్టినట్లు కనుగొన్నామని ఏసీబీ అధికారులు వివరించారు. దీంతో పాటు 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారమని ఏసీబీ అధికారులు తెలిపారు. జాగ్వార్, ఆడీ, టాటా నెక్సాన్ సహా 3 కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా వంటి నాలుగు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు గుర్తించారమని అన్నారు. సుమారు రూ. 5 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు ఉన్నాయని కూడా చెప్పారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రకారం లక్ష్మీభాస్కర్ మొత్తం ఆస్తుల విలువ రూ. 6.13 కోట్లు ఉంటుందని లెక్కించామని పేర్కొన్నారు. వివాదంలో ఉన్న ఓ ఫ్లాట్ కొనుగోలుకు రూ. 1.30 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు తమ సోదాల్లో గుర్తించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అలాగే తన సన్నిహితులకు రూ. 1.33 కోట్లు అప్పుగా లక్ష్మీభాస్కర్ ఇచ్చినట్లు గుర్తించామన్నారు. ఆయన అదనపు ఆస్తులపై వెరిఫికేషన్ కొనసాగుతోందని ఏసీబీ అధికారులు వివరించారు.

# దసరాకు కొత్త పింఛన్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** చేయూత పథకం కింద కొత్త పింఛన్లను దసరాలోపు లబ్ధిదారులకు అందజేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్‌ను ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి దసరాలోపు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా చేయూత పథకంలోని అన్ని కేటగిరీలకు కాకుండా ఈ సారీ వితంతు, వికలాంగులు, గీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, డయాలసిస్, ఫైలేరియా బాధితులు అనే ఏడు రకాల వారికి మాత్రమే పింఛన్లను అందించనున్నారు.

# భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హైడ్రా, పోలీస్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్లు, ప్రధాన జంక్షన్లలో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

## కూనవరం మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శ్రీమతి వాళ్లు మల్లిక గారి ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మానం






**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్ 22**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం ICDS ప్రాజెక్ట్, కూనవరం నందు ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి వాళ్ళు. మల్లికా గారి ఆధ్వర్యంలో 9 వ జాతీయ పోషణ మాసం -2026 జరుగుచున్నవి. ఈ కార్యక్రమం లలో భాగంగా ఈ రోజు ది 22-9-2026 న కూనవరం మండలం లో శబరికొత్త గూడెం అంగన్వాడీ కేంద్రం లో 9వ జాతీయ మాసం -2026 కార్యక్రమం జరిగింది. సెక్టార్ సూపర్ వైజర్ శ్రీమతి A. నయోమి రాణి 1.పోషకాహారం,
2.ప్రేమతో కూడిన సంరక్షణ
3.అంగన్వాడీ లో హాట్ కుక్కుడ్ మీల్స్,
4.స్థానిక ఆహారాలతో కొత్త రుచులు
5.ఆకుకూరలు, కూరగాయలు వుండే పోషకాలు మొదలగు అంశాలపై తల్లులకు అవగాహన కల్పించటం జరిగింది.
అంగన్వాడీ కార్యకర్తలు సుహాసిని, శారమ్మ
మునగ ఆకు తో చపాతీ, ఎగ్ కర్రీ,దోసె లు, వడలు, కారం పొడి మొదలగు వంటలు చేసి గ్రామస్తులు కు చూపించినారు. క్రొత్త గా నమోదు అయిన
4గర్భవతులకు పండ్లు, స్వీట్ లు ఇచ్చి గర్భవతి ఆహ్వానం అనే కార్యక్రమం చేయటమైనది.
అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమం లో తల్లులు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు హెల్త్ డిపార్ట్మెంట్ వారు,
స్వర్ణ గ్రామ సెక్రటరీ మరియు మహిళా పోలీస్ హాజరు అయినారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

● అన్నదాన కార్యక్రమంలో మద్దురు ఎస్సై ఎండి.ఆసీఫ్



**మద్దూరు సెప్టెంబర్ 22, ప్రజా వాణి,**గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని లద్నూరు గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో మద్దురు ఎస్సై ఎండి.ఆసీఫ్ పాల్గొన్నారు.అనంతరం గణేష్ మండపాన్ని దర్శించి ఆ భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలు ఉన్నతి దిశగా అడుగులు వేయాలని నిర్వాహకులు గణేష్ నిమజ్జనలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ను గణపతి మండపా నిర్వాహకులు మనోజ్ కుమార్ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రవి, చంద్రశేఖర్,చందు,ప్రశాంత్, బాల్ రాజ్,రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు




**వరికోల్, సెప్టెంబర్ 22 (ప్రజావాణి):**వరికోల్ గ్రామపంచాయతీ పరిధిలో పరకాల ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నడికుడ మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల రజనీకాంత్ పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ప్రజల్లో రక్తదానంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చింతల రజనీకాంత్ పిలుపునిచ్చారు.

## రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి...

● మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రామకృష్ణ



**మద్దూరు సెప్టెంబర్ 22, ప్రజా వాణి,**మద్దూరు మండలంలోని గ్రామంలోనీ రేబర్తి రైతు సోదరులకు ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు.ఈ ఫార్మర్ ఐడి ద్వారా రాబోయే కాలంలో దాన్యం కొనుగోలు,లేదా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ,సబ్సిడీలు, పీఎం కిసాన్ రుణాలు, మొదలైనవి ఈ ఫార్మర్ ఐడి తప్పనిసరి చేయడం జరుగుతుందన్నారు.కావున రైతు సోదరులందరూ ఇంకా ఎవరైనా ఈ ఫార్మా రిజిస్ట్రీ చేయని వారు ఉంటే మీ ఏ ఈ ఓ లను సంప్రదించి ఆధార్ కార్డు, జిరాక్స్,పట్టాదారు పాస్ బుక్ వివరాలు, ఆధార్ లింకు అయిన మొబైల్ నెంబరు తో ఈ ఫార్మా రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు.ఈ నెల 30 సెప్టెంబర్ 2026 వరకు చివరి తేదీ...ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాసు,ఏ ఈ ఓ కల్పన రైతులు పాల్గొన్నారు.

# పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకస్మిక పర్యటన...

- దేశబట్టి చెరువు--కాలువ వద్ద నిలిచిపోయిన నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే....
- రైల్వే అధికారులను పిలిపించి తక్షణమే పనులు చేపట్టాలని ఆదేశాలు...
- డ్రైనేజీ సమస్యలపై మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే శిరీష




**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ప్రాణ మరియు ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అధికారులను ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో పరిస్థితిని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గౌతు శిరీష, దేశబట్టి చెరువు సమీపంలోని కాలువ ప్రాంతాన్ని సందర్శించారు. రైల్వే పనుల కారణంగా దేశబట్టి కాలువ వద్ద గ్రావెల్ వేయడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, వర్షపు నీరు సక్రమంగా వెళ్లకపోతే పరిసర ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరే ప్రమాదం ఉందని స్థానికుల నుంచి సమాచారం అందుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.
అక్కడ జరుగుతున్న రైల్వే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత రైల్వే అధికారులను అక్కడికి పిలిపించి, కాలువలో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి, నీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల ఇళ్లకు నీరు చేరే పరిస్థితి ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 3 రోడ్ల జంక్షన్ వద్ద డ్రైనేజీ పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా డ్రైన్ స్టాక్ కావడంతో నీరు నిలిచిపోయిన పరిస్థితిని గమనించి, వెంటనే డ్రైనేజీని శుభ్రం చేసి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.
పట్టణంలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.
ప్రజలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# వినాసకర శక్తుల నుండి దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- విశాల ఐక్యసంఘటనే మన లక్ష్యం..
- సిపిఐ యం యల్ నేత కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య...






**పలాస ప్రజావాణి ప్రతినిధి** భారత రైతుల బలమైన కార్పొరేట్ వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రతిఘటన దిశగా దృఢమైన అడుగువేసారు. ఫాసిస్టు దురాక్రమణకు వ్యతిరేకంగా మరింత ఐక్యమైన, శక్తివంతమైన కమ్యూనిస్టు ప్రకటనకు ఇది ప్రోత్సాహకరమైన సంకేతం.అఖిల భారత కిసాన్ మహాసభ 5వ అఖిల భారత మహాసభ లో ఈరోజు జలంధర్‌లోని చారిత్రాత్మక దేశభక్త్ యాద్‌గార్ హాల్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా పంజాబ్ కిసాన్ యూనియన్, జంహూరీ కిసాన్ సభ మరియు హర్యానాకు చెందిన పగ్డీ సంభాల్ జట్టా సంస్థలు అఖిల భారత కిసాన్ మహాసభలో విలీనం చేసి ప్రకటించారు.కామ్రేడ్ మంగత్ రామ్ పస్లా, కామ్రేడ్ రాజారామ్ సింగ్, కామ్రేడ్ సత్నామ్ సింగ్ అజ్నాలా, కామ్రేడ్ రాజీవ్ దిమ్రీ, కామ్రేడ్ సత్యదేవ్ రామ్, డాక్టర్ సునీలం మరియు పంజాబ్‌కు చెందిన పలువురు నాయకులు కలిసి సదస్సు ప్రారంభ సమావేశంలో ప్రసంగించారు......ఈ సభలో అఖిలభారత కిసాన్ మహా సభలో ఆంధ్ర ప్రదేశ్ నుండి 6మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు గా డి.హరనాద్,మద్దిల రామారావు,తోట ఆంజనేయులు,వెంకటేశ్వర్లు,పి వెంకటేశ్వర్లు, మరియు డేవిడ్ రాజుపి ఎన్నికయ్యారు..దేశవ్యాప్తంగా151 మంది ని ఎన్నుకున్నారు.కోర్ కమిటీ మెంబెర్స్ 16 మందితో నేష అఖిల భారత రైతు మహాసభ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పురుషోత్తం శర్మ గారు ,జాతీయ అద్యక్షులు కామ్రేడ్ సత్నం సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు...

# విద్యారంగ బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు చేశాం
- ప్రభుత్వ విప్ శాసన సభ్యుడు విజయరామణారావు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దాల్లి సెప్టెంబర్ 22**విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం తెలంగాణ అల్పాహార కార్యక్రమం
గర్రెపల్లి పాఠశాలలో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం
పెద్దపల్లి, సెప్టెంబర్ 22: విద్యా వ్యవస్థను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఉదయాన్నే వ్యవసాయ, ఇతర పనులకు వెళ్లిపోవడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఉదయం అల్పాహారం విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.వారానికి ఆరు రోజుల పాటు ఇడ్లీ--సాంబార్, పూరీ--ఆలూ కుర్మా, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ--సాంబార్, బోండా తదితర అల్పాహారంతో పాటు పాలు అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.70 కోట్లు
పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటివరకు సుమారు రూ.70 కోట్లు ఖర్చు చేసినట్లు విజయరమణ రావు తెలిపారు. పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, నూతన భవనాలు, మరుగుదొడ్లు, భవనాల ఆధునీకరణతో పాటు వివిధ మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.
రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల
పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే పిల్లర్ల నిర్మాణం పూర్తయిందని, ఏడాది కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసి, విద్యార్థులందరికీ సమానమైన విద్యా అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రానున్న కాలంలో ఓదెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
గర్రెపల్లి పాఠశాలకు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్
గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తుల కోరిక మేరకు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని విజయరమణ రావు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.
తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.**ఈరోజు మంథని మండలం కన్నాల గ్రామంలోని వీఠాూ,,ూూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది MPPS స్కూల్ లోని 23 మంది విద్యార్థులకు, ZPHS స్కూల్ లోని 48 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ పంపిణీ చేయడం జరిగింది , ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, TSERP DRDA మంథని ఞాపీ రమాదేవి, మరియు మహిళ గ్రామ సమాఖ్య అధ్యక్షులు, VOA, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# దుర్వినియోగం ఆరోపణలు అవాస్తవం..

● బడి తండా సర్పంచి ఉప సర్పంచ్


సర్పంచి ధనమ్మ


ఉప సర్పంచి చిటెమ్మ

**ప్రజావాణి,నెల్లికుదురు** :నిధుల దుర్వినియోగం ఆరోపణల్లో నిజం లేదని నెల్లికుదురు మండలం బడి తండా సర్పంచి బిలావత్ ధనమ్మ అమృ నాయక్, ఉపసర్పంచి గుగులోతు చిట్టెమ్మ అన్నమయ్య తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తాము చేసే అభివృద్ధి పనులను చూసి ఓర్వ లేక సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. రేగడి తండా పిఆర్ రోడ్డు నుంచి రాజేందర్ ఇంటి వరకు 25 ఫీట్ల వెడల్పు తో 550 మీటర్ల పొడవు రెండు ఫీట్ల ఎత్తుతో మొరం పోశామని, సొసైటీ తండాలో పిఆర్ రోడ్డు నుంచి గుగులోతు దాసు ఇంటి వద్దకు అక్కడి నుంచి ఉపసర్పంచి చిట్టమ్మ గృహం వరకు మొరం పోసి చదును చేసినట్లు తెలిపారు. దీనికి 450 ట్రిప్పుల మొరం జెసిబి, డోజర్లు వినియోగించామని తెలిపారు. చెట్లు తొలగించిన పనిలో చెరువు కట్ట హనుమాన్ టెంపుల్ నుంచి బాబా క్వారీ దగ్గరకు, బొడ్రాయి నుంచి క్వారీ రోడ్ వరకు రెండు జెసిబి యంత్రాలతో ముండ్ల కంప ఇతర వేస్ట్ చెట్లు రెండు జెసిబి యంత్రాలతో తొలగించినట్లు తెలిపారు. సంబంధిత పనులకు ఎంబీలు చేయించడం జరిగిందని నిధుల దుర్వినియోగం జరగలేదని సంబంధిత పనులు పరిశీలించుకోవచ్చని సర్పంచి, ఉపసర్పంచి తెలిపారు.

# వినాయకుడి సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ

● 4వ వార్డులో ఘనంగా గణపతి స్వామివారి దీపారాధన





**బెజ్జంకి, సెప్టెంబర్ 22 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలోని 4వ వార్డులో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ప్రతిష్ఠించిన గణపతి స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు, దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు. భక్తులు గణపతికి పుష్పాలు, పండ్లు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీపారాధన,పూజా కార్యక్రమాలతో 4వ వార్డులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో వార్డులో పండుగ శోభ సంతరించుకుంది. గణపతి స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

● సర్పంచి అశోక్ కుమార్



**ప్రజావాణి,నెల్లికుదురు:** ఐసిడి అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి గుగులోతు అశోక్ కుమార్ గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు,కిశోరాలకు సూచించారు. మండలంలోని హనుమాన్ నగర్ తండా పరిధిలోని ధాన్య తండాలో సంబంధిత సెక్టార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పోషణ మాసోత్సవంలో సర్పంచి పాల్గొన్నారు.. అంగన్వాడీలు ప్రదర్శించిన చిత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏ ఏ పోషకాహారాలు తీసుకోవాలో బాలింతలకు, గర్భిణీలకు,కిషోరాలకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శారద,మైబు నీలా,జయశ్రీ, ఆయా ఝాన్సీ,వార్డ్ సభ్యులు తండావాసులు పాల్గొన్నారు.

# నిమజ్జనాలు సా.5-0 గం.కు ముగించాలి..

● ఎస్సై పి నరేష్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** గణపతి నిమజ్జన ఉత్సవాలను ఉ.9-9 గంటల నుంచి సాయంత్రం 5-0గంటల వరకు ముగించాలని ఎస్ఐ పి.నరేష్ ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు,వినాయక ఉత్సవ కమిటీలకు సూచించారు. మండల కేంద్రంలో ఈ మేరకు వివిధ గ్రామాల సర్పంచులు,వివిధ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీల బాధ్యులతో తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండారి పార్థసారథి, వివిధ గ్రామాల సర్పంచులు,ఆయా పార్టీల నాయకులు,వినాయక ఉత్సవ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

# నిమజ్జన వేడుకలకు పోలీసుల కవాతు

● సిర్పూర్(టి)లో ఫ్లాగ్‌మార్చ్
● భద్రతా ఏర్పాట్లపై పోలీసుల అప్రమత్తత
● పలు మండలాల ఎస్ఐల హాజరు
● నిబంధనలు పాటించాలని పోలీసుల సూచన





**కొమురంభీమ్ /సిర్పూర్(టి), సెప్టెంబర్ 22, (ప్రజావాణి):** వినాయక నిమజ్జన వేడుకల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా మంగళవారం సిర్పూర్(టి)లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన వీధులు, కూడళ్లు, గణేశ్ మండపాల మీదుగా పోలీసులు కవాతు చేపట్టారు. సీఐ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బెజ్జూరు, కౌటాల, చింతలమానేపల్లి, సిర్పూర్(టి) మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సాగర్ కోరారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# ఆకాశమంత ఆకాంక్ష

● తెలంగాణ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్' ఎందుకు అనివార్యం?
● విశ్వ జంపాల,విశ్వ సమాజం వ్యవస్థాపకులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రజా వాణి )** తెలంగాణ నేలపై మరో చారిత్రక ఘట్టం సాకారమవబోతోంది. ఉత్తర తెలంగాణ గుండెకాయ వరంగల్ మామునూరులో రెండవ అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటున్న శుభతరుణమిది. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టుకు ఏ పేరు పెట్టాలనే చర్చ సహజంగానే ఊపందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల నుంచే సూచనలు కోరడం ప్రజాస్వామ్య పరిపక్వతకు నిదర్శనం. ప్రస్తుతం 'కాకతీయ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్', 'రాణి రుద్రమదేవి', 'సమ్మక్క-సారలమ్మ', 'చాకలి ఐలమ్మ' వంటి గొప్ప పేర్లు తెరపైకి వస్తున్నాయి. వారి పట్ల ప్రతి తెలంగాణ బిడ్డకూ అపారమైన గౌరవం, చారిత్రక స్పృహ ఉన్నది. కానీ, 21వ శతాబ్దపు ప్రపంచ పోటీలో నిలబడబోయే ఒక అంతర్జాతీయ ముఖద్వారానికి గత కాలపు రాజ వంశాల పేర్లు ఎంతవరకు సమంజసం? ఒక్క క్షణం నిర్మోహమాటంగా ఆలోచిద్దాం. రాజులు పోయారు, రాజ్యాలు కనుమరుగయ్యాయి, రాచరికపు నీడలు తొలిగిపోయాయి. నేడు మిగిలింది, ఏలుతున్నది ప్రజాస్వామ్యం. ప్రజలే ఇక్కడ ప్రభువులు. ప్రజా ధనంతో, ప్రజా భూముల్లో, ప్రజల భవిష్యత్తు కోసం నిర్మిస్తున్న ఈ బృహత్తర ప్రాజెక్టుకు మళ్లీ భూస్వామ్య లేదా రాచరిక చిహ్నాల పేర్లు ఎందుకు? కాకతీయులు లేదా రుద్రమదేవి గతం. వారిని మ్యూజియంలలో, పాఠ్యపుస్తకాలలో, తోరణాల రూపంలో గుండెల్లో నిలుపుకోవాలి. కానీ భవిష్యత్తు వైపు సాగే ప్రయాణానికి గతాన్ని బరువుగా మోయాల్సిన పనిలేదు. గతాన్ని స్మరించుకోవడం వేరు, దాన్నే భవిష్యత్ ప్రగతికి నామకరణం చేయడం వేరు. అంతేకాదు, ఏ ఒక్క మహనీయుడి పేరు పెట్టినా, నేటి రాజకీయ పరిధిలో అది వివాదంగా మారే ప్రమాదం ఉంది. కాకతీయ అంటే వరంగల్ చుట్టుపక్కల ప్రాంతానికే పరిమితం అంటారు, సమ్మక్క-సారక్క అంటే గిరిజన ప్రాంతాలకే పరిమితం అని వ్యాఖ్యానిస్తారు, చాకలి ఐలమ్మ అంటే కుల రాజకీయాల రంగు పులుముతారు. అందరినీ ఒక్కటి చేయాల్సిన విమానాశ్రయం, విభజన రేఖలకు వేదిక కాకూడదు. అందుకే ఈ వివాదాలన్నిటినీ దాటి నిలిచే ఏకైక శక్తివంతమైన పేరు "తెలంగాణ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ -- వరంగల్" "తెలంగాణ - ఓరుగల్లు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్,ఈ పేరులో ఒక మహాశక్తి ఉంది, నాలుగు కోట్ల మంది సమిష్టి గుండెచప్పుడు ఉంది. ఇందులో కులం లేదు, మతం లేదు, ప్రాంతీయ భేదం లేదు, రాజకీయ రంగు లేదు. ఆదిలాబాద్ అడవుల్లోని గిరిజన బిడ్డ నుంచి హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగి వరకు ప్రతీ ఒక్కరూ "ఇది నా ఎయిర్‌పోర్ట్" అని గర్వంగా గుండెలపై చెయ్యి వేసుకొని చెప్పుకునే ఏకైక పేరు ఇది. కాకతీయులు 300 ఏళ్లు పాలించి ఉండవచ్చు, కానీ 'తెలంగాణ' అనే పదం వెనుక 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఉంది, వందలాది మంది అమరుల త్యాగధనం ఉంది. ఏ రాజవంశం కంటే కూడా ఈ ప్రజా విప్లవ పోరాట చరిత్ర మహోన్నతమైనది. పైగా, లండన్‌లోనో, న్యూయార్క్‌లోనో విమానం ఎక్కే గ్లోబల్ ఇన్వెస్టర్‌కు 'కాకతీయ' అంటే అర్థం కాకపోవచ్చు, కానీ 'తెలంగాణ' అంటే సగర్వంగా తెలుస్తుంది. నేడు ప్రపంచ పటంలో తెలంగాణ ఐటీ, ఫార్మా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు ఒక తిరుగులేని బ్రాండ్. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి పోటీగా కాకుండా, దానికి తోడుగా వరంగల్‌లో తెలంగాణ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిలిస్తే రాష్ట్ర ప్రగతికి రెండు బలమైన రెక్కలు వచ్చినట్లే. మరి మన చారిత్రక వారసత్వాన్ని ఎక్కడ నిలపాలి అంటే - అది ఆకారంలో ప్రతిబింబించాలి. ముఖ్యమంత్రి సూచించినట్లు విమానాశ్రయ ప్రధాన ముఖద్వారం కాకతీయ తోరణంతో గంభీరంగా ఉండాలి. లోపల రుద్రమదేవి ప్రతిమ, సమ్మక్క-సారక్క జాతర సంస్కృతి తెలిపే చిత్రలేఖనాలు, చాకలి ఐలమ్మ పోరాట గాథల మ్యూజియం ఏర్పాటు చేయాలి. ఆకారం కాకతీయ ఆత్మను చాటాలి, నామం తెలంగాణ ఆకాంక్షను మోయాలి. పేరు అనేది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, అది మన దిశను నిర్దేశించే దిక్సూచి. మనం గతం వైపు చూస్తూ నిలబడిపోదామా? లేక భవిష్యత్తు ఆకాశంలోకి ఎగురుదామా? రాజుల కాలం చెల్లింది, ప్రజాస్వామ్య వెలుగులు నిండిన కాలం ఇది. ఆ ప్రజల సమిష్టి సంకల్పమే 'తెలంగాణ'. వరంగల్ ఆకాశంలో రెపరెపలాడాల్సింది ఏ ఒక్క రాజవంశపు జెండా కాదు, 4 కోట్ల ప్రజల స్వేచ్ఛా సంకేతమైన తెలంగాణ జెండా!సగర్వంగా, నిర్మోహమాటంగా, ఏకకంఠంతో చాటి చెబుదాం - "తెలంగాణ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, వరంగల్". ఇది కేవలం ఒక పేరు కాదు,మన భవిష్యత్తుపై మనం చేసుకుంటున్న ఆత్మగౌరవ ప్రకటన అని తెలిపారు.

# జ్యోతిష్య సేవలకు గౌరవ కిరీటం

● సుజాత పంతకానికి గౌరవ డాక్టరేట్..
● ఆధ్యాత్మిక, సామాజిక సేవలకు గుర్తింపు






**సిద్దిపేట్సెప్టెంబర్ 22..(ప్రజావాణి)**జ్యోతిష్య శాస్త్రం, ఆధ్యాత్మికం, సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలందిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన డాక్టర్, పంతకాని సుజాత కు గౌరవ డాక్టరేట్ లభించింది. యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పుదుచ్చేరిలోని కంబన్ కళైరంగం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఆమె డాక్టరేట్‌ను అందుకున్నారు. వరంగల్‌లో జన్మించిన సుజాత పంతకాని గ్రాడ్యుయేషన్ అనంతరం సుమారు పదేళ్లపాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కుటుంబ నేపథ్యం కలిగిన ఆమె చిన్ననాటి నుంచే సమాజ సేవపై ఆసక్తితో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రాజస్థాన్, కర్ణాటకతోపాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతిష్య శాస్త్రంలో నైపుణ్యం సాధించిన ఆమె ప్రశ్నతంత్ర, శకున శాస్త్రం, సంఖ్యాశాస్త్రాలను అభ్యసించారు. వీటి ద్వారా సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తూ పదేళ్లకు పైగా సేవలందిస్తున్నారు. జ్యోతిష్యరత్న పురస్కారాన్ని సైతం అందుకున్నారు. నైపుణ్యాభివృద్ధి రంగంలో ఎంబీఏ, (హెచ్ ర్ ), ఎంఏ, ఫిజికల్ జి ,ఎంఏ సంస్కృట్, ఎంఏ ఆస్ట్రాలజీ వంటి విద్యార్హతలను సాధించారు. డిమెన్షియా పరిశోధనలో భాగస్వామ్యం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో డిమెన్షియా బాధితుల సంరక్షకులకు సంబంధించి నిర్వహించిన పరిశోధన కార్యక్రమంలోనూ సుజాత పంతకాని పాల్గొన్నారు. జ్యోతిష్య, మానసిక, ఆధ్యాత్మిక అంశాలతోపాటు వివిధ రంగాల్లో తన పరిజ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగిస్తున్నారు. మరింత బాధ్యతతో సేవ చేస్తా గౌరవ డాక్టరేట్ తన సేవా కార్యక్రమాలకు మరింత ప్రేరణనిచ్చిందని సుజాత పంతకాని తెలిపారు. భవిష్యత్‌లో మరింత బాధ్యతతో సమాజానికి సేవ చేస్తానని, సమాజ అభ్యున్నతికి తనవంతు కృషిని కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు,విద్యార్థులు, వివిధ రంగాల ప్రముఖులు ఆమెను అభినందించారు. యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్, ట్రస్ట్ జస్టిస్ డాక్టర్ టి.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఆర్. సంపత్, అంతర్జాతీయ న్యాయవేత్త డాక్టర్ పర్మీందర్ సింగ్, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి. అమృతవల్లి, జాతీయ మానవ హక్కుల కమిషనర్ డాక్టర్ టి. సుషుమ్నా రావు, మద్రాస్ హైకోర్టు హానరరీ అట్రిబ్యూటర్ డాక్టర్ ఎస్. సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రస్థానంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

■ విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశాభివృద్ధిపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం
■ వాసరి యాదమల్లు, బీజేపీ జిల్లా కార్యదర్శి
■ దేశ నాయకుల ప్రస్థానాన్ని తెలుసుకోవడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి
■ దాసరి సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మగ్దుంపూర్



**నంగునూరు, సెప్టెంబర్ 22:**విద్యార్థులు దేశ నాయకుల జీవిత చరిత్రలను తెలుసుకుని, వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు అన్నారు. ఈ నెల 17 వ తేదీనభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "నరేంద్ర మోదీ ప్రస్థానం-- దేశాభివృద్ధిలో ఆయన పాత్ర" అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందించారు. బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాస రచనలో విద్యార్థులు నరేంద్ర మోదీ బాల్యం నుంచి ప్రజాజీవితం, గుజరాత్ ముఖ్యమంత్రిగా, అనంతరం ప్రధానమంత్రిగా ఆయన రాజకీయ ప్రస్థానాన్ని తమదైన శైలిలో వివరించారు. చిత్రలేఖన పోటీలో విద్యార్థులు దేశాభివృద్ధి, సాంకేతికత, మౌలిక వసతులు, జాతీయత తదితర అంశాలను ప్రతిబింబించే చిత్రాలను రూపొందించారు. ఈ సందర్భంగా వాసరి యాదమల్లు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల్లోని విషయాలకే పరిమితం కాకుండా దేశ చరిత్ర, సమకాలీన నాయకుల ప్రస్థానం, దేశాభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు ఆలోచనా శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ జీవన ప్రస్థానంలోని వివిధ దశలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు కృషి, పట్టుదల, ప్రజాసేవ వంటి అంశాలపై అవగాహన పొందగలరని తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాలల్లో ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. దేశ నాయకుల జీవితం, వారి ప్రజాజీవిత ప్రస్థానం గురించి తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో సాధించాలనే తపన, సామాజిక బాధ్యత, దేశం పట్ల అవగాహన పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించేందుకు పాఠశాల తరఫున నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కాగా, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బహుమతులు అందజేశారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు, ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్కీరు రాజయ్య, అనరాజు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ భద్రత ఏర్పాట్లు.

- భక్తుల భద్రతకే తొలి ప్రాధాన్యత.
- ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ.





**హుజుర్నగర్ సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల పరిధిలోని మట్టపల్లి గ్రామంలో కృష్ణా నది వద్ద ఏర్పాటు చేసిన వినాయక్ నిమజ్జన ఘాట్ ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ కె.నరసింహ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి నిమజ్జన ఘాట్ వద్ద చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బుధవారం నాడు వినాయక నిమజ్జనానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

నిమజ్జన ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, వాహనాల ప్రవేశం, ఎగ్జిట్ మార్గాలను క్రమబద్ధీకరించాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలను నిర్ణీత మార్గాల్లోనే అనుమతిస్తూ, భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్‌ను నియంత్రించాలని తెలిపారు. కృష్ణా నదిలో నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, నది పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులు ప్రమాదకర ప్రాంతాల్లోకి, లోతైన నీటిలోకి వెళ్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

నిమజ్జన ప్రదేశంలో బారికేడింగ్, లైటింగ్, భద్రతా సిబ్బంది, అత్యవసర సేవలు, వైద్య సహాయం, గజ ఈతగాళ్లు తదితర రక్షణ చర్యలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో సహకరించాలని, నది వద్ద అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ నరసింహ కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, మత్స్యాధికారీ, మండల తహసీల్దార్ హిమ బిందు, హుజూర్ నగర్ ఎస్సై నరేష్, యంపిఓ నవీన్, సూపరిడెంట్ కృష్ణవేణి, ఆర్ఐ శివ, మట్టపల్లి సర్పంచ్ రామిశెట్టి విజయ శాంతి అప్పారావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ జిపిఓ ప్రకాశ్, సాగర్, నాగార్జున సిమెంట్ పరిశ్రమ అధికారులు, పోలీసు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి కొండపై కారు బీభత్సం...

- యాచకురాలిని ఢీకొట్టిన కారు.. అక్కడికక్కడే మృతి.
- శివాలయం సమీపంలోకి కారు ఎలా వెళ్లింది..?
- అధికారుల తీరుపై భక్తుల ఆగ్రహం.





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 22 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కొండపై విషాదకర ఘటన చోటుచేసుకుంది. కొండపై కొన్ని సంవత్సరాలుగా యాచకురాలిగా జీవిస్తున్న ఈశ్వరమ్మను టా 32 ఖీ 1999 నంబర్ గల కారు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి కారు అతివేగం , డ్రైవర్ అజాగ్రత్తే కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. కొండపైకి వచ్చిన కారు సాధారణంగా వాహనాలు పార్కింగ్ చేసే ప్రాంతంలో నిలపకుండా శివాలయం సమీపం వరకు వెళ్లడం ఈ ప్రమాదానికి దారి తీసిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివాలయం వరకు వాహనం వెళ్లేందుకు అనుమతి ఎలా లభించింది..? అసలు అక్కడి వరకు కారును అనుమతించిన వారు ఎవరు..? అనే అంశాలపై అధికారులు ఆరా తీస్తు న్నట్లు సమాచారం. "కారు శివాలయం వరకు వెళ్లకుండా నిర్దేశిత పార్కింగ్ ప్రాంతంలోనే నిలిపి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదేమో" అంటూ భక్తులు ఆవేదన , ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండ పై వాహనాల నియంత్రణ, పార్కింగ్ నిబంధనల అమలుపై మరోసారి ప్రశ్నలు తలెత్తు తున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరి శీలించారు. మృతురాలిని యాదగిరిగుట్టకు చెందిన ఈశ్వరమ్మగా గుర్తించారు. కారు డ్రైవర్‌ను అదుపు లోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు , డ్రైవర్ నిర్లక్ష్యం , వాహనం కొండ పైకి వచ్చిన విధానం తదితర అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**భక్తుల దర్శనాల నిలిపివేత...**

ప్రమాదంలో మహిళ మృతి చెందడంతో ఆలయ అధికారులు కొంతసేపు దర్శనాలను నిలిపివేసినట్లు సమాచారం. ఆలయ సంప్రోక్షణ అనంతరం తిరిగి దర్శనాలను పునరుద్ధరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనతో కొండపై భక్తుల్లో విషాదం నెలకొంది. వాహనాల నియంత్రణ, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని భక్తులు కోరుతున్నారు.

# ఆపరేషన్ సక్సెస్ అంటారు.. ప్రాణం పోతే బాధ్యత ఎవరిది?

- సాయి సుప్రియ ఆసుపత్రిలో రుక్మాబాయి మృతి.. కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన
- డాక్టర్ రజనీకాంత్ వైద్య సేవలపై గత ఘటనల రికార్డులు పరిశీలించాలని డిమాండ్
- మెడికల్ బోర్డు విచారణతో నిజానిజాలు తేల్చాలని ప్రజల ప్రశ్న










**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా,సెప్టెంబర్ 22:--**ఒక ఆపరేషన్ కోసం ఆసుపత్రికి వచ్చిన మహిళ ప్రాణాలు కోల్పోవడం భైంసా పట్టణంలో తీవ్ర చర్చకు దారితీసింది. తానూర్ మండలం ఝరి (బి) గ్రామానికి చెందిన రుక్మాబాయి (35) సాయి సుప్రియ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వైద్య చికిత్సలో నిర్లక్ష్యం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా.. వైద్యులు మాత్రం అత్యవసర పరిస్థితిలో చికిత్స అందించినప్పటికీ రోగిని కాపాడలేకపోయినట్లు చెబుతున్నట్లు సమాచారం. దీంతో అసలు వాస్తవం ఏమిటన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం..కడుపునొప్పితో బాధపడుతున్న రుక్మాబాయిని సాయి సుప్రియ ఆసుపత్రిలో డాక్టర్ రజనీకాంత్ వద్ద చికిత్స కోసం చేర్పించారు. పరీక్షలు, స్కానింగ్ అనంతరం గర్భసంచిలో కణితి ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. చికిత్స అనంతరం ఆమెను ఇంటికి పంపించినప్పటికీ మళ్లీ తీవ్ర కడుపునొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. మరోసారి స్కానింగ్ నిర్వహించగా ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించి రెండోసారి ఆపరేషన్ చేసినట్లు సమాచారం. రెండో ఆపరేషన్ అనంతరం ఉదయం రోగి మాట్లాడుతున్నారని, కొద్దిసేపటి తర్వాత ఫిట్స్ రావడంతో అత్యవసర చికిత్స అందించినప్పటికీ మృతి చెందినట్లు డాక్టర్ రజనీకాంత్ తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే వరుసగా రెండుసార్లు ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? చికిత్సలో ఎక్కడైనా లోపం జరిగిందా? అన్న అనుమానాలను కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.

**మరణానికి కారణం ఎవరు తేల్చాలి?**

రుక్మాబాయి మృతి ఘటనపై కుటుంబ సభ్యుల ఆరోపణలు, వైద్యుల వివరణ రెండూ ఉన్న నేపథ్యంలో అసలు కారణాన్ని నిపుణులైన వైద్యుల కమిటీ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. కేవలం పరస్పర ఆరోపణలతో విషయం ముగియకుండా, చికిత్సకు సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**గత ఘటనలపై కూడా దృష్టి పెట్టాల్సిందే!**

ఇదే ఆసుపత్రిలో డాక్టర్ రజనీకాంత్ వద్ద గతంలో చికిత్స పొందిన కొందరు రోగులు మృతి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలుగు నుంచి ఐదు మరణాలపై తమ వద్ద సమాచారం, వీడియోలు, ఫోటోలు ఉన్నాయని కొందరు పేర్కొంటున్నారు. అయితే ఈ మరణాలకు వైద్య చికిత్సలోపమే కారణమని ఇప్పటివరకు అధికారికంగా నిర్ధారణ కాలేదు.

అందుకే గత ఘటనలన్నింటినీ కూడా ఒకే దృష్టితో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఆయా రోగులకు ఏ వ్యాధి ఉంది? ఎలాంటి ఆపరేషన్ చేశారు? చికిత్స అనంతరం పరిస్థితి ఎలా మారింది? మరణానికి వైద్యపరమైన కారణం ఏమిటి? అనే అంశాలను మెడికల్ బోర్డు పరిశీలిస్తేనే వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

**పరిహారం సరిపోతుందా.. న్యాయం ఎక్కడ?**

రుక్మాబాయి మృతి అనంతరం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమక్షంలో మృతురాలి పిల్లల పేర్లపై రూ.8 లక్షలు డిపాజిట్ చేయడానికి అంగీకరించినట్లు సమాచారం. అనంతరం ఆందోళన విరమించినట్లు తెలిసింది. అయితే పరిహారం ఇవ్వడం ఒక అంశమైతే.. మరణానికి దారితీసిన కారణాన్ని నిర్ధారించడం మరో ముఖ్యమైన అంశమని ప్రజలు అంటున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందా లేదా అన్నది కేవలం పరిహారంతో నిర్ణయించలేమని, వైద్యపరమైన తప్పిదం ఉంటే అది కూడా తేలాల్సిందేనని వారు కోరుతున్నారు.

**రాజకీయ పలుకుబడిపై అనుమానాలెందుకు?**

డాక్టర్ రజనీకాంత్‌కు కొందరు రాజకీయ నాయకుల మద్దతు ఉందనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఆసుపత్రికి సంబంధించిన వివాదాలు వచ్చిన సమయంలో రాజకీయ పలుకుబడితో వ్యవహారం సద్దుమణిగేలా చేస్తున్నారనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక ఆధారాలు వెలువడాల్సి ఉంది. రాజకీయ నాయకులకు ఈ వ్యవహారాలతో ఏమైనా సంబంధం ఉందా? ఉంటే వారి పాత్ర ఏమిటి? అనే అంశాలపై కూడా అధికారులు వాస్తవాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. "ఎవరైనా పెద్దవారి అండ ఉన్నా.. ఒక ప్రాణం విలువ తగ్గదు" అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఆరోగ్యశాఖ స్పందించాల్సిన సమయం**

ఒక మహిళ మృతి ఘటనతో పాటు గతంలో జరిగినట్లు చెబుతున్న మరణాలపై కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సాయి సుప్రియ ఆసుపత్రి రికార్డులు, ఆపరేషన్ వివరాలు, స్కానింగ్ నివేదికలు, డిశ్చార్జ్ సమ్మరీలు, మరణ ధ్రువపత్రాల్లోని కారణాలను పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా డాక్టర్ రజనీకాంత్ ప్రభుత్వ వైద్య సేవలతో పాటు ప్రైవేట్ ఆసుపత్రిలో సేవలు అందిస్తున్నారనే అంశంపై కూడా సంబంధిత నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలన చేయాలని కోరుతున్నారు. రుక్మాబాయి మృతి ఘటనను ఒక కుటుంబ విషాదంగా మాత్రమే చూడకుండా.. గత ఆరోపణలతో కలిపి సమగ్రంగా విచారిస్తేనే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. మెడికల్ బోర్డు విచారణ జరిపి నిజానిజాలను బహిర్గతం చేసి, తప్పు ఎవరిదైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు పంపిణీ.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం కన్నాల గ్రామంలో ఈరోజు ఎంపీపీ ఎస్ జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ చేతుల మీదుగా యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది ఎంపీపీ ఎస్ స్కూల్లోని 23 మంది విద్యార్థులకు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లోని 48 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫార్మ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫాములు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు TSERP DRDA మంథని ఏపిఎం రమాదేవి మరియు మహిళ గ్రామ సమాఖ్య అధ్యక్షులు VOA మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నముప్పారం లో పోషణ మాసోత్సవం



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండలంలోని చిన్న ముప్పారం లో ఐసిడిఎస్ అంగన్వాడి సెక్టార్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసో త్సవం ఘనంగా నిర్వహించారు. పోషణ మాసో త్సవంలో గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన వేడుకలు చేశారు.దీనికి స్థానిక సర్పంచి రాయలి భవాని శేఖర్, ఏ సి డి పి ఓ కమలాదేవి,సూపర్వైజర్ సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ భవాని శేఖర్ మాట్లాడుతూ..పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ఫీడింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాలానుగుణంగా లభించే కూరగాయలు,పండ్లు, ఆకుకూరలు చిరుధాన్యాలు సమృద్ధిగా వాడాలని ఏ సి డి పి ఓ కమలాదేవి వివరించారు.ఐరన్ విటమిన్ ఏ, విటమిన్ బి లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి మల్లం ఐలయ్య, అంగన్వాడి టీచర్లు స్వరూపరాణి,లలిత,అనిత, సుకన్య, జ్యోతి,అరుణ,ఆయా సత్తెమ్మ, గర్భిణీలుఓబాలింతలు,చిన్నారులు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

# కల్లేపల్లి గ్రామంలో పెన్షన్ లబ్ధిదారుల వెరిఫికేషన్

- నిజమైన లబ్ధిదారులకే పెన్షన్ అందేలా చర్యలు



**బెజ్జంకి, సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామంలో పెన్షన్ లబ్ధిదారుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఈఎఫ్ఎస్ఓ అనిత ఆధ్వర్యంలో సర్పంచ్ బిగుల్లా మోహన్‌తో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇంటింటి సర్వే నిర్వహించారు.వితంతు, ఒంటరి మహిళ, వికలాంగ పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుల ఆధార్ కార్డు, వేలిముద్ర, బ్యాంకు ఖాతా వివరాలను అధికారులు పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ పెన్షన్ అందేలా ఈ వెరిఫికేషన్ చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, చారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. పెన్షన్ లబ్ధిదారులు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ తదితర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

# అధ్వాన రహదారిపై విద్యార్థులు, తల్లిదండ్రుల బైఠాయింపు

- రహదారి బాగు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రుల నిరసన
- రోడ్డుపై గుంతలు, వర్షానికి బురదమయం
- పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థుల ఇబ్బందులు
- వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్



**కొమురంభీమ్/పెంచికలపేట్,సెప్టెంబర్ 22, (ప్రజావాణి):** కొండపల్లి--లోడపల్లి గ్రామాల మధ్య అధ్వానంగా మారిన రహదారిని వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మంగళవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గుంతలతో నిండిన రహదారిపై వర్షం పడితే బురదమయంగా మారడంతో పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థుల రాకపోకలకు కూడా ఆటంకం కలుగుతోందన్నారు. అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# స్వచ్ఛతాహిసేవ పై విద్యార్థులకు అవగాహన



**ప్రజావాణి,ఇనుగుర్తి:** స్వచ్ఛతాహిపై మండల కేంద్రం ఇనుగుర్తి లోని బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థినులకు మంగళవారం గాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి రేవంత్,స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం చెత్త ఉత్పత్తి అయ్యే చోట్ల లోనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఉండేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు చెత్తను బాధ్యతగా నిర్వహించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారధి,పంచాయతీ కార్యదర్శి విజయ లక్ష్మీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు 20 గొర్రెలు మృతి

- బాధిత గొర్రెల కాపరులకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 22** ములసాల,శ్రీములసాల గ్రామ పరిధిలోని అన్నయ్యకుంట వద్ద మంగళవారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో పిడుగు పడిన ఘటనలో భారీగా మూగజీవాలు మృతి చెందాయి. ఈ దుర్ఘటనలో కాసు నరేష్, బోయిని సదయ్యలకు చెందిన సుమారు 20 గొర్రెలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. రోజువారీ జీవనోపాధికి గొర్రెల పెంపకంపైనే ఆధారపడుతున్న బాధిత కుటుంబాలకు ఈ ఘటన తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో గొర్రెలను కోల్పోవడంతో వారి కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి నెలకొంది.ఘటన విషయం తెలుసుకున్న స్థానికులు బాధిత కుటుంబాలను పరామర్శించి, జరిగిన నష్టంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తు కారణంగా జీవనోపాధికి ఆధారమైన మూగజీవాలను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.పిడుగుపాటు ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే పరిశీలన జరిపి, మృతి చెందిన గొర్రెలకు సంబంధించిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన ఆర్థిక పరిహారం మంజూరు చేయాలని బాధితులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో పశుపోషణపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిహారం అందించాలని వారు కోరారు.

# శివ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం.

- భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితర.
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, మహిళలు.




**నస్రుల్లాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజావాణి:)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ వద్ద శివ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు యువత పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదానం ద్వారా భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో శివ యూత్ అసోసియేషన్ సభ్యులు.. కాలనీవాసులు. తదితరులు పాల్గొన్నారు.

# చలో యాదగిరిగుట్టను విజయవంతం చేయండి - సంధ్యారెడ్డి.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు యాదగిరిగుట్టలో జరగనున్న ఉద్యమకారుల ఫోరం తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర మహిళా కో-కన్వీనర్ రెడ్డి సంధ్యారెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను ఎవరూ మరువలేరన్నారు. అలాంటి ఉద్యమకారులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యమకారులకు గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయాలని చూస్తే, మరో ఉద్యమానికి ఉద్యమకారులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.గతంలో ఉద్యమకారులను మోసం చేసిన టీఆర్ఎస్ కు ఏ గతి పట్టిందో చూశామని, అదే పరిస్థితి కాంగ్రెస్ కు కూడా తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ నెల 27న జరిగే చలో యాదగిరిగుట్ట సభకు ములుగు జిల్లా నుండి మహిళా కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

# బాలామృతం పిల్లలకు తప్పకుండా తినిపించాలి

- ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రేణుక



**మద్దూరు సెప్టెంబర్ 22, ప్రజా వాణి,** మండలంలోని మల్లన్న గుట్ట రైతు వేదికలో పోషణ మాసం వేడుక ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు పోషకాహారంలో ప్రతి రోజు చిరుధాన్యాలు ఉపయోగించాలి అంగన్వాడిలో అందించే బాలామృతాన్ని పిల్లలకు తప్పకుండా తినిపించాలి దీనివల్ల పిల్లల్లో ఎదుగుదల బాగా ఉంటుంది అలాగే ఆకుకూరలు పాలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలి వంటల్లో ఆయిల్ వాడకాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు. అదే విధంగా పిల్లలకు అన్న ప్రసన చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ బానోతు సుప్రియ సుమన్ మరియు దుబ్బ తండా సర్పంచ్ రమేష్ , గర్భిణీలు బాలింతలు తల్లులు కొండాపూర్, హనుమతండ కార్యదర్శులు,ఐ సి పి ఎస్ అనిత అంగన్వాడి టీచర్లు, తల్లులు గ్రామ పెద్దలు యువకులు కిషోర్ బాలికలు,ఉపాధ్యాయులు రవి, తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన వృద్ధురాలికి స్మార్ట్ రేషన్ కార్డు.




**నస్రుల్లాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్టార్ రేషన్ కార్డులను చనిపోయిన వ్యక్తికి పేరుమీద కూడా పంపిణీ చేస్తున్నారని కుటుంబ లబ్యదారులు వాపోతున్నారు. నసురుల్లాబాద్ గ్రామానికి చెందిన దాది పోశవ్వ 2016 మే 9న మృతి చెందారు. రేషన్ కార్డులో ఇద్దరే లబ్బిదారులుగా ఉన్నారు. ఆమె మృతి చెందగా చనిపోయిన వారికి స్టార్ రేషన్ కార్డును మంజూరు కావడం కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ముద్రించి ప్రజాధనం దుర్వినియోగం చేయొద్దని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఆయుర్వేదమే ఆరోగ్యానికి ఆధారం

- అల్లీపూర్ గ్రామంలో చైతన్య ర్యాలీ



**రాయికల్, సెప్టెంబర్ 22 (ప్రజావాణి):** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రాచీన భారతీయ వైద్య విధానమైన ఆయుర్వేదం ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలు చేపట్టారు.ఉదయం పాఠశాల ఆవరణం నుండి గ్రామ ప్రధాన వీధుల మీదుగా విద్యార్థులతో చైతన్య ర్యాలీ నిర్వహించారు. “ఆయుర్వేదాన్ని ఆచరిద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం” అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఆయుర్వేదం కేవలం వైద్య విధానం మాత్రమే కాదు, ఒక జీవనశైలి అని, రసాయనాలకు దూరంగా సహజసిద్ధంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు వివరించారు. కాలం మారుతున్నా ఆయుర్వేదానికి ఉన్న విశిష్టత తగ్గలేదని, ప్రతి ఇంట్లో తులసి, వేప, పసుపు వంటి ఔషధ మొక్కలను పెంచాలని సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణంలో శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ప్రత్యేక యోగా సెషన్ నిర్వహించారు. యోగా శిక్షకులు లింగమూర్తి, శ్రీధర్, సమత ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం సాధన చేశారు. నిత్యం యోగా చేయడం వల్ల ఒత్తిడి దూరమై చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని శిక్షకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.సునీత మాట్లాడుతూ ఆయుర్వేదం,యోగా రెండూ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరాలని, వాటిని పాటించడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌతమి-వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఫార్మసిస్ట్ జ్యోతి, ఆశా కార్యకర్త లక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, రాజశేఖర్, రాజన్న, శంకరయ్య, మల్లారెడ్డి, గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిగ్వా నిర్వాసితులకు న్యాయం చేస్తాం

- గడ్డెన్న వాగు ప్రాజెక్టుతో భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి త్వరలో ఇళ్ల స్థలాలు
- 26 ఎకరాల భూ పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం





**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 22:--** గడ్డెన్న వాగు ప్రాజెక్టు నిర్మాణంతో భూములు, ఇళ్లు కోల్పోయిన కుభీర్ మండలం నిగ్వా గ్రామ నిర్వాసితులకు తగిన సహాయం అందించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం నిగ్వా గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్.. ప్రాజెక్టు బాధితులతో సమావేశమై వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ నిలిచిపోయిన విషయాన్ని పరిశీలించిన ఆయన, సంబంధిత రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పునరావాసం కోసం కేటాయించాల్సిన 26 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్.. ఆయా సర్వే నంబర్ల భూములను పరిశీలించి, సాంకేతిక, రెవెన్యూ పరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూ రికార్డుల పరిశీలన పూర్తయిన వెంటనే చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి లబ్ధిదారులకు భూములు అందించాలని సూచించారు.

**తాగునీటి సమస్యపై తక్షణ స్పందన**

నిగ్వా గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం స్థానిక ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీదేవి, గ్రామ సర్పంచ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్కూల్ రోడ్డును ఆక్రమించారు.. కరెంట్ మీటర్లు ఎలా వచ్చాయి?

- చెరుకురసం బండి, చిరు వ్యాపారాలతో రహదారి కుదింపు -- విద్యార్థులు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- ఫిర్యాదు చేసినా స్పందన కరువు.. అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22: (ప్రజావాణి )** కూకట్‌పల్లి విలేజ్ ప్రైమరీ స్కూల్ ప్రధాన రహదారిపై ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరుకురసం బండి, చికెన్ పకోడీ సెంటర్లు, ఇతర చిరు వ్యాపారాలు రహదారిని ఆక్రమించి నిర్వహిస్తుండటంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఉదయం వేళల్లో ట్రాఫిక్ పెరగడంతో చిన్నారులు ఇరుకైన మార్గంలో రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ఆక్రమణ ప్రాంతాలకు విద్యుత్ మీటర్లు ఎలా?**

ప్రభుత్వ రహదారిని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రాంతాలకు విద్యుత్ మీటర్లు ఎలా మంజూరయ్యాయన్నదే ఇప్పుడు స్థానికుల ప్రధాన ప్రశ్నగా మారింది. నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయా? ఉంటే సంబంధిత విద్యుత్ కనెక్షన్లు ఏ ఆధారంగా మంజూరయ్యాయి? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ మీటర్ల మంజూరులో నిబంధనలు పాటించారా లేదా అనే విషయంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఫిర్యాదు చేసినా స్పందన ఏది?**

ఈ సమస్యపై టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినా తగిన స్పందన లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికే నమోదు చేసిన కంప్లైంట్ ఐడీ: 1909266151802, తేదీ 22-09-2026 నేపథ్యంలోనైనా అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించి, విద్యార్థులు మరియు ప్రజలకు సురక్షిత రాకపోకలకు మార్గం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**కాసులకు ఆశపడి మీటర్లు ఇచ్చారనే ఆరోపణలు**

రహదారి ఆక్రమణలకు విద్యుత్ మీటర్లు మంజూరు కావడంపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు డబ్బులకు ఆశపడి నిబంధనలను పక్కనబెట్టి విద్యుత్ మీటర్లు మంజూరు చేశారా? అనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, సంబంధిత అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అన్ని శాఖల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

- మండల ప్రత్యేకాధికారి గౌతమ్ రెడ్డి






**రాయికల్, సెప్టెంబర్ 22 (ప్రజావాణి):** రాయికల్ మండలంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల పురోగతిపై మండల ప్రత్యేకాధికారి గౌతమ్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఆత్మా అధ్యక్షులు కాటిపెల్లి గంగారెడ్డి, మండల అభివృద్ధి అధికారి చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, సహకార సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, నిలిచిపోయిన పనులు, ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావంపై చర్చించారు. రైతులకు పంటల మార్పిడిపై అవగాహన కల్పించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. మండలంలోని అన్ని నీటి తొట్టెలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, తాగునీటి సరఫరా గొట్టాలలో ఉన్న కారడాలను గుర్తించి వెంటనే అరికట్టాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో లో వోల్టేజ్ విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని, వంగిపోయిన, దెబ్బతిన్న విద్యుత్తు స్తంభాలను సరిచేయాలని, అవసరమైన చోట కొత్త పంపిణీ పరికరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల్లో నీటి తోడు కార్యక్రమాలు, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రధానమంత్రి క్షయ నివారణ కార్యక్రమం కింద క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి, అనుమానితులకు పరీక్షలు చేయించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామ పంచాయతీలలో నీటి సంరక్షణ పనులను చేపట్టాలని, మొత్తం 318 పనుల జాబితాపై సమీక్షించి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని, ప్రతి పంచాయతీ అభివృద్ధి చెందిన పంచాయతీ ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పదవుల్లో కొనసాగుతున్న గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులకు సంబంధించి నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, గ్రామ సంఘాల భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల మరమ్మతులు, నిర్వహణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సౌకర్యం కల్పించేలా రహదారుల పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలకు బస్సు అనుసంధానంపై సమీక్షించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సౌకర్యాన్ని మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా గృహ నిర్మాణ, అటవీ, స్త్రీ శిశు సంక్షేమ, విద్యా, పశుసంవర్ధక తదితర శాఖల పనితీరును కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలి సహజం

- బదిలిపై వెళ్తున్నా ఎంపిడిఓ రామ్ మోహన్ కు ఘన సన్మానం
- మద్దూరు ఎంపిడిఓ శ్రీనివాస్
- సర్పంచు ల ఫోరం అధ్యక్షులు శనిగరం సత్యనారాయణ



**మద్దూరు సెప్టెంబర్ 22, ప్రజా వాణి** మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓగా గత రెండు ఏళ్లుగా విధులు నిర్వహించి మంగళవారం బదిలీపై మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రకు వెళ్తున్నా ఎంపిడిఓ రామ్ మోహన్ ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, నరసయ్య పల్లి గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఘనంగా మెమోంటు పూల మాల వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మంగళవారం నూతన ఎంపిడిఓ శ్రీనివాస్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్,ఆయా గ్రామాల పార్టీ నాయకులు,గ్రామ కార్యదర్శులు,మండల అధికారులు,విద్యా శాఖాధికారులు,మండల పాత్రికేయులు,శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదే విధంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపిడిఓ శ్రీనివాస్ కు స్వాగతం పలికి శాలువ సన్మానించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ మద్దూరు మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఎంపిడిఓ రామ్ మోహన్ ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో ఉండడమే కాకుండ సిద్ధిపేట జిల్లాలో ఉత్తమ అవార్డు అందుకున్న విధంగా రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకోవాలని కోరుకున్నారు. అదే విధంగా ఎంపిడిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక ప్రభుత్వ అధికారికి ఇంత ఘనంగా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో సత్కారం పొందడం గొప్ప భాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏ. జి రహీమ్,దూలిమిట్ట ఎంపిడిఓ వీర రాజు, ఏం ఈ ఓ వరదరాజు, ఏ పి ఓ మంజుల, ఏ ఓ రామకృష్ణ, ఎంపీఓలు వెంకటేశ్వర్,మోహన్, ఏ పి ఏం ప్రకాశం,ఆయా గ్రామాల సర్పంచులు శనిగరం సత్యనారాయణ,కాసర్ల కనక రాజు, గడిపే మౌనిక అనిల్, నిరాటి శ్రీనివాస్,కనకచంద్రం, కోమీరే రామస్వామి, సునీత మనోహర్, సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు ఉదయ్ రెడ్డి, ఆలేటి యాదగిరి, రాపాక బుచ్చిరెడ్డి,ఒగ్గు కళాకారుడు రాగుల సారయ్య, ఈ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు

# కేజీ బీవి విద్యార్థిని కర్ర తో కొట్టి కంటికి గాయం చేసిన టీచర్ పై చర్యలు తీసుకోవాలి...

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్.



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 22 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శివారు లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల/ కళాశాల ( మైనారిటీ) లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని , పాఠశాలకు చెందిన టీచర్ కర్రతో విపరీతంగా కొట్టడంతో, విద్యార్థిని తప్పించుకొనే ప్రయత్నంలో విద్యార్థి కంటికి కర్ర తగిలి గాయ మైన సంఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. సంఘటనకు బాధ్యులైన టీచర్ పై జిల్లా బాలికల అభివృద్ధి అధికారిణి ( జీసీడీఓ) అండాలు మేడం , జిల్లా విద్యాశాఖ అధికారి( డీఈవో ) బిక్షపతి , జిల్లా అడిషనల్ కలెక్టరేట్ భాస్కర్ రావులు కఠిన చర్యలు తీసు కోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడారు. కంటికి గాయమై ఏడుస్తున్న విద్యార్థిని వెంటనే ఆసు పత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేసారని ఆయన ఆరో పించారు. మరుసటి రోజు విద్యార్థిని ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించారని ఆయన అన్నారు. పాఠశాల/ కళాశాలలో చాలా కాలంగా పనిచేస్తున్న టీచర్లు , సిబ్బంది విధుల పట్ల , విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని ఆయన అన్నారు. విధులను, విద్యార్థులను నిర్లక్ష్యం చేసే టీచర్లను , సిబ్బందిని వెంటనే బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థిని కర్రతో కొట్టి కంటికి గాయం చేసిన టీచర్ ను , పాఠశాలలో జరిగిన సంఘటన గురించి పై అధికారులకు సమాచారం ఇవ్వని పాఠశాల ఇంఛార్జి స్పెషల్ ఆఫీసర్ ను , విద్యార్థిని పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించిన ఏఎన్ఎం , ఫిజికల్ డైరెక్టర్ లను సమగ్రంగా విచారించి వారిపై చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతం లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల/కళాశాల స్పెషల్ ఆఫీసర్ , జీసీడీఓ లపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి విద్యార్థుల పట్ల , విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించిన స్పెషల్ ఆఫీసర్ , జీసీడీఓలను విధుల నుంచి తొల గించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినా భువనగిరి కేజీ బీవి పాఠశాల/కళాశాల లోని టీచర్లలో , సిబ్బంది లో మార్పు రాలేదన్నారు. జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి బాధ్య లైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

# కీతవారిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై విస్తృత తనిఖీలు

- ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి 60 ఇందిరమ్మ ఇళ్లు
- అర్హులైన పేదలకే ఇళ్లు దక్కేలా పారదర్శకంగా ఎంపిక: జుట్టుకొండ సత్యనారాయణ



**కీతవారిగూడెం, సెప్టెంబరు 22 (ప్రజావాణి):** కీతవారిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా అధికారులు మంగళవారం విస్తృతంగా విచారణ, క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితా ప్రకారం అధికారులు ఆయా కుటుంబాల ఇళ్ల పరిస్థితి, అర్హతలు, ఇతర వివరాలను పరిశీలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కీతవారిగూడెం గ్రామానికి 60 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు నాయకులు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకం ద్వారా ఇళ్లను అందించేందుకు ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ పాల్గొని అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులను నమ్మి లబ్ధిదారులు ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఎవరైనా మధ్యవర్తులు డబ్బులు అడిగితే వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేదా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అర్హులైన పేద కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చూడాలని మంత్రి ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తినేని సోమయ్య, షేక్ నాగులమీరా, జుట్టుకొండ సతీష్, పెండెం వీరస్వామి, అంజయ్య, నర్సయ్య, నాగేశ్వరరావు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం: ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..





**కోదాడ సెప్టెంబర్ 22/ ప్రజావాణి** కోదాడ మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం కోదాడ పట్టణంలోని పెటిక భవనంలో ఘనంగా ప్రారంభమైంది. కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి స్మార్ట్ కార్డుల పంపిణీని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోదాడ మండల పరిధిలో మొత్తం 33,296 మంది లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగంగా అందాలనే లక్ష్యంతో ఈ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పెటిక భవనంలో ఏర్పాటు చేసిన ఈ పంపిణీ కేంద్రానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా కార్డులు అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా శక్తి భవనం తో మహిళలకు మెరుగైన సేవలు.

- జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, ప్రజావాణి** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో జిల్లా ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. భవనం బయట, లోపల వివిధ కార్యాలయాలు, డార్మిటరీ, కిచెన్, మీటింగ్ హాల్ తదితర పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భవన ఆవరణలో మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు

- గణనాథుడికి ప్రత్యేక పూజలు
- శ్రీరామ్‌గౌడ్, వైకుంఠం దంపతుల పాల్గొనడం
- ప్రముఖులను సన్మానించిన ఎమ్మెల్సీ దండే విఠల్
- భక్తులు, స్థానికులకు అన్నదానం





**కొమురంభీమ్/కాగజ్ నగర్, సెప్టెంబర్ 22, (ప్రజావాణి)** కాగజ్‌నగర్: పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా ఎస్‌బీఐ సమీపంలో త్రివర్ణ జనశక్తి మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీరామ్‌గౌడ్ దంపతులు, దాసరి వైకుంఠం దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీరామ్‌గౌడ్, వైకుంఠంను ఎమ్మెల్సీ దండే విఠల్ శాలువాలతో సన్మానించారు. భక్తులు, స్థానికులకు అన్నదానం నిర్వహించారు.

# రోడ్డును ఆక్రమిస్తే కరెంటు మీటర్ ఎలా వచ్చింది?

- జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద అక్రమ ఆక్రమణలపై స్థానికుల ప్రశ్నలు.. విద్యార్థులకు ఇబ్బందులు







**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22: (ప్రజావాణి )** కూకట్‌పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలోని రోడ్డును ఆక్రమించి చెరుకురసం బండి ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై బండి ఏర్పాటు చేయడంతో విద్యార్థులు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొంటున్నారు. అయితే రోడ్డును ఆక్రమించిన ప్రాంతంలో విద్యుత్ మీటర్, కనెక్షన్ ఎలా మంజూరయ్యాయనే అంశం ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఆక్రమిత స్థలానికి విద్యుత్ మీటర్ మంజూరు చేసే సమయంలో స్థల పరిశీలన జరిగిందా? సంబంధిత అనుమతులు ఉన్నాయా? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ కనెక్షన్ మంజూరు ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల పరిసరాల్లో రహదారి ఆక్రమణలను తొలగించి విద్యార్థులు, పాదచారులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణ ఉన్నట్లయితే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొలనూర్ లో పిడుగుపాటుతో రైతన్న మృతి



**ఓదెల, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 22** ఓదెల మండలం కొలనూరు లో మంగళవారం ఉరుములు మెరుపులతో పడిన వర్షంలో వ్యవసాయ పొలంలో పిడుగుపాటుకు గుర్రె సుధాకర్ రెడ్డి అనే రైతు మృతి చెందిన విషాద ఘటన ఓదెల మండలం కొలనూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి మంగళవారం పొలంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా ఒక్కసారిగా పిడుగు పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. రైతు సుధాకర్‌రెడ్డి మృతితో కొలనూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తరలించారు. పిడుగుపాటుతో రైతును కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, అర్హత మేరకు పిడుగుపాటు మృతికి సంబంధించిన పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# అనంతగిరి మండల ‘వార్డు సభ్యుల ఫోరం’ కమిటీ ఎంపిక అధ్యక్షుడిగా తుళ్లూరి కిషన్, ప్రధాన కార్యదర్శిగా కొండ్రు అనిల్ కుమార్..



**సూర్యాపేట జిల్లా, అనంతగిరి /సెప్టెంబర్ 22 /ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు అనంతగిరి మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ ఏర్పాటైంది. సూర్యాపేట జిల్లా ఫోరం ఇంచార్జీ షేక్ నజీర్ పాష ఆధ్వర్యంలో మండల పరిధిలోని వార్డు సభ్యుల సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు. కమిటీలోని ముఖ్య బాధ్యతలకు సభ్యులను అత్యంత పారదర్శకంగా ఎంపిక చేశారు. నూతన కార్యవర్గం ఇదే.. మండల ఫోరం అధ్యక్షుడిగా తుళ్లూరి కిషన్, ఉపాధ్యక్షుడిగా నలమాద హరీష్, ప్రధాన కార్యదర్శిగా కొండ్రు అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దాసరి పుల్లయ్య, కార్యదర్శిగా గాంధీ, సహాయ కార్యదర్శిగా ధన్వంత్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల ఫోరం అధ్యక్షులు మిరియాల శ్రీను, మునగాల మండల అధ్యక్షులు సురేపల్లి ఉప్పలయ్యతో పాటు అనంతగిరి మండల పరిధిలోని పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను వారు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో స్థానిక సంస్థల బలోపేతానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# విద్యతోనే అభివృద్ధి

● కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విశ్వంభర్ రెడ్డి



**జైపూర్, సెప్టెంబర్ 22, ప్రజావాణి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత అల్పాహార పథకం విద్యార్థుల జీవితాల్లో నూతన వెలుగులు నింపుతుందని కాంగ్రెస్ పార్టీ జైపూర్ మండల అధ్యక్షుడు విశ్వంభర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, అది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నెరవేరుతుందని వ్యాఖ్యానించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఉదయం పూట సరైన తిండి లేక అల్పాహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత, తక్కువ బరువు వంటి ఆరోగ్య సమస్యలతో పాటు చదువులో వెనుకబడుతున్నారన్నారు. ఉదయాన్నే పౌష్టికాహారం అందించడం ద్వారా వారిలో ఏకాగ్రత, శారీరక దారుఢ్యం పెరిగి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనతో పాటు ఆరు గ్యారంటీలు, ఇతర పథకాల ప్రయోజనాలను విద్యార్థులు తెలుసుకుని తమ తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జైపూర్ తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో శ్రీపతి బాపూరావు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆసియా గేమ్స్ లో తొలి బంగారు పతకాన్ని సాధించిన భారత మహిళల క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు: జూనియర్స్ అంబేద్కర్ క్రికెట్ టీం, కూకట్ పల్లి



**కూకట్ పల్లి న్యూస్ (22 సెప్టెంబర్ 2026)ప్రజావాణి దినపత్రిక ప్రతినిధి** ఆసియా గేమ్స్ లో భారత మహిళల జట్టు సంచలన విజయంతో మొట్టమొదటి బంగారు పతకాన్ని సాధించిన భారత మహిళాల క్రికెట్ జట్టుకు అంబేద్కర్ క్రికెట్ జట్టు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ క్రికెట్ టీం సభ్యులు మాట్లాడుతు నిన్నిన్‌లోని కోరోగి స్పోర్ట్స్ పార్క్ వేదికగా జరిగిన ఈ హైవోల్టేజ్ పోరులో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 216 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం 217 పరుగుల భారీ విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక మహిళల జట్టు భారత బౌలర్ల ధాటికి పేకమేడలా కుప్పకూలింది,లంక జట్టు 15.4 ఓవర్లలో కేవలం 69 పరుగులకే కుప్పకూలి చిత్తుగా ఓడిపోయింది. ఈ తిరుగులేని విజయంతో భారత మహిళల క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించిందని అన్నారు.

# నిమజ్జనానికి బయలుదేరే వినాయకులకు ఆటంకం కలుగకుండా చర్యలు

● మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నిమజ్జనానికి బయలుదేరే వినాయకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడతాం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వినాయక నిమజ్జనానికి బయలుదేరే వినాయకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ డివిజన్లోని పలు రహదారుల లో పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డ రోడ్లను జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి నిన్న జరిగిన ప్రజావాణి లో తెలపడం జరిగింది.

చెప్పిన వెంటనే రోడ్డు మరమ్మతులకు రెండు లోడ్ల బిటి ఏర్పాటు చేయడం జరిగింది, దానిని బాగా దెబ్బ తిన్న ప్రధాన రహదారుల లో దగ్గరుండి పర్యవేక్షిస్తూ రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించి బీటీ ఏర్పాటు చేసిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# కూకట్‌పల్లిలో భారీ వర్షం..

● జలమయమైన రహదారులు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22: (ప్రజావాణి )**కూకట్‌పల్లి ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో ప్రధాన రహదారులతో పాటు పలు కాలనీల్లో రోడ్లపై భారీగా నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీరు రోడ్లపై నిలవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ట్రాఫిక్ నెమ్మదించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీ వ్యవస్థను అధికారులు పరిశీలించి, నిలిచిన వర్షపు నీటిని త్వరితగతిన తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. “భారీ వర్షం కురిసిన ప్రతిసారి రోడ్లు జలమయం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి” అని స్థానికులు కోరుతున్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి

● మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 22** ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - BLR దర్శించుకున్నారు... ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం నిర్వాహకులు, భక్తులతో మాట్లాడి గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ గురించి వివరాలు తెలుసుకున్నారు...గణేష్ ఉత్సవాలు భక్తి, శాంతి, సోదరభావంతో కొనసాగాలని, ప్రజలందరికీ శ్రీ గణేశుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల సంరక్షణ తల్లి దండ్రులదే...

● జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు.





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 22 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** విద్యార్థుల సంరక్షణ తల్లి దండ్రులు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళ వారం రోజు రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, అలింకో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యాశాఖ నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఇంచార్జ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు విద్యే అత్యంత ముఖ్యమైన సాధనమని , చదువు వారిని జీవితంలో స్థిర పడేలా చేసి సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని అన్నారు. యు.డి.ఐ.డి. లేదా సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి అర్హుడికి దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల విద్యను వయస్సుతో ముడిపెట్ట వద్దని తల్లిదండ్రులకు సూచించారు. సాధారణ పాఠశాలలో చదువుకునే వయస్సు దాటిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేయవచ్చని తెలిపారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌కు రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్‌తో సమానమైన విలువ ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి మాట్లాడుతూ, అలింకో సంస్థ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను పరీక్షించి, వారి అవసరాలకు అను గుణంగా ఉచితంగా ఉప కరణాలను అంద జేస్తుందని తెలిపారు. సంస్థ అందించే ఉపకరణాలను ఉపాధ్యాయులు , తల్లి దండ్రులు సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి సహక రించాలని కోరారు. ఈ గుర్తింపు శిబిరంలో జిల్లాలోని 12 మండలాల నుంచి హాజరైన 122 మంది దివ్యాంగ విద్యార్థు లకు వివిధ రకాల ఉప కరణాలను అందించేందు కు అలింకో ప్రతినిధులు గుర్తింపు ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త పెసరు లింగారెడ్డి , భువనగిరి మండల విద్యాధికారి రంగరాజన్ , స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండాలు, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు శివ రాజు , షాజహాన్ , నరేష్ , జ్యోతి , ఐఈఆర్పీలు సంధ్యా రాణి , బాలరాజు , రవీందర్ రెడ్డి , శ్రీనివాస్ , సత్యం , సుజాత , షబానా , రాణి , సరళ , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

- కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం
- వరి సాగుకు స్వస్తి.. నాలుగు ఎకరాల్లో కూరగాయల సాగు
- ఈఆదర్శ రైతు కృషిని అభినందించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22:ప్రజావాణి** రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటలు, ఆయిల్‌ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాలలో రైతు కాశెట్టి మల్లయ్య సాగు చేస్తున్న కూరగాయల తోటను జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావంతో సంప్రదాయ వరి సాగును వదిలి దాదాపు నాలుగు ఎకరాల్లో వంకాయ, మిరప, కాకరకాయ సాగు చేస్తున్న మల్లయ్యను కలెక్టర్ అభినందించారు. ప్రస్తుతం వంకాయ దిగుబడి ప్రారంభమైన నేపథ్యంలో పంట సాగు విధానం, దిగుబడి, ఆదాయం తదితర వివరాలను కలెక్టర్ రైతును అడిగి తెలుసుకున్నారు. వంకాయ మొక్కలు నాటిన సుమారు 45 రోజుల నుంచి దిగుబడి ప్రారంభమై, దాదాపు ఆరు నెలల వరకు ప్రతి వారం పంట చేతికి వస్తుందని రైతు వివరించారు. అన్ని ఖర్చులు పోను ఏడాదికి రూ.2 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని తెలిపారు.

**ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి**

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఉద్యానవన శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్‌ఫామ్ తదితర పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**అధికారుల పరిశీలన**

కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాగణపతి సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ

- భక్తిశ్రద్ధలతో గణపతి, కుంకుమ పూజలు
- మహిళల భక్తితో మార్మోగిన శానగొండ
- ఘనంగా మహా అన్నప్రసాద వితరణ







వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శానగొండ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రతిష్ఠించిన మహాగణపతి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మహాగణపతికి గణపతి పూజతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి పుష్పాలు, పత్రి, వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల మంత్రోచ్చారణలు, భక్తిగీతాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**గణపతి పూజకు విశిష్ట ప్రాధాన్యత**

గణపతిని విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, జ్ఞానం, బుద్ధి, వివేకానికి ప్రతీకగా భక్తులు ఆరాధిస్తారు. ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా ముందుగా గణపతిని పూజించడం సంప్రదాయంగా వస్తోంది. భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజించడం ద్వారా చేపట్టిన కార్యాలు విజయవంతంగా సాగాలని, కుటుంబంలో సుఖశాంతులు, ఐక్యత, సౌభాగ్యం నెలకొనాలని భక్తులు ప్రార్థించారు.

**ఏకాదశి రోజున కుంకుమ పూజకు ప్రత్యేకత**

ఏకాదశి రోజున నిర్వహించే పూజలకు ఆధ్యాత్మికంగా ప్రత్యేక ప్రాధాన్యత ఉందని భక్తులు విశ్వసిస్తారు. ఈ పవిత్ర రోజున సుమారు 100 మంది పైన మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహిస్తూ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థించారు. కుంకుమను మంగళానికి, సౌభాగ్యానికి ప్రతీకగా భావిస్తూ మహిళలు భక్తితో పూజలు చేసి స్వామివారి అనుగ్రహాన్ని కోరుకున్నారు కుంకుమ పూజ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. పూజా మంత్రోచ్చారణలు, భక్తిగీతాలతో శానగొండలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళల భక్తి, శ్రద్ధ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**

మహాగణపతి సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు గ్రామంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. గణనాథునికి నమస్కరించి తమ కుటుంబాల క్షేమం, గ్రామ అభివృద్ధి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు.

పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని వడ్డించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొత్తంగా శానగొండ హనుమాన్ దేవాలయంలో మహాగణపతి సన్నిధిలో నిర్వహించిన గణపతి పూజ, కుంకుమ పూజలు భక్తి, ఆధ్యాత్మికతతో ఘనంగా జరిగాయి. మహిళల అధిక భాగస్వామ్యం, భక్తుల సందడి, భక్తిగీతాలు, మంత్రోచ్చారణలు, అనంతరం జరిగిన మహా అన్నప్రసాద వితరణతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

# సోషల్ మీడియాలో మతవిద్వేష పోస్టులపై నిఘా

● అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు చేస్తే కఠిన చర్యలు.

● అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు.

● అవసరమైతే హిస్టరీ షీట్లు ఓపెన్ చేస్తాం: సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి



**రాజన్న సిరిసిల్ల జిల్లా,, ప్రజావాణి** సోషల్ మీడియా వేదికగా మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం, అభ్యంతరకర పోస్టులు పెట్టడం, వాటిని షేర్ చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చేయవద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులను ప్రచారం చేసిన వారితో పాటు సంబంధిత గ్రూప్ అడ్మిన్లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే బాధ్యులపై హిస్టరీ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, ఎలాంటి రెచ్చగొట్టే లేదా అసత్య సమాచారాన్ని నమ్మకుండా, ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ నాగేంద్రచారి కోరారు.

# తొమ్మిదవ పదవ తరగతి అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న అభి ఇంటర్నేషనల్ పాఠశాల .. విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు..

● బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా





**నసురుల్లాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ వద్ద అభి ఇంటర్నేషనల్ స్కూల్ 9వ తరగతి పదవ తరగతి అనుమతి లేకుండా కొనసాగిస్తున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు బరితెగిస్తున్నాయి పాఠశాలలు కొన్ని అక్రమ బాటన కొనసాగిస్తున్నారు. కొంతమంది ఇంటర్నేషనల్ అనుమతులు లేకుండా అనుమతులు ఉన్నట్టు ప్రచారం చేస్తూ ,విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు . వీరికి అడ్డుకట్ట వేయాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం అనుమతులు లేకున్నా కొనసాగుతున్నాయి. నసుల్లాబాద్ అభి పాఠశాలకు ఇంటర్నేషనల్ అనుమతులు లేకుండా వారు విద్యార్థులకు ఇచ్చే దుస్తులపై అభి ఇంటర్నేషనల్ స్కూల్ అని ముద్రించి పాఠశాల కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా తమ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువమంది చేర్పించుకోవడానికి ,ఇంటర్నేషనల్ అభి పాఠశాల అంటూ కరపత్రాలు ముద్రించి పాఠశాలను కొనసాగిస్తున్నారు. ఈ విషయంలో ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఈ పాఠశాలను సందర్శించిన ఘటన ఎప్పుడు కూడా లేదు. ఎందుకంటే ఈ పాఠశాల నుంచి విద్యాశాఖ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అందడంతో, అభి పాఠశాలలో ప్రభుత్వం నుంచి ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు అనుమతులు పొంది, గుట్టు చప్పుడు కాకుండా కొంతమంది విద్యాశాఖ అధికారులను గుప్పెట్లో పెట్టుకొని తొమ్మిది, పదవ తరగతి వరకు విద్య బోధన కొనసాగిస్తున్నారు. ఈ విషయంలో పలుమార్లు మండల విద్యాశాఖ అధికారి నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని బే కాతర్ చేస్తూ ఉన్నత పాఠశాల వరకు నిర్వహిస్తున్నారు. వీరు పాఠశాలలో చదువుతున్న 9వ, పదవ తరగతి లకు ప్రభుత్వం నుంచి అనుమతులు లేవు. 9, పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు టిసి, మార్కుల జాబితా ఏ పాఠశాల నుంచి ఇస్తారన్నదే ప్రశ్నార్థకంగా మిగిలింది. అంతేకాకుండా మీడియాను పాఠశాలకు అనుమతి ఇవ్వకుండా తొమ్మిదవ తరగతి, పదవ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ముక్కు పిండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ వి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిబాబా తో పాటు బారాస నాయకులు ప్రభుత్వ అనుమతి లేకుండా ఉన్నత పాఠశాల వరకు కొనసాగిస్తున్న అభి పాఠశాలపై చర్యలు, తీసుకోవాలంటూ పాఠశాల ముందు ధర్నాకు దిగారు. బి ఆర్ ఎస్ వి ,రాష్ట్ర అధ్యక్షులు సాయి బాబా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అభి పాఠశాల నిర్వాకుడు పై పోలీస్ కేసు నమోదు చేసి, పాఠశాలను సీజ్ చేయాలంటూ పాఠశాల ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఇది తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి చందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, జిపిఓ దౌలయ్య పాఠశాలకు చేరుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి పాఠశాలలో తనిఖీ నిర్వహించగా పదవ తరగతి తరగతులు నిర్వహిస్తున్నట్లు వెలుగు చూసింది. వెంటనే ఈ పాఠశాలకు సీజ్ చేసి పాఠశాల నిర్వాకుడిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని, అంతేకాకుండా తాను పాఠశాల తనిఖీకి వచ్చినప్పుడు తమ వద్దకు పాఠశాల నిర్వాకుడు రాకుండా తప్పించుకుని తిరగడంతో, ఆయనపై పోలీస్ కేసు నమోదు చేస్తామని మండల విద్యాశాఖ అధికారి చందర్ వెల్లడించారు. చివరికి తన పర్యవేక్షణలో అభి పాఠశాలలో 9, 10 వ తరగతులు కొనసాగుతుందని వెలుగు చూసినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు అనుమతులు పొంది అభి పాఠశాల నిర్వాకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 9, 10 పదవ తరగతిలో నిర్వహిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి వెల్లడించారు

# వీర సైనికుడు కెప్టెన్ రాపోలు వీర రాజాకు ఘనంగా నివాళులు

● ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** వీర సైనికుడు కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 49వ జయంతి సందర్భంగా ఘన నివాళులు హబ్సిగూడలోని వీర రాజా రెడ్డి మార్గ్‌లో నిర్వహించిన వీర సైనికుడు కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి గారి 49వ జయంతి కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ధైర్యసాహసాలతో విధులు నిర్వర్తించి, దేశం కోసం చేసిన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి ధైర్యం, దేశభక్తి, త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశ సేవలో ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ ప్రాంతానికి చెందిన నివాసితులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పనుల పై

● మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ని కలిసిన

● ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై వీవీజ కమిషనర్‌తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వీవీజ కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి పనులపై కమిషనర్‌తో ఎమ్మెల్యే వివరంగా చర్చించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు.ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.

# 8 వేల ఎకరాల కబ్జాపై శ్వేతపత్రం విడుదల చేయాలి

■ సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య సవాల్

■ కాంగ్రెస్ ప్రభుత్వనిది డైవర్షన్ రాజకీయం.

■ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ వాక్యాలపై ఆగ్రహం.



**సిరిసిల్ల, ప్రజావాణి** సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ.. సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జా చేశారంటూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడటం వాస్తవ విరుద్ధమని ఆరోపించారు. 8 వేల ఎకరాలతో పాటు 2,400 ఎకరాలు రికవరీ చేశామని చెబుతున్న వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామాల వారీగా వివరాలు బయటపెట్టాలి

8 వేల ఎకరాలకు సంబంధించిన వివరాలను గ్రామాల వారీగా, పేర్లతో సహా ప్రజల ముందుంచాలని ఆగయ్య కోరారు. ఈ అంశంపై ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరిస్తున్నామని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఆరోపణలకు ఆధారాలు లేకపోతే సిరిసిల్ల ప్రజలకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలపై ఆగ్రహం

విప్ ఆది శ్రీనివాస్ కేసీఆర్, కేటీఆర్‌పై చేస్తున్న ఆరోపణలను తోట ఆగయ్య ఖండించారు. కేసీఆర్, కేటీఆర్‌పై ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు వచ్చి 8 వేల ఎకరాల కబ్జాకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జా చేశారన్న సీఎం వ్యాఖ్యలపై ఆర్టీఐ చట్టం కింద సమాచారం కోరుతున్నామని తెలిపారు. అధికారులు ఆలస్యం చేయకుండా పూర్తి వివరాలు అందించాలని కోరారు.ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు మెదలు పెట్టిందని,8 వేల ఎకరాల వివరాలను ప్రభుత్వం బయటపెట్టాలని, లేకపోతే విసిరిన సవాల్‌ను స్వీకరించి సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్‌తో పాటు నాయకులు న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్, చంద్రయ్య, రాజు, స్వాతి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఐబీ వినాయక మండపాన్ని సందర్శించిన జగ్గారెడ్డి

● నిమజ్జన ఏర్పాట్లపై నిర్వాహకులు, స్థానిక నాయకులతో చర్చ



**మన ప్రజావాణి సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ సెప్టెంబర్ :22**

సంగారెడ్డి:లి సంగారెడ్డి పట్టణంలోని ఐబీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను మండప నిర్వాహకులు, స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు.వినాయక నిమజ్జన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జగ్గారెడ్డి సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత వంటి అంశాల్లో తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిమజ్జన మార్గాల్లో భక్తులు సురక్షితంగా వెళ్లేలా అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే మహిళలు, చిన్నారులు, వృద్ధులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని జగ్గారెడ్డి కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా మండప నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను జగ్గారెడ్డికి వివరించారు. నిమజ్జన సమయంలో భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలు, భద్రత తదితర అంశాలపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తుల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తుల భాగస్వామ్యంతో సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# కష్టకాలంలో కదలివచ్చిన టెన్త్ క్లాస్ మిత్రులు

● మరణించిన మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబర్ 22:** చిన్నంబావి మండలం చిన్నదగడ గ్రామంలో ఇటీవల మరణించిన స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహం అంటే సరదాలే కాదు.. ఆపదలో తోడుగా నిలవడం అని నిరూపించారు దగడపల్లి గ్రామంలో 2009-10 పదవ తరగతి బ్యాచ్‌మేట్స్. గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు కొమ్మ సురేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో, తీవ్ర శోకసంద్రంలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు మిత్రులంతా ముందుకు వచ్చారు. అందరూ కలిసి సేకరించిన రూ. 55,500 ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ కొమ్మ గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో సురేష్ భార్యకుఅందజేశారు. కష్టకాలంలో కొండంత అండగా నిలిచిమానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థుల సత్సంకల్పాన్ని సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులు విష్ణువర్ధన్, నిరంజన్, రాఘవెంధర్,సురేష్, రవి, గోపాల్, రమేష్, చంద్రశేఖర్, మద్దిలేటి, లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై హామీతో దీక్ష విరమించిన నాగరాజు

● 30 గంటల ఆమరణ నిరాహార దీక్షకు తెర..

● నెల రోజుల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని హామీ.





**ఇల్లంతకుంట, ప్రజావాణి** అనంతరం బిక్కవాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అక్కెం నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం మధ్యాహ్నం ఎస్సై ఉపేంద్రచారి హామీతో విరమించారు. 30 గంటలపాటు కొనసాగిన దీక్ష అనంతరం ఎస్సై ఉపేంద్రచారి నాగరాజుకు జ్యూస్ ఇచ్చి దీక్షను విరమింపజేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న పనులను నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇవ్వడంతో నాగరాజు దీక్ష విరమించేందుకు అంగీకరించారు.

**హామీ అమలు కాకపోతే మళ్లీ పోరుబాటే**

నెల రోజుల్లోగా బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోతే మరోసారి పోలీస్‌స్టేషన్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అక్కెం నాగరాజు స్పష్టం చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపే వరకు తన పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

**పదేళ్లుగా అసంపూర్తిగానే**

అనంతారం బిక్కవాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు పదేళ్లు గడుస్తున్నా పూర్తికాకపోవడంపై గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిడ్జి అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు సహా ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇకనైనా పనులను వేగవంతం చేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

**మండుటెండలో గొడుగులతో నిరసన**

నాగరాజు దీక్షకు మద్దతుగా అనంతారం గ్రామ యువకులు మండుటెండలో గొడుగులు పట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. రెండు రోజులుగా కొనసాగిన దీక్షకు పలువురు నాయకులు సంఘీభావం ప్రకటించారు. బీజేపీ నాయకులు స్వామి, హరీష్, శ్రీనివాస్ దీక్షా శిబిరాన్ని సందర్శించి నాగరాజుకు మద్దతు తెలిపారు.

**అధికారులను నిలదీసిన నాగరాజు**

"పదేళ్లు గడిచినా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయరా?" అంటూ నాగరాజు అధికారులను ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా నిర్మాణ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని నిలదీశారు. "రోడ్లు వద్దు.. ఓట్లు ముద్దు" అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు నెల రోజుల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమూటం రాములు, వొల్లల వెంకటేష్, బొల్లం వెంకటేష్, ఆకుల శ్రీనివాస్, బట్టి క్రాంతి, కదం జయంత్,అక్కెం ఉపేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు బూమల్ల అనిల్, బడుగు రమేష్ మచ్చ ప్రభాకర్, మల్యాల రాజశేఖర్,బొల్లం శ్రీకాంత్, బట్టి చంద్రమౌళి చల్ల ఆంజనేయులు, గోనేపెల్లి వెంకటేష్, విజయ్, రవి, రాకేష్, వేలుమల హరీష్ శ్రీకర్, సురేందర్, చంద్రం, హరి కృష్ణ రామ్, సాయి, స్వామి, వెంకటేష్ వంశీ, అవినాష్, మధు, హరీష్, పర్షి, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# జల దృశ్యం లో కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు అర్పించిన పద్మశాలిలు

● పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్ల కటి రాజకుమార్



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ 14 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు జలదృశ్యంలో నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ ఈ కార్యక్రమం నిర్వహించిన దీజ సాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ,ముఖ్య అతిధులుగా మినిస్టర్ సీతక్క కూడ చైర్మన్ గుండు సుధారాణి , బండారు దత్తత్రేయ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ చేనేత కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ రాజకీయ ప్రముఖులు మరియు పద్మశాలి సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాలొగొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ తో పాటు మహిళా అధ్యక్షురాలు కొండా పద్మ కోశాధికారి బింగి నవీన్ ఉపాధ్యక్షులు వనమాల శంకర్ మరియు సామల వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిగేటి దేవేందర్ మరియు బొమ్మిడాల లక్ష్మణ్ సెక్రటరీ వల్లకటి శ్రీనివాస్,సెక్రటరీ కరుణాకర్ పాలొగొన్నారు.

# వినాయక నిమజ్జనానికి డీజే అనుమతి లేదు

- వీర్నపల్లిలో ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి.
- విర్నపేల్లి మండల ఎస్ఐ లక్ష్మణ్




**విర్నపెల్లి, ప్రజావాణి** వీర్నపల్లి మండలంలో నిర్వహించే వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఎలాంటి గొడవలు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని మండల ఎస్సై లక్ష్మణ్ సూచించారు. వినాయక నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటల వద్ద ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలి.

డీజేలకు అనుమతి లేదు

వినాయక నిమజ్జన కార్యక్రమంలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదు. నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా డీజేలు ఏర్పాటు చేసి వినియోగించినట్లయితే, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విజయవంతంగా నిర్వహించాలని ఎస్సై కోరారు.

# కుర్ర బొగ్గు గారి మృతికి మాజీ సర్పంచ్ కొర్ర శ్రీను సంతాపం





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 22**అడవిదేవులపల్లి మండలం బాలేంపల్లి:గ్రామానికి చెందిన కుర్ర వోగ్గు అకాల మరణం పట్ల బంగారుకుంటా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కొర్ర శ్రీను తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు వారి నివాసానికి చేరుకుని, వోగ్గు గారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

- నిమజ్జన దారిలో స్టోన్ డస్ట్ ఏర్పాటు.. గోదావరి పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రజావాణి:** గణపతి నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంథని గోదావరి పరిసరాల్లో మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిమజ్జన దారిని సౌకర్యవంతంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నిమజ్జన దారిలో స్టోన్ డస్ట్ పోయించారు. మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి కలిసి గోదావరి పరిసరాలను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అవసరమైన వీధి దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, వైద్య సహాయం తదితర సదుపాయాలను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# చింతల ఐలయ్య కుటుంబానికి బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆర్థిక చేయూత.



**పెద్దవంగర, సెప్టెంబర్ 22 ప్రజావాణి** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు చింతల ఐలయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ, కొడకండ్ల సభ్యులు ముందుకు వచ్చారు. "మేమున్నామంటూ" కుటుంబానికి భరోసా కల్పిస్తూ రూ.46,000 (నలభై ఆరు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చింతల ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన సొసైటీ సభ్యులు, వారికి ఆర్థిక సహాయాన్ని అందించి, ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన దాతలను కుటుంబ సభ్యులు అభినందిస్తూ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని అందించిన వారిలో మదూర్ నర్సిరెడ్డి, గంగిరెడ్డి, రాజిరెడ్డి, రఘురాం రెడ్డి, అల్లాజీ చారి, మాధవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, మండ్ల రమేష్ (ఎమ్మార్పీఎస్), లాయర్ అశోక్, అందె యాకయ్య (మేస్త్రి), మైలపాక అంజి తదితరులు ఉన్నారు.కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులకు, దాతలకు చింతల ఐలయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాకర్లపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు



**మంథని నియోజక వర్గ ప్రతి, సెప్టెంబరు 22, ప్రజావాణి:**కాకర్లపల్లి గ్రామంలో అర్హులైన కుటుంబాలకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న మాట్లాడుతూ.. అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముందుచూపుతో నియోజకవర్గంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అర్హులైన కుటుంబాలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి ఆరెల్లి కిరణ్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనబోయిన ఓదెలు, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆకుల ప్రత్యూష సాయి, కాంగ్రెస్ నాయకులు మెండే రాజయ్య, తన్నీరు లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఎలాకుచ్చు, కత్తెరశాల పర్వవేన రాజయ్య, వార్డు సభ్యులు మెదరవేన రాము, మబ్బు తిరుపతి, యూత్ అధ్యక్షుడు ఎలగందుల వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు చెవుల బాపు, నల్లి లక్ష్మణ్, ఇసంపల్లి మధుకర్, ఆకుల స్వామి, మంథని సాగర్, రుద్రారం ఎంకన్న, రేషన్ డీలర్ పద్మ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో 40 వేల మొక్కలు నాటాం: జిల్లా విద్యాధికారి

**మన ప్రజావాణి( సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ సెప్టెంబర్ :22)**

తాళ్లపల్లిలో ఘనంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం

సంగారెడ్డి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి రోహిణి తెలిపారు. మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పరిధిలో సుమారు 40 వేల మొక్కలను నాటినట్లు ఆమె పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులతో 'స్వచ్ఛతా హీ సేవా' ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పాఠశాలల ఆవరణల్లో నాటిన ప్రతి మొక్కను ఉపాధ్యాయులు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

తాళ్లపల్లిలో ప్రత్యేక కార్యక్రమం

సంగారెడ్డి జిల్లాలోని తాళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లుల పేర్లపై మొక్కలు నాటించి, ప్రతి విద్యార్థికి ఒక మొక్కను అందజేశారు. మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు.







అనంతరం విద్యార్థులతో 'స్వచ్ఛతా హీ సేవా' ర్యాలీ నిర్వహించి గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ లింబాజి, ఎంపీడీవో కుమారి, ఎంఈవో విద్యాసాగర్, సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# నంగునూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల హెరిటేజ్ వాక్

- 1200 ఏళ్ల నాటి మహావీరుని విగ్రహం
- కొత్త రాతియుగం నాటి నూరుడు గుంతల పరిశీలన





**నంగునూరు, సెప్టెంబర్ 22:**విద్యార్థులకు స్థానిక చారిత్రక సంపద, వారసత్వ కట్టడాలు, పురాతన మానవ జీవన ఆనవాళ్లపై అవగాహన కల్పించడంతో పాటు స్థానిక చరిత్ర పరిరక్షణపై చైతన్యం తీసుకు రావాలనే ఉద్దేశంతో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలోని పాఠశాల యూత్ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు నంగునూరు గ్రామంలోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించి, అక్కడి పురాతన ఆనవాళ్లను ఆసక్తిగా పరిశీలించారు. హెరిటేజ్ వాక్‌లో భాగంగా విద్యార్థులు నంగునూరు గ్రామంలోని జోకిరమ్మ బండపై ఉన్న సుమారు 1200 సంవత్సరాల నాటి వర్ధమాన మహావీరుని విగ్రహాన్ని పరిశీలించారు. బండపై చెక్కిన ఈ పురాతన విగ్రహం స్థానిక చరిత్ర, సంస్కృతి, మతపరమైన వారసత్వానికి సంబంధించిన ముఖ్యమైన చారిత్రక ఆనవాళ్లలో ఒకటిగా విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ విద్యార్థులకు మహావీరుని విగ్రహం ప్రత్యేకత, శిల్పకళా విశేషాలు, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. పురాతన చారిత్రక ప్రదేశాలను కేవలం సందర్శించడం మాత్రమే కాకుండా వాటి వెనుక ఉన్న చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు. జోకిరమ్మ బండపై కనిపించే పురాతన గ్రూవ్స్(నూరుడు గుంతలు)ను కూడా విద్యార్థులు పరిశీలించారు. కొత్త రాతియుగంలో మానవులు రాతి పనిముట్లు, ముఖ్యంగా రాతి గొడ్డళ్లను పదును పెట్టేందుకు బండరాళ్లను ఉపయోగించడం వల్ల ఏర్పడిన ఆనవాళ్లుగా వీటిని విద్యార్థులకు వివరించారు. వేల సంవత్సరాల కిందట ఈ ప్రాంతంలో మానవుల జీవన విధానానికి సంబంధించిన ఆనవాళ్లు ఇప్పటికీ కనిపించడం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. పుస్తకాలలో చదివే చరిత్రను ప్రత్యక్షంగా ప్రదేశాలను సందర్శించడం ద్వారా అర్థం చేసుకోవడం వల్ల చరిత్రపై మరింత ఆసక్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. మాట్లాడుతూ స్థానికులకు తమ ప్రాంత చరిత్ర, వారసత్వ సంపదపై అవగాహన లేకపోతే విలువైన చారిత్రక ఆనవాళ్లు కాలక్రమంలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. జోకిరమ్మ బండపై ఉన్న మహా వీరుని విగ్రహం, పురాతన నూరుడు గుంతలు వంటి చారిత్రక ఆధారాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. స్థానిక చరిత్రను తెలుసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మన ప్రాంత ప్రాచీనతను అందించ వచ్చని చెప్పారు. ఇలాంటి వారసత్వ ప్రదేశాలను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా చరిత్ర పరిరక్షణ పట్ల వారిలో బాధ్యత పెరుగుతుందని ఆయన వివరించారు. హెరిటేజ్ వాక్‌లో భాగంగా విద్యార్థులు స్థానిక రామాలయాన్ని కూడా సందర్శించారు. ఆలయ నిర్మాణం, చారిత్రక నేపథ్యం, స్థానిక ప్రజలతో దాని అనుబంధం తదితర అంశాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను ఒకే కార్యక్రమంలో సందర్శించడం ద్వారా విద్యార్థులకు తమ ప్రాంత వారసత్వంపై సమగ్ర అవగాహన ఏర్పడింది. విద్యార్థులకు చరిత్రపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పాఠశాల యూత్ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ ఎర్రన్నగారి రాంగోపాల్ రెడ్డి అన్నారు. నంగునూరు ప్రాంతంలో ఎన్నో చారిత్రక, సాంస్కృతిక విశేషాలు ఉన్నాయని తెలిపారు. వాటిని గుర్తించి పరిరక్షించడంతో పాటు ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక చారిత్రక ప్రదేశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు వాటి విశిష్టతను ఇతరులకు తెలియజేయాలని సూచించారు. స్థానిక వారసత్వ సంపదను సక్రమంగా సంరక్షిస్తే స్థానిక టూరిజం అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. హెరిటేజ్ వాక్ సందర్భంగా విద్యార్థులు చారిత్రక ప్రదేశాలను ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. పుస్తకాలలో చదివిన పురాతన చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లను ప్రత్యక్షంగా చూడటంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. మహావీరుని విగ్రహం, నూరుడు గుంతలు, రామాలయం తదితర ప్రదేశాల గురించి ప్రశ్నలు అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గిరి తిరుపతి, వంశీకృష్ణ, మండల గణేశ్, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక చరిత్రను తెలుసుకోవడం.. వారసత్వాన్ని పరిరక్షించడం.. భవిష్యత్ తరాలకు అందించడం అనే సందేశంతో నిర్వహించిన ఈ హెరిటేజ్ వాక్ విద్యార్థుల్లో చారిత్రక స్పృహను పెంపొందించడమే కాకుండా నంగునూరు ప్రాంతంలోని అపురూపమైన వారసత్వ సంపదను వెలుగులోకి తీసుకువచ్చే కార్యక్రమంగా నిలిచింది.

# టీ.జే.జే.ఏ.సీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా చేరాల రవీందర్ నియామకం

- రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్






చేరాల రవీందర్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ -22:**తెలంగాణ జర్నలిస్టు జేఏసీ 3 జిల్లాల అధ్యక్షులు, 4 ప్రధాన కార్యదర్శులను బుధవారం ప్రకటించారు ఉత్తర్వులు జారిచేసిన జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్. తెలంగాణ జర్నలిస్టు జేఏసీ నుండి 3 జిల్లాల అధ్యక్షులుగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్, ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా నుండి చేరాల రవీందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా తక్కళ్లపల్లి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మందుల బాలకృష్ణ, అలాగే భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండం నాగరాజు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖాజా గౌస్ ఉద్దీన్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనగందుల సతీష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాయికిని జనార్దన్ లను నియమిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ సేవ కోసం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూన్న జర్నలిస్టులకు సమతుల్య న్యాయం జరగడం లేదని, అలాగే వివిధ శాఖలకు ఎమ్మెల్సీలు ఉన్నట్లే జర్నలిస్టుల కూడా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సిందేనని చైర్మన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం వీప్పేందుకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లయితే జర్నలిస్టులకు సమన్వయ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరూ తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ లో (జేఏసీలో) చేరాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే హైదరాబాద్ కేంద్రంగా జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని మన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం చేయాలని తెలిపారు. మాపై నమ్మకంతో అధ్యక్ష, కార్యదర్శుల బాధ్యతలు అప్పజెప్పిన జేఏసీ చైర్మన్, రాష్ట్ర నాయకత్వానికి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థిని విద్యార్థులకు నాయకత్వ లక్షణాల అభివృద్ధికే మోడల్ స్కూల్ లో ఎన్నికలు

- మోడల్ స్కూల్‌లో ఘనంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు
- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోట నరేందర్ రెడ్డి

**మద్దూరు సెప్టెంబర్ 22, ప్రజా వాణి** మద్దూరు మండల కేంద్రంలోని పి ఏం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికలను పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. ఎన్నికల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి రాజమల్లు, మద్దూరు ఏం ఈ ఓ వరదరాజులు,టి జి ఎం ఎస్ ముస్త్యాల ప్రిన్సిపాల్ ఎన్. రాంబాబు, మద్దూరు కాంప్లెక్స్ హెచ్ఎం సర్వార్ తదితర ప్రముఖులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ఎన్నికల్లో 6వ తరగతి నుంచి సీనియర్ ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఓటు హక్కు కల్పించారు. విద్యార్థులు ఎన్నికల ప్రక్రియపై ఎంతో ఆసక్తి కనబరిచి, క్రమశిక్షణతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియను




పారదర్శకంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులు తమకు మద్దతు ఇవ్వాలని తోటి విద్యార్థులను కోరుతూ, తమ ప్రణాళికలను వివరించారు.
ఓట్ల లెక్కింపు అనంతరం హెడ్ బాయ్‌గా మహమ్మద్ గబ్బర్134 ఓట్లు సాధించి విజయం సాధించగా, హెడ్ గర్ల్‌గా ఎస్. అక్షిత 139 ఓట్లు సాధించి ఘన విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే విద్యార్థులు విజేతలను అభినందించారు. ఈ ఎన్నికల ద్వారా విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల విధానం, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగిందని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సమన్వయ భావన, బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని పెంపొందించడమే ఈ ఎన్నికల ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులు పాఠశాల క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలు, సహపాఠ్య కార్యక్రమాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ ఎన్నికల నిర్వహణలో సోషల్ సైన్స్ విభాగం ఉపాధ్యాయులు ఎన్. శోభారాణి, కె. నీలిమ, నయీం ఫాతిమా, తిరుపతిరెడ్డి కీలక పాత్ర పోషించారు. వారు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయంగా నిలిచిందన్నారు. విజయం సాధించిన హెడ్ బాయ్ మహమ్మద్ గబ్బర్, హెడ్ గర్ల్ ఎస్. అక్షింతలను పాఠశాల ప్రిన్సిపాల్ కోట నరేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి, క్రమశిక్షణ, విద్యార్థుల సంక్షేమం కోసం హెడ్ బాయ్, హెడ్ గర్ల్ చురుకుగా పనిచేయాలని ఆయన సూచించారు.

# ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన మంథని గురుకుల విద్యార్థులు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రజావాణి:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ ఆటలో మంథని పట్టణానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలురు) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో బహుమతి సాధించారు. బహుమతి సాధించిన విద్యార్థులను మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల సమన్వయ సంస్థ అధికారి, ప్రిన్సిపల్ ఊటూరి శ్రీనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో చదువుతోపాటు ఆటల పైన ఆసక్తి కనబరిచాలని తెలిపారు. ఆటలు శారీరకంగా మానసికంగా మరింత దృఢంగా చేయడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన నైపుణ్యం ఉంటుందని, దానిని గుర్తించి జీవితంలో పైకి రావాలని తెలిపారు. విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతి రావడం సంతోషంగా ఉందని, అందుకు కారణమైన పిడి రమేష్, పిఈటి పుష్పలతలను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, పాఠశాల/కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ చేయూత

చందారం పాఠశాల విద్యార్థులకు విద్యా, క్రీడా సామగ్రి పంపిణీ
చందారం: విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందారం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పాఠశాల బ్యాగులు, కంపాస్ బాక్సులు, వాటర్ బాటిల్ బాక్సులు, క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. చిన్ననాటి నుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ గుమ్మడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యా సామగ్రి కోసం





ఇబ్బందులు పడకుండా వారికి అవసరమైన సహాయం అందించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అవసరాలను గుర్తించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు అన్నం చిన్నాన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్, ఉపసర్పంచ్ సుధాకర్ కుమార్, గుమ్మడి అన్వేష్, హరీష్, సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా, క్రీడా సామగ్రిని అందించిన గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు.

# చింతల ఐలయ్య కుటుంబానికి బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆర్థిక చేయూత.

**పెద్దవంగర, సెప్టెంబర్ 22 ప్రజావాణి** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు చింతల ఐలయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ, కొడకండ్ల సభ్యులు ముందుకు వచ్చారు. ''మేమున్నామంటూ'' కుటుంబానికి భరోసా కల్పిస్తూ



రూ.46,000 (నలభై ఆరు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చింతల ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన సొసైటీ సభ్యులు, వారికి ఆర్థిక సహాయాన్ని అందించి, ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన దాతలను కుటుంబ సభ్యులు అభినందిస్తూ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని అందించిన వారిలో మడూర్ నర్సిరెడ్డి, గంగిరెడ్డి, రాజిరెడ్డి, రఘురాం రెడ్డి, అల్లాజీ చారి, మాధవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, మండ్ల రమేష్ (ఎమ్మార్పీఎస్), లాయర్ అశోక్, అందె యాకయ్య (మేస్త్రి), మైలపాక అంజి తదితరులు ఉన్నారు. కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులకు, దాతలకు చింతల ఐలయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయుర్వేదం.. యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం

- సిరిసిల్లలో ఆయుర్వేద యోగా నడక..
- వృద్ధాశ్రమంలో మందులు, పండ్ల పంపిణీ

**రాజన్నసిరిసిల్ల సెప్టెంబర్ 22, ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయుర్వేదం, యోగా పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నెల 23న రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించనున్న ఆయుర్వేద మెగా క్యాంప్‌లో భాగంగా సిరిసిల్ల పట్టణంలో ఆయుర్వేద యోగా నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయుష్ యునాని డిస్పెన్సరీ, యోగా వెల్‌నెస్ సెంటర్‌లో ప్రజలకు ఆయుర్వేదం, యోగా ప్రాధాన్యతను వివరించారు. యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్నలు ప్రజలకు వివిధ యోగాసనాలను ప్రదర్శించి, వాటి ప్రయోజనాలను వివరించారు.



ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. అనంతరం మండేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వారికి ఉన్న అనారోగ్య సమస్యలకు ఆయుర్వేద మందులను వినియోగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, నిత్యం యోగా చేయాలని సూచించారు. ఈ




సందర్భంగా వృద్ధులకు ఆయుర్వేద మందులతో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శశిప్రభ, డాక్టర్ నస్రిన్, డీపీఎం తిరుపతి, ఆయుష్ యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న, ఆశా వర్కర్లు సుజాత, లక్ష్మి, వర్ష, లావణ్యతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు.అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఖమ్మం రూరల్ మండల లోని తల్లంపాడు గ్రామం గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివిధ గణేశ్ మండపాలను సందర్శించి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, భక్తులు మంత్రిగారికి ఘన స్వాగతం పలికారు..రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రతి కుటుంబంలో ఆనందాలు నిండాలని మంత్రి వినాయకుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, తోట వీరభద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిమల్లారెడ్డి, సర్పంచ్ అంబేద్కర్, ఏఎంసీ డైరెక్టర్ తేజావత్ పంతులు నాయక్, చింతమళ్ళ రవి, లింగా శ్రీనివాసరావు, గునిగంటి సురేష్, గునిగంటి రమేష్, భద్రిసాయి,భారీ విజయ్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ స్టేషన్ నుంచే నిందితుడి పరారీ.. అసలు కథేంటి?

- తప్పించుకున్నాడా.. ఎవరైనా తప్పించారా?
- పాత నేరస్తుడి పరారీతో పోలీసుల భద్రతపై ప్రశ్నలు.

**కొండాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజావాణి):** కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో పోలీసుల అదుపులో ఉన్న ఓ పాత నేరస్తుడు స్టేషన్ నుంచే పరారైన ఘటన కలకలం రేపుతోంది. ఓ దొంగతనం కేసులో ఫింగర్‌ప్రింట్ సరిపోలడంతో విచారణ నిమిత్తం పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని శనివారం రాత్రి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. రాత్రంతా స్టేషన్‌లో ఉన్న నిందితుడు ఆదివారం ఉదయం పోలీసుల కళ్లుగప్పి పరారైనట్లు తెలుస్తోంది.

కళ్ల ముందే ఎలా మాయమయ్యాడు?

పాత నేరచరిత్ర ఉన్న వ్యక్తిని పోలీసుల అదుపులోకి తీసుకున్నప్పటికీ, అతడు స్టేషన్ నుంచి ఎలాంటి అడ్డంకులు లేకుండా బయటకు వెళ్లే అవకాశం ఎలా ఏర్పడిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిందితుడి కదలికలను పర్యవేక్షించాల్సిన సమయంలో సిబ్బంది ఎక్కడ ఉన్నారు? అతడిని అదుపులో ఉంచేందుకు అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నారా? అనే అంశాలపై చర్చ జరుగుతోంది.

తప్పించుకున్నాడా.. లేక తప్పించారా?

నిందితుడు తనంతట తానే తప్పించుకున్నాడా? లేక భద్రతా లోపం లేదా ఎవరి నిర్లక్ష్యం కారణంగా అతడికి అవకాశం లభించిందా? అనే కోణాల్లో విచారణ జరగాల్సి ఉంది. అంతే కాకుండా నిందితుడికి బయట నుంచి ఎవరైనా సహకరించారా? స్టేషన్ పరిసరాల్లో ఎలాంటి పరిస్థితులు చోటుచేసుకున్నాయి? అనే అంశాలు కూడా దర్యాప్తులో తేలాల్సి ఉంది.

పోలీసులకు సవాల్‌గా మారిన పరారీ.

పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి స్టేషన్ నుంచే పరారవడంతో ఈ ఘటన పోలీసు శాఖలోనూ చర్చనీయాంశంగా మారింది. పరారైన నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. అయితే నిందితుడు ఎలా తప్పించుకున్నాడు? ఆ సమయంలో విధుల్లో ఉన్న సిబ్బంది పర్యవేక్షణ ఎలా ఉంది? ఘటనకు సంబంధించి ఎవరైనా బాధ్యత వహించాల్సి వస్తుందా? వంటి ప్రశ్నలకు పోలీసుల దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది. నిందితుడు పట్టుబడిన తర్వాత అతడు ఎలా పరారయ్యాడనే విషయంపై పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అప్పటివరకు ఈ ఘటన వెనుక అసలు కారణం ఏమిటన్నది మిస్టరీగానే మిగిలింది.

# కూకట్‌పల్లిలో 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'

- నగర పరుగులో మనుషుల జీవితాలు.. ఆశలు, అనుబంధాలు, పోరాటాలే కథకు నేపథ్యం

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22: (ప్రజావాణి)** హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో కూకట్‌పల్లి ఒకటి. ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, ఉపాధి కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది కుటుంబాలకు ఈ ప్రాంతం నివాసంగా మారింది. ఉదయం ఉద్యోగాలకు పరుగులు తీసే యువత నుంచి కుటుంబ బాధ్యతలతో జీవనం సాగించే మధ్యతరగతి ప్రజల వరకు.. కూకట్‌పల్లి నగర జీవితం ఎన్నో భిన్నమైన కథలకు వేదికగా నిలుస్తోంది. ఈ నగర జీవన నేపథ్యాన్నే



కేంద్రంగా చేసుకుని "లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" కథనం రూపొందింది. ఆర్థిక ఒత్తిళ్లు, ఉద్యోగ సమస్యలు, కుటుంబ బాధ్యతలు, పిల్లల భవిష్యత్తుపై ఆశలు వంటి ఎన్నో సవాళ్ల మధ్య కూడా మనిషి జీవితంలో ఆనందాన్ని ఎలా వెతుక్కుంటాడనే అంశాన్ని కథనం ప్రధానంగా ఆవిష్కరిస్తుంది. కథలోని పాత్రలు కల్పితమైనవైనా.. వాటి జీవితాల్లో కనిపించే సంఘటనలు సాధారణ నగర కుటుంబాల అనుభవాలకు దగ్గరగా ఉంటాయి. కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా నిలిచే స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం, పొరుగువారి మానవత్వం, ఓ చిన్న సహాయం ఒకరి జీవితంలో తీసుకురాగల మార్పు వంటి అంశాలు కథనానికి భావోద్వేగాన్ని అందిస్తాయి. కూకట్‌పల్లి రద్దీ రహదారులు, అపార్ట్‌మెంట్ జీవితం, ఉద్యోగుల దైనందిన ప్రయాణం, చిన్న వ్యాపారుల జీవన పోరాటం వంటి వాస్తవిక దృశ్యాల మధ్య కథ ముందుకు సాగుతుంది. జీవితంలో సమస్యలు సహజమే అయినా, వాటిని ఎదుర్కొనే ధైర్యం, మన చుట్టూ ఉన్న మనుషుల ప్రేమ, నమ్మకం ఉంటే జీవితం నిజంగానే అందంగా మారుతుందనే సందేశం ఈ కథనం ద్వారా అందించబడుతుంది. "లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" కేవలం ఒక కథ కాదు.. నగర జీవితంలో కనిపించకుండా పోతున్న మానవీయ విలువలను గుర్తుచేసే ప్రయత్నంగా నిలుస్తుంది. --- మునిపల్లి నరేష్ యాదవ్

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్ నివో పరిస్థితిలని గమనించి ప్రజలకి నిత్యవసర సరుకుల అందుబాటులోకి తీసుకురావాలి సిపిఎం డిమాండ్

**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో** ఈరోజు హనుమకొండ సెప్టెంబర్ 22 సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని ధరలు నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మరియు హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికల కి ముందు ప్రజలకి రైతులకు వ్యవసాయ రంగా అభివృద్ధి కోసం పెద్ద పీట వేస్తామని వారి యొక్క మేనిఫెస్టోలో అనేక రకాల వాగ్దానాలు చేయడం జరిగింది. కానీ సముద్ర తీరం ఎల్ నీ వో ఉష్ణోగ్రత వేడి వలన దేశం లో రాష్ట్రంలో జరుగుతున్న రుతుపవన వాతావరణ పరిస్థితులని పసిగట్టి వ్యవసాయ సేద్యాన్ని పంటలు పండించే విధానానికి ఎలాంటి సౌకర్యమైన పరిస్థితులను గమనించాలి ఆలోచన లేకపోవడం బాధాకరమని అలాగే ప్రజల జీవన విధానంలో అతి



ముఖ్యమైనది నిత్యవసర సరుకులు అందుబాటులోకి ఎలా వస్తాయి ఎలా మాంద్యం ఏర్పడుతుంది ద్రవ్యోల్బణం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతాయని సోయి లేకపోవడం బాధాకరమని రోజువారి కూలీలు మధ్యతరగతి ప్రజలు అనునిత్యం నిత్యవసర సరుకులు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల ప్రజల యొక్క జీవన విధానానికి అనుసంధానంగా ముఖ్యమైన విషయాలని అందుబాటు లోకి తీసుకురావడం ప్రభుత్వ వైఫల్యాలనని ఆయన డిమాండ్ చేశారు కనీసం రోజువారి రెక్కాడితే డొక్కాడని పేదవాడు ఒక్క కిలో ఉల్లిగడ్డ కొనలేని పరిస్థితులలో 80 రూపాయలు కేజీ అయినది అంటే ఈ ప్రభుత్వాలు ప్రజల యొక్క పరిపాలన సౌకర్యాలు పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదు అని చెప్పేసి అని ఆయన డిమాండ్ చేశారు వెంటనే నిత్యవసర సరుకులు ధరలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లేని ఎడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్ జగనాల ఉప్పలయ్య దూడపాక రాజేందర్ దాసరి నరేష్ చిలుక జంపన్న తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల విద్యాభివృద్ధికి గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ చేయూత

- చందారం గ్రామంలో పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, బ్యాగులు, కంపాస్, వాటర్ బాటిల్ బాక్సులు, క్రీడా సామగ్రి పంపిణీ





**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట సెప్టెంబర్ 22 ::-**విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రతిభను ప్రోత్సహించేందుకు గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందారం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, స్కూల్ బ్యాగులు, కంపాస్ బాక్సులతో పాటు క్రీడా సామగ్రిని అందజేశారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు, క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం అందించడమే ఫౌండేషన్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని, చిన్ననాటి నుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ గుమ్మడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యా సామగ్రి కోసం ఇబ్బందులు పడకుండా వారికి అవసరమైన సహాయం అందించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య, క్రీడలు రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ గుమ్మడి కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అవసరాలను గుర్తించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఫౌండేషన్ ప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేసిన గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో వేణు అన్నం చిన్నాన ప్రవ గోపాల్ ఉపసర్పంచ్ సుధాకర్ కుమార్ గుమ్మడి అన్వేష్ హరీష్ సుజాత లు పలుగన్నారు

# భక్తిశ్రద్ధలతో బాల గణపయ్యకు ప్రత్యేక పూజలు



**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 22, మన ప్రజావాణి:** చిన్నశంకరంపేట మండల పరిధిలోని చెన్నాయపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకునికి తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రోజున వినాయకుని నిమజ్జనం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు



**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 22, మన ప్రజావాణి:** చిన్నశంకరంపేట మండల పరిధిలోని చెన్నాయపల్లి గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రతిష్ఠించిన వినాయకునికి తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు ప్రశంస పత్రాలు



**చేర్యాల సెప్టెంబర్ 22 ప్రజావాణి** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు చేర్యాలలోని ప్రభుత్వ వైద్యశాల నిర్వహించిన స్పెషల్ క్యాంపు ఇంటర్నల్ షిప్ ప్రోగ్రాం లో విద్యాసంస్థ నుంచి చేరవేణి కృష్ణ, బైరం సాయికుమార్ పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పోలోజు నరసింహ చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు అభినందించారు

# జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ, ఖమ్మం పత్రికా ప్రచురణా నిమిత్తం:

- ప్రపంచ రేబిస్ అవగాహనా వారోత్సవాలు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** 22-09-2026 నుండి 28-09-2026, అవగాహన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ ప్రజలకు రేబిస్ వ్యాధి నివారణ, కుక్కలు మరియు ఇతర జంతువుల కాటు వల్ల కలిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని ప్రజలు తప్పక పాటించవలసిన జాగ్రత్తలు, కుక్క లేదా ఇతర జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు మరియు ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాలు శుభ్రంగా కడగాలి,గాయానికి పసుపు, మిరపపొడి, నూనె, మట్టి వంటి పదార్థాలు రాయకూడదు అని పేర్కొంటూ,జంతువు కరిచిన వెంటనే ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి/ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి అని పేర్కొంటూ ,వైద్యుల సూచన మేరకు రేబిస్ వ్యాక్సిన్ మరియు అవసరమైనప్పుడురేబిస్ఇమ్యూనోగ్లోబులిన్ తీసుకోవాలి అని, పెంపుడుకుక్కలకు క్రమంతప్పకుండా రేబిస్ టీకాలు వేయించాలని, వీధి కుక్కలను రెచ్చగొట్టకుండా, ముఖ్యంగా చిన్నపిల్లలు వాటికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అని,"రేబిస్‌ను నివారించవచ్చు - జంతువు కరిచినప్పుడు వెంటనే చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు." అని పేర్కొనడం జరిగి ంది.

# గణపతి నామస్మరణతో మారుమోగుతున్న వినాయక మండపాలు

- చెంగిచెర్ల వినాయక మండపాలను సందర్శించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,తుప్పత్ ఆనంద్
- ప్రత్యేక పూజల నిర్వహణ, అన్న ప్రసాద వితరణ ప్రారంభం
- సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకుంటున్న చిన్నారులు





**మేడిపల్లి సెప్టెంబర్ 22 (మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్లో 8వ రోజు గణపతి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చెంగిచెర్ల డివిజన్లో పరిధిలోని ఎస్ వై నగర్ కాలనీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి నాయకులు తుప్పత్ ఆనంద్ తదితరులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా చెంగిచెర్ల ఆర్ టీ సి కాలనీ,ఎం ఎల్ కాలనీలలో శ్రీ గణపతి మండపాలను దర్శించి ఆ గణనాథుని ఆశీర్వాదం పొందడం పొందారు. అనంతరం ఆయా మండపాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించడం జరిగింది. ప్రతి మండపం దగ్గర పిల్లలు,పెద్దలు,మహిళలు భక్తిశ్రద్ధలతో భజనలు, పూజలు నిర్వహిస్తూ,మన సంస్కృతి సాంప్రదా యాలకు అద్దం పట్టే విధంగా చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు, భక్తి పాటలతో విశేషంగా ఆకట్టుకుంటున్నారని తుప్పత్ ఆనంద్ అన్నారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సకల సౌభాగ్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని ర భారత్ విశ్వ గురువుగా చెందాలని ఆకాంక్షించినట్లు తుప్పత్ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు,శ్రీ గణపతి మండప నిర్వహకులు,కాలనీ వాసులు,మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుపుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట సెప్టెంబర్ 22 ::-**వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రజలందరూ మతసామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని గూడెం, ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, ఎస్.ఐ., మండల పంచాయతీ అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రాంతాలలో భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలు, నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, పారిశుధ్య నిర్వహణ, బారికేడింగ్, రహదారుల శుభ్రత, త్రాగునీటి సౌకర్యం, వాహనాల రాకపోకల నిర్వహణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో విగ్రహాలను సురక్షితంగా నీటిలోకి తరలించేందుకు ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ల బృందాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితులలో తక్షణమే స్పందించేలా అవసరమైన సిబ్బంది, రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రివేళలలో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాట్లను పూర్తి చేయాలని, క్రేన్లు పనిచేసే స్థితిలో ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని, ప్రజలు, భక్తులు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన బారికేడ్లు, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రక్రియ అనంతరం వ్యర్థాలు, పూజా సామగ్రి తదితరాలను వెంటనే తొలగించేలా పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నిమజ్జన పాయింట్ల వద్ద పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, వాహనాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, రాకపోకల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయనైనది

# గణపతిని దర్శించుకున్న గంట రాములు యాదవ్

- అభయాంజనేయ స్వామి ఆలయానికి రూ.35 వేల విలువైన గ్రిల్స్ వితరణ



**ఓదెల, సెప్టెంబర్ 22:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని ఆర్టిజన్ కాలనీలో నిర్మాణంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఓదెల మాజీ జెడ్పీటీసీ గంట రాములు యాదవ్ గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి తనవంతు సహకారంగా సుమారు రూ. 35 వేల విలువైన గ్రిల్స్‌ను గంట రాములు యాదవ్ వితరణగా అందజేశారు. దేవాలయ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని అందించి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గంట రాములు యాదవ్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. దేవాలయ నిర్మాణానికి అందించిన సహకారానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తి కార్యక్రమాలతో పాటు ఆలయ నిర్మాణం, అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపరపల్లి సర్పంచ్ మద్దెన వేణి రవి యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్తో పాటు ఆర్టిజన్ కాలనీకి చెందిన పలువురు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు...

- అలర్టిగా ఉండాలంటూ వాతావరణ శాఖ హెచ్చరిక.
- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు.




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 22 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
తెలంగాణ వ్యాప్తంగా వాతావరణంలో ఒక్క సారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. వి నేపథ్యంలో ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో గంటకు 30 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు చెట్ల కింద నిలబడకూడదని విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని విద్యుత్ అధికారులు హెచ్చరిస్తున్నారు. వాయు గుండం ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతా వరణ శాఖ పేరుకుంది. ఈరోజు 8 జిల్లాలకు అతి భారీ , 20 జిల్లాలకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని తెలిపింది. ఇవాళ 22 (సెప్టెంబర్) ఆసిఫాబాద్ , మంచిర్యాల , భూపాల పల్లి , ములుగు , కొత్త గూడెం , ఖమ్మం , నలగొండ , మహబూబా బాద్ , రంగారెడ్డి , హైదరాబాద్ , మేడ్చల్ , వికారాబాద్ , సంగారెడ్డి , మెదక్ ,కామారెడ్డి జిల్లాలలో భారీ వర్షాలు పడోచ్చు , ఎల్లో హెచ్చ రికలు జారీ చేశారు. 23 (సెప్టెంబర్) ఆసిఫాబాద్ , మంచిర్యాల , కరీంనగర్ , పెద్దపల్లి , భూపాలపల్లి , ములుగు , కొత్తగూడెం , ఖమ్మం , వరంగల్ , హనుమకొండ , మహ బూబాబాద్ జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడొచ్చు. ఆరంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. మరికొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనబడుతున్నాయి. 24 (సెప్టెంబర్) అసిఫాబాద్ , మంచిర్యాల , నిజామాబాద్ , సిరిసిల్ల , కరీంనగర్ , పెద్దపల్లి , భూపాలపల్లి , ములుగు , కొత్తగూడెం , ఖమ్మం , మహబూబాబాద్ , వరంగల్ , హనుమకొండ , జనగాం జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడోచ్చు ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. అదిలాబాద్ , నిర్మల్ , సిద్దిపేట , యాదాద్రి భువనగిరి , రంగారెడ్డి , హైదరాబాద్ , మేడ్చల్ , వికారాబాద్ , సంగారెడ్డి , మెదక్ , కామారెడ్డి జిల్లాలలో భారీ వర్షాలు పడోచ్చు 25 , 26 తేదీలలోను పలు జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక 28 (సెప్టెంబర్) వరకు తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాలలో తేలిక పాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు , లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి పోయే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ ఆటంకాలు , చెట్లు , విద్యుత్ స్తంభాలు పడిపోవడం,విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్లు , నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని , రైలు రోడ్డు ప్రయాణంలో ఉన్నవాళ్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

# సెప్టెంబర్ 24న జాబ్ మేళా నిర్వహణ

**● జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం హైదరాబాద్ అపోలో ఫార్మసీ, ఖమ్మం లోని వరుణ్ మోటార్స్, భారత్ హ్యుందాయి లలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 24న గురువారం ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న టిటిడిసి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, ప్రాడక్ట్ అడ్వైజర్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ గా పని చేయుటకు 18-35 సంవత్సరాల వయస్సు గలవారు, సంబంధిత ఉద్యోగానికి డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పిసిఐ) / ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల 500 నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. ఖమ్మంలో పని చేసే విధంగా వరుణ్ మోటార్స్ లో సేల్స్ ఎగ్జిక్యూటివ్ / టెక్నీషియన్/సెక్యూరిటీ/అడ్వైజర్ ఉద్యోగాలకు 22 నుండి 40 వయస్సు గల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని, ఖమ్మం భారత్ హ్యుందాయి లో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్/ టెక్నీషియన్/ టెలి కాలర్ ఉద్యోగాలకు 23 నుండి 30 సంవత్సరాల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 10 వేల నుండి 18 వరకు ఉంటుందని తెలిపారు.

మొత్తం దాదాపు 127 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని, ఇతర వివరాలకు హెచ్ ఆర్ నంబర్ 928411-07531, 70369-02902, 72079-17714 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్ష.**







**కూసుమంచి, ప్రజావాణి, సెప్టెంబర్ 22.** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం, గురవాయిగూడెం, ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ వద్ద మారుతినగర్, ఖమ్మం నగరంలోని బేడ జంగాల కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లుగానే నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. భక్తులు, ఉత్సవ కమిటీలు, ప్రజలు పరస్పరం సమన్వయంతో వ్యవహరిస్తూ నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్‌చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిషోర్, పలువురు సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి... !

**● రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఖమ్మం నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిధిలోని అన్ని చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బుగ్గవాగు ఎత్తిపోతల పథకం పనులు చాలా కాలంగా ఆలస్యమవుతున్నాయని, పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. బుగ్గవాగు నీటిని గ్రావిటీ ద్వారా ఏఏ కాలువలకు అందించవచ్చో పరిశీలించి, అవసరమైన అంచనాలను సవరించి సమర్పించాలని ఆదేశించారు. పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని తెలిపారు. మున్నేరు రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు అవసరమైన 10-ఏ మినహాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పనుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించే ధోరణిని మార్చుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా బాధ్యతతో పనిచేయాలని అన్నారు. డ్రైనేజీ డిజైన్లు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లేఅవుట్‌ను త్వరగా తుది రూపంలో సిద్ధం చేయాలని, వచ్చే వర్షాకాలం లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగునీరు, త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అన్నారు. గోదావరి జలాలను సక్రమంగా ప్రణాళిక చేసుకుని వినియోగించాలని, ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 15 వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలువలు, షట్టర్లు, నీటి మట్టాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వచ్చే సీజన్ నుంచి అన్ని నిర్వహణ పనులను వేసవిలోనే పూర్తి చేయాలని ఆదేశించారు.

త్రాగునీటినీ జాగ్రత్తగా వినియోగించాలని, నీటి విడుదల సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని మంత్రి సూచించారు. ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకునే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

రోడ్లపై ఎలాంటి ఆక్రమణలు ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. కేబుల్ బ్రిడ్జి పనులకు మరో నెల రోజుల సమయం మాత్రమే ఉన్నందున పనులను త్వరగా పూర్తి చేయాలని, నవంబర్‌లో హ్యాండోవర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్లలో ప్రస్తుతం మంజూరైన బలోపేత పనులు అవసరం లేదని, నాలుగు లేన్ల రహదారి విస్తరణను ఇల్లందు వరకు చేపట్టేలా అవసరమైన అంచనాలను సవరించాలని సూచించారు. మెడికల్ కళాశాల హాస్టల్, అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి కేబుల్ బ్రిడ్జితో పాటు ప్రారంభించేలా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంజూరైన అన్ని పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించేలా సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు, ఇతర పత్రాల ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అక్టోబర్ నుంచి జూన్ వరకు అనుకూలమైన పనుల సీజన్‌ను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని తెలిపారు. వచ్చే రబీ సీజన్‌కు వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటి నుంచే పంటల ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత లేకపోవడం, కాలువల ద్వారా సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాల లభ్యత, విద్యుత్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ప్రత్యామ్నాయ రబీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఎల్‌నినో పరిస్థితులను అనుకూలంగా వినియోగించుకుని ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా పెంచాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న వారికి తదుపరి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్హులైన వారికే ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వెలుగుమట్ల కాలనీలోని అన్ని ఇళ్లను నవంబర్ 21లోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం, విద్యుత్ లైన్లు, డ్రైనేజీ తదితర అన్ని మౌలిక వసతుల పనులను పూర్తి చేసి కాలనీని ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసేలా ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనను అనుసంధానం చేయాలని, మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఖమ్మం నగరానికి వచ్చే పదేళ్లలో అవసరమయ్యే విద్యుత్‌ను అంచనా వేసి సబ్‌స్టేషన్లను ప్రణాళిక చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో విద్యుత్ కేబుళ్లతో పాటు అవసరమైన ఇతర కేబుళ్లను భూగర్భంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి విస్తరణ, భూగర్భ కేబుళు,, తదితర పనులను అన్ని శాఖల సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు దశల వారీగా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో ఏడు కొత్త సబ్‌స్టేషన్లు ప్రతిపాదించామని, వాటికి అవసరమైన భూములు కేటాయించామని కలెక్టర్ తెలిపారు. భూగర్భ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఈ సమీక్షలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ

**● అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తజనం,**





**పెద్దవంగర; సెప్టెంబర్ 22 ప్రజావాణి** మండలంలోనీ వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మండలంలోని వడ్డేకొత్తపల్లి బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు సోమవారం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రగొర్ల రమేష్, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జున చారి, మొర్రిగాడుదుల శ్రీనివాస్, కేశబోయిన కుమారస్వామి, యాకన్న, పల్లె దేవయ్య, బింగి ఉప్పలయ్య, కొమ్మనబోయిన కొమురయ్య,దండుగల శ్రీకాంత్, మద్దెల కవేష్, శోభన్ బాబు, కొమ్మనబోయిన బీరన్న,యూత్ సభ్యులు మద్దెల సంజయ్, పల్లె రాము, మద్దెల సోమేశ్వర్, జంగిలి చరణ్, సాయిత్, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మడికొండ సీఓఈలో ఇంటర్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజావాణి హనుమకొండ మడికొండ, సెప్టెంబర్ 4:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆధ్వర్యంలోని మడికొండ ఉత్కృష్ట విద్యా కేంద్రం (సీఓఈ)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. జయశ్రీ తెలిపారు. గణిత, భౌతిక, రసాయన శాస్త్రాలు (ఎంపీసీ), జీవశాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రాలు (బీపీసీ), కంప్యూటర్ శాస్త్రం కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. నాణ్యమైన విద్యతోపాటు ఉన్నత విద్యకు అవసరమైన ప్రత్యేక మార్గదర్శకత్వం అందించే మడికొండ ఉత్కృష్ట విద్యా కేంద్రంలో ఇంటర్మీడియట్ చదివే అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి. జయశ్రీ కోరారు.

## రైతులు, భూ హక్కుదారులు అప్రమత్తంగా ఉండాలి: దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు -- తహసీల్దార్ మద్దినేని మురళి




**దమ్మపేట, సెప్టెంబర్ 22(మన సమగ్ర ప్రజావాణి):** మండల రెవెన్యూ కార్యాలయంలో దళారీ వ్యవస్థకు ఎలాంటి అవకాశం లేదని, రైతులు మరియు భూ హక్కుదారులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ), దమ్మపేట తహసీల్దార్ మద్దినేని మురళి స్పష్టం చేశారు. మండలంలో దళారుల కార్యకలాపాలు తిరిగి కొనసాగుతున్నాయంటూ వస్తున్న ప్రచారాలపై ఆయన ఘాటుగా స్పందించారు. భూ వ్యవహారాలకు సంబంధించి రైతులు, భూ యజమానులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కొందరు స్వార్థపరులు, దళారులు "ప్రస్తుత తహసీల్దార్ పదవి కొంతకాలమే ఉంటుందని, ఆయన వెళ్లిన తర్వాత తమకు అనుకూలమైన అధికారి వస్తారని"చెబుతూ రైతులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి అసత్య, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టా పాస్‌బుక్ ఇప్పిస్తామని లేదా ఇతర భూ సమస్యలు పరిష్కరిస్తామనే నెపంతో మోసాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ సమస్యలు ఉన్న రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా, నేరుగా రెవెన్యూ కార్యాలయానికి వచ్చి అధికారులను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# ముమ్మరంగా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు..

**● జీళ్లచెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు..**

**● పాలేరు జలాశయంలో వినాయక నిమజ్జనం నిషేధం.**



**కూసుమంచి,ప్రజావాణి, సెప్టెంబర్ 22:** కూసుమంచి మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమానికి అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను జీళ్లచెరువు గ్రామంలోని చెరువులోనే నిమజ్జనం చేయాలని అధికారులు సూచించారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నారు. నిమజ్జన ప్రదేశాన్ని అధికారులు పరిశీలించి భద్రతా చర్యలను సమీక్షించారు. చెరువులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. భక్తులు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకునేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పాలేరు జలాశయంలో వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని, అక్కడ నిమజ్జనం చేయడం నిషేధమని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ జీళ్లచెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాన్నే వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో జస్వంత్ కుమార్, ఎస్సై నాగరాజు, ఇరిగేషన్ డీఈ చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**గండుగులపల్లి,ప్రజావాణి న్యూస్, సెప్టెంబర్ 22:** గండుగులపల్లి పంచాయతీ రెడ్యాలపాడు చిన్న గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామ ప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో గణ నాథుని ఆశీస్సులతో ఊరికి మంచి జరగాలని నిత్యము పూజలు జరిపించి,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సంతోషముతో ఊరేగింపుగా గణ నాథుని ఊరంతా తిప్పుతూ బొజ్జ గణపయ్యకు కమిటీ సభ్యులు ఘనంగా నిమజ్జనం చేయడం జరిగింది.అదే విధంగా గణపతి లడ్డు వేలం పాటలో రెడ్యాలపాడు చిన్న గ్రామం అయినప్పటికీ గణ నాథుని లడ్డును దక్కించుకోవాలని భక్తులు బారీగా వేలంలో పాల్గొనగా, ఉత్కంఠ భరితంగా సాగిన వేలంలో ఊకె రవి 40,116/- రూపాయలకు గణపతి లడ్డును దక్కించుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సర్పంచ్ మెచ్చు ఈదప్ప, ఊకె కిరణ్ కుమార్, మెచ్చు రమేష్, ఊకె జగదీష్, గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు దసరా శోభ

**● 12 నుంచి 9 రోజుల పాటు మహోత్సవాలు**

**● 20 వరకు వైభవంగా వేడుకలు.. ఉభయదారులకు రూ.5,116తో అవకాశం**




**మన ప్రజావాణి చౌడేపల్లి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఈ ఏడాది దసరా మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో, ఉప కమిషనర్ జె. ఏకాంబరం తెలిపారు. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు దసరా వేడుకలు కన్నులపండువగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దసరా మహోత్సవాల్లో ఉభయదారులుగా పాల్గొనదలచిన భక్తులు రూ.5,116 చెల్లించి అధికారిక రశీదు పొందవచ్చని ఈవో తెలిపారు. ఉభయదారులు నగదు మొత్తాన్ని దేవస్థానం సూచించిన బ్యాంకు ఖాతాలో జమ చేసి, అనంతరం UTR నంబర్‌ను సంబంధిత గ్రూపులో పోస్టు చేయాలని సూచించారు. వివరాలు అందిన అనంతరం దేవస్థానం తరఫున రశీదు జారీ చేసి అదే గ్రూపులో పోస్టు చేస్తామని తెలిపారు. బ్యాంకు వివరాలు:

ఖాతా నంబర్: 650210002258661
బ్యాంకు: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
శాఖ: చౌడేపల్లి
IFSC: UBIN0CG7999

దసరా మహోత్సవాల్లో భక్తులు, ఉభయదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈవో ఏకాంబరం కోరారు. మరిన్ని వివరాలకు బోయకొండ గంగమ్మ దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# బోడుప్పల్లో వాలిబాల్, ఖో-ఖో క్రీడాకారుల సెలక్షన్స్ ప్రారంభం

- పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ శైలజ,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి
- విద్యార్థుల జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి
- కృషి,పట్టుదలతో జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి
- మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి






**మేడిపల్లి సెప్టెంబర్ 22( మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఘట్కేసర్ జోన్ ఆధ్వర్యంలో అండర్--14,అండర్--17 బాలబాలికల వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ ప్రారంభో త్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి అశోక్ కుమార్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ గౌడ్ పాల్గొని క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా అవసరమని,ఆటలు ఆడడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని, విద్యార్థులకు ఆటలు నిత్యజీవితంలో ఒక భాగం కావాలని సూచిస్తూ,కృషి పట్టుదలతో క్రీడారంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్,సీనియర్ ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్,రాజిరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవం



**సెప్టెంబర్ 22.ప్రజావాణి న్యూస్ /సంగెం** పోషణ మాసం సందర్భంగా సంగెం మండలం తీగరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఉపసర్పంచ్ ప్రవీణ్ హాజరై మహిళలకు పోషకాహార ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సమతుల్య, పోషకాలున్న ఆహారం తీసుకోవాలని, రక్తహీనత నివారణకు ఆకుకూరలు, పండ్లు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లత,మాధవి హై స్కూల్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్ నిర్మల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటండి




**చేర్యాల; సెప్టెంబర్- 22 ప్రజావాణి**కేంద్ర ప్రభుత్వము చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారము చేర్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి ఏకు పేడు మాకే నామ్ అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షించే బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని అన్నారు. నాటిన మొక్క స్వయంగా సంరక్షించే టట్లు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాల ఆవరణలో పచ్చదనంతో నిండిన మొక్కలు ఉండటం మూలంగా స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణ ఉంటుందని అన్నారు. ఈ ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని విద్యార్థులకు తెలిపారు. అమ్మ పేరుతో నాటిన మొక్క రేపటి భావితరాలకు నీడను ఇస్తుందని పర్యావరణ పరిరక్షణకు బోధపడుతుందనిలి ఆయన విద్యార్థుల్లో చైతన్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమారతోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ద

# వినాయక నిమజ్జనం వేళ.. హైదరాబాద్, మద్యం దుకాణాలు బంద్!

- సెప్టెంబర్ 25 ఉదయం 6 నుంచి 26 ఉదయం 6 వరకు మద్యం విక్రయాలపై ఆంక్షలు




**హైదరాబాద్, కూకట్పల్లి, సెప్టెంబర్ 22: (ప్రజావాణి)** వినాయక నిమజ్జన వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 25 శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 26 శనివారం ఉదయం 6 గంటల వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మద్యం విక్రయాలు, సరఫరాపై 24 గంటలపాటు ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షల మేరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు పూర్తిగా మూసివేయాల్సి ఉంటుంది. అయితే నిబంధనలకు లోబడి స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్లలోని బార్లకు మినహాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ పోటీలకు చేర్యాల గురుకుల విద్యార్థులు ఎంపిక



**చేర్యాల ,సెప్టెంబర్ -22: ప్రజావాణి** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 21 తేదీన జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 విద్యార్థుల కబడ్డీ పోటీలలో చేర్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఇద్దరు విద్యార్థులు చరణ్, కృష్ణ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి మంగళవారం తెలిపారు.వీరికి కళాశాల ప్రిన్సిపాల్ ఫిజికల్ డైరెక్టర్ సురేష్ కుమార్, పి ఈ టి రేణుక ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు

# అక్టోబర్ 5న కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి: జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 22(మన సమగ్ర ప్రజా వాణి):**ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కులు, చట్టాలు మరియు జీవోల పరిరక్షణే ధ్యేయంగా అక్టోబర్ 5న కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి, మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివాసి జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆదివాసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు కల్పించిన హక్కులను పరిరక్షించడంలో మరియు చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని, హక్కులను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 5న తలపెట్టిన ఈ కలెక్టరేట్ ముట్టడి, మహా ధర్నా కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు, నాయకులు మరియు యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఇతర ముఖ్య నాయకులు, ఆదివాసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయపోల్ ఎంపీడీవోగా నరేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**రాయపోల్ సెప్టెంబర్ 22 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) నరేందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూమండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజల సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు అందేలా సమన్వయంతో పనిచేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల వివరాల డిజిటలైజేషన్ను వేగవంతం చేయాలి

- భారత్ పశుధన్ పోర్టల్లో ప్రతి పశువుకు సమగ్ర వివరాలు నమోదు చేయాలి:
- కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 22:** జిల్లాలో జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ ఏన్ డి ఏల్ ఎం ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. పశువులకు డిజిటల్ గుర్తింపు కల్పించడంతో పాటు, వాటికి సంబంధించిన సమగ్ర వివరాలను భారత్ పశుధన్ పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో పశుసంవర్ధక శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గత నెల ఆగస్టు 18వ తేదీ నుంచి ఇప్పటివరకు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ సేవలు, వి.బి.జి.వై.ఆర్.ఎ .వి బి జి వై ఆర్ ఏ సేవలపై కలెక్టర్ సమీక్షించారు. ప్రొజెక్టర్ ద్వారా వివిధ అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరేలా పశుసంవర్ధక శాఖ సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండల పరిధిలో రైతులకు ఉపయోగపడేలా కనీసం ఐదు ప్రత్యేక పనులు లేదా కార్యక్రమాలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి పశువుకు డిజిటల్ గుర్తింపు

జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ అమలులో భాగంగా భారత్ పశుధన్ పోర్టల్ మొబైల్ యాప్ ద్వారా పశువుల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పశువుకు 12 అంకెల ప్రత్యేక బార్కోడ్తో కూడిన చెవి ట్యాగ్ ఏర్పాటు చేసి, దానిని పశువు యజమాని ఆధార్, మొబైల్ నంబర్తో అనుసంధానం చేయాలని సూచించారు.

పశువు జాతి, వయస్సు, లింగం, పుట్టిన తేదీ, మరణం, పాల ఉత్పత్తి, గర్భధారణ తదితర సమగ్ర వివరాలను భారత్ పశుధన్ పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించారు. పశువుల క్రయవిక్రయాలు జరిగినప్పుడు వాటి కదలికలను సంబంధిత ట్యాగ్ ఐడీతో అనుసంధానం చేయాలని తెలిపారు. అదేవిధంగా వ్యాక్సినేషన్, వైద్య చికిత్స, కృత్రిమ గర్భధారణ, గర్భ నిర్ధారణ వంటి వివరాలను కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.

వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

గొర్రెలు, మేకల మందల నిర్వహణ, వ్యాక్సినేషన్, కుక్కల నియంత్రణకు సంబంధించిన యానిమల్ బర్త్ కంట్రోల్ ఏ బి సి కార్యక్రమం, పశువ్యాధుల పర్యవేక్షణతో పాటు పశుసంవర్ధక శాఖ మౌలిక వసతుల మ్యాపింగ్ వివరాలను కూడా డిజిటల్ ప్లాట్ఫారంలో పొందుపరచాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్గా, మండల స్థాయిలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఏన్ డి ఏల్ ఎం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి డా. వేణుగోపాల్ రావు, ఇన్చార్జి డీపీఓ శ్రీమాల, మండల పశువైద్య అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కన్సాన్పల్లిలో 'ఇరుముడి' సినిమా ప్రదర్శన

- బీఆర్ఎస్ యువ నాయకుడు ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన



**కన్సన్పల్లి సెప్టెంబర్ 22: మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి** అందోల్ మండలం కన్సాన్పల్లి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకొని సోమవారం రాత్రి బీఆర్ఎస్ యువ నాయకుడు నోమన్నగారి ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో 'ఇరుముడి' సినిమాను ప్రదర్శిం చారు. వినాయక ఉత్సవ కమిటీ సహకారంతో దుర్గా భవాని ఆలయ ప్రాంగణంలోని వినాయక మండపం వద్ద ఈ సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, చిన్నారులు,పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై సినిమాను వీక్షించారు. భక్తి భావాన్ని పెంపొందిం చడంతో పాటు యువతలో ఆధ్యాత్మికత, సన్మార్గపు ఆలోచనలు పెంపొందించాలనే ఉద్దేశంతో సినిమా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ధీరజ్ రెడ్డి తెలిపారు. అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యంలో సాగిన భక్తిరస అంశాలతో పాటు తండ్రీకూతుళ్ల అనుబంధం ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రామంలోనే వెండితెరపై సినిమా చూసే అవకాశం లభించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. థియేటర్లకు వెళ్లలేని వారికి గ్రామంలోనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సినిమా వీక్షించే అవకాశం కల్పించిన ధీరజ్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సినిమా ప్రదర్శనతో కన్సాన్పల్లి గ్రామంలో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది.

# ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనానికి నేటితో తెర!

- సెప్టెంబర్ 23 అర్ధరాత్రి 12 గంటల వరకు దర్శనాలు.. 25న హుస్సేన్సాగర్లో మహా నిమజ్జనం




**హైదరాబాద్, సెప్టెంబర్ 22: (ప్రజావాణి )** హైదరాబాద్ ఖైరతాబాద్లో కొలువుదీరిన 69 అడుగుల శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతి దర్శనాలకు సెప్టెంబర్ 23 అర్ధరాత్రి 12 గంటలతో ముగింపు పలకనున్నారు. బడా గణేశ్ను దర్శించుకోవాలనుకునే భక్తులు ఈ గడువులోగా తమ దర్శనాన్ని పూర్తి చేసుకోవాలని ఉత్సవ కమిటీ సూచించింది. సెప్టెంబర్ 24న నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా గణేశుడి చుట్టూ ఉన్న షెడ్డు, బారికేడ్ల తొలగింపు తదితర పనులు చేపట్టనున్నందున ఆరోజు భక్తులకు దర్శనాలు పూర్తిగా నిలిపివేయనున్నారు. అనంత చతుర్దశి సందర్భంగా సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర ప్రారంభమై, మధ్యాహ్నం 12 గంటలలోపు హుస్సేన్సాగర్లో నిమజ్జనం పూర్తి చేయాలని ఉత్సవ కమిటీ లక్ష్యంగా పెట్టుకుంది. భారీ గణపయ్యను చివరిసారిగా కనులారా వీక్షించాలనుకునే భక్తులు సెప్టెంబర్ 23 అర్ధరాత్రిలోపు దర్శనానికి రావాల్సి ఉంది.

# గత వారం రోజులుగా వీధిలైట్లు బంద్.. పట్టించుకోని అధికారులు!

- పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామం 3 వ వార్డులో చీకటి



**పుల్కల్: సెప్టెంబర్ 22 మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలోని 3వ వార్డులో గత వారం రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో వీధులు పూర్తిగా చీకటిమయం కావడంతో ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొంది. వీధిలైట్లు పనిచేయడం లేదని సంబంధిత వార్డు మెంబర్ లక్ష్మి పంచాయతీ సెక్రెటరీ మరియు ఉప సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోని పరిస్థితి నెలకొంది సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వీధిలైట్లను మరమ్మతు చేసి రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని 3 వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

## వాటర్ ట్యాంక్ వద్ద అపరిశుభ్రత.. తాగునీటిపై గ్రామ ప్రజలు అధికారులపై. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





మిషన్ భగీరథ ద్వారా గ్రామ ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ లోపల అపరిశుభ్రత, ట్యాంక్ చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ప్రజలు తాగునీటిగా వినియోగించే నీటిని నిల్వ చేసే వాటర్ ట్యాంక్ పరిసరాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాల్సి ఉన్నప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడంతో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ నీటిని ప్రజలు నిత్యం తాగుతున్న నేపథ్యంలో నీటి ట్యాంకుల పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. ట్యాంక్ను ఎప్పటికప్పుడు శు భ్రపరచకపోతే నీటి నాణ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని, దీంతో ప్రజల ఆరోగ్యంపై కూడా ఆందోళన నెలకొంటుందని స్థానికులు అంటున్నారు. గ్రామంలో తాగునీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయాలు, నీటి కలుషితంపై అనుమానాలు ఉంటే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. వాటర్ ట్యాంక్ను అధికారులు తక్షణమే పరిశీలించి, లోపల పూర్తిస్థాయిలో శుభ్రపరిచడంతో పాటు ట్యాంక్ చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు అందేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచాలని కోరుతున్నారు.

# పాఠాలు చెప్పేది లేదా సారు...?

- పొద్దస్తమానం సొంత పెత్తనాలేనా?...
- ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి
- విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్
- ఇట్లా అయితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందా...?

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా నిత్యం ఫోన్ లో కాలక్షేపం చేస్తూ బడి వేలల్లో బయట కాలక్షేపం చేస్తున్నారంటు ఉపాధ్యాయునిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. మధిర మండలం జడ్.పి.హెచ్.ఎస్ మహదేవపురం లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పై జిల్లా విద్యాశాఖాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేసారు.
లక్షల్లో జీతం తీసుకుంటూ



పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సిన సీనియర్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఏ రోజు కూడా సక్రమం గా పాఠాలు చెప్పడం లేదని,ఏ క్లాస్ కూడా సిలబస్ పూర్తి చేయలేదని పాఠశాలకు సమయానికి కూడా రారని వచ్చినా కూడా ఎప్పుడు పడితే అప్పుడు బయటకి వెళ్తారని స్కూల్ కి వచ్చిన దగ్గర నుండి ఫోన్ లో మాట్లాడుతూ టైం పాస్ చేస్తారని సదరు ఉపాధ్యాయుని ప్రవర్తనతో విద్యార్థులకు చాలా నష్టం జరుగుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా సదరు ఉపాధ్యాయుని విషయం లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. సదరు ఉపాధ్యాయుని విషయం పై గతం లో కూడా హెచ్ఎం కి తెలిసి కూడా నిశ్శబ్దం అయ్యారని,
అందుకే జిల్లా విద్యాశాఖాది కారులు ఇప్పటికయినా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.
ఇప్పటికైనా సదరు ఉపాధ్యాయుడు తన ప్రవర్తన మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# లక్నాపూర్ ప్రాజెక్టు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 22:**పరిగి మండలం లక్నాపూర్ ప్రాజెక్టు వద్ద వినాయక నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సర్ )డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ,ఎస్సై,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు,భద్రతా చర్యలు, మౌలిక వసతులపై అధికారులతో చర్చించారు. నిమజ్జనం ప్రశాంతంగా,సజావుగా జరిగేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

# శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**రాయికల్; సెప్టెంబర్ 22 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. రాయికల్ పట్టణ శివారులోని వాగు వద్ద నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి నిర్వాహకుడు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభాయాత్ర, నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. నిమజ్జనానికి అవసరమైన వేదిక, విద్యుత్ దీపాలు ఏర్పాటు



చేయాలని, వైద్య సేవలు, అగ్నిమాపక, మత్స్య శాఖ అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుద్ధ్య పనులు చేయించాలని సూచించారు. భారీ క్రేన్లు, చిన్న క్రేన్లు, గజ ఈతగాళ్లను అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైతే అదనంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలతో పాటు భక్తులు,



పిల్లలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన వేడుకలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రూరల్ సీఐ సుధాకర్,మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ ఎస్.నాగార్జున, ఎంపీడీవో బింగి చిరంజీవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అన్ని దానాల్లో కెల్లా గొప్పదానం అన్నదానంశంకర తనయుడి సన్నిధిలో

- లంబోదర ఉత్సవ కమిటీమిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో





**జమ్మికుంట సెప్టెంబరు 22 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి సమీపంలో 30 వ వార్డులో లంబోదర ఉత్సవ కమిటీమిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళవారం అన్నదానం నిర్వహించగాఈ అన్న ప్రసాదం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై భగవంతుడి ప్రసాదం స్వీకరించికార్యక్రమాన్ని విజయవంతం చేశారు బోల్నేని శ్రీలత, మధుకర్ రావు స్నేహ రావు అన్న ప్రసాద వితరణకు దాతలు కాగా పెద్ద ఎత్తున భక్తులు హాజరయి ప్రోగ్రామ్ విజయవంతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారుఅన్ని దానాల్లో కెల్లా గొప్ప దానం అన్నదానం అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత భక్తి భావాన్ని పెంపొందిస్తా యని వెల్లడించారుమూషిక వాహనుడు బొజ్జ గణపయ్య సన్నిధిలో భక్తజనులందరూ భక్తి శ్రద్ధలతో స్వామి వారికి పూజలు నిర్వహించారుఅందరూ బాగుండాలని లంబోదరుడినీ ప్రార్థించినట్టు తెలిపారు

# రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) కార్యక్రమం

- ఒక రైతు -- ఒక గుర్తింపు -- సమగ్ర సేవలు
- మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్

**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 22. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అగ్రిస్టాక్ కార్యక్రమంలో భాగంగా, రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడి) ప్రక్రియను చేపడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 22 నుండి 30వ తేదీ వరకు గ్రామాల్లో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరుతోంది.



వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటల వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఎఫ్ ఎఫ్ ఎస్. (ఫ్రేమవర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్స్ యాప్) ద్వారా ఎరువుల కొనుగోళ్లకు సులభతరం. బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందేందుకు ఉపయోగకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సేవలు పొందేందుకు వీలు. రైతు సేవలు, సబ్సిడీలు అలాగే ఇతర వ్యవసాయ సేవలకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. గ్రామాల్లో నిర్వహించే రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలి. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ అలాగే ఇతర అవసరమైన పత్రాలతో హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం రైతులకు ఫార్మర్ ఐడి నెంబర్ కేటాయించబడుతుంది. ఈ ఫార్మర్ ఐడి భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ వ్యవసాయ సేవలను పొందేందుకు కీలకంగా ఉపయోగపడుతుంది. రైతులు అందరూ సెప్టెంబర్ 22 నుండి 30వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేస్తున్నట్లు, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు.

# పరిగిలో తాత్కాలిక డి ఎస్ పి భవనాన్ని పరిశీలించిన



- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 22:**పరిగి పట్టణంలో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక డీఎస్పీ కార్యాలయ భవనాన్ని పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,మరియు జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంలోని కార్యాలయ గదులు, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు,ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు తదితర అంశాలను పరిశీలించారు. డీఎస్పీ కార్యాలయం అందుబాటులోకి రావడంతో పరిగి పరిధిలోని ప్రజలకు పోలీస్ శాఖ సేవలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు,శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో గణనాథుడి ఉత్సవాల్లో పాల్గొన్న

- కొలిపాక శ్రీనివాస్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 22:**పెద్దపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించిన కొలిపాక శ్రీనివాస్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.
పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు చేరుకున్న కొలిపాక శ్రీనివాస్ ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఐక్యత, సోదరభావాన్ని చాటేలా ఉండాలని పేర్కొన్నారు.



ఉత్సవాల్లో యువత, నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు కొలిపాక శ్రీనివాస్‌ను శాలువాలతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఆయా వార్డుల్లో భక్తులు, యువకులు,



మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో భక్తి వాతావరణం నెలకొంది. గణనాథుడి మండపాల వద్ద భక్తుల సందడి కనిపించింది. ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు నిర్వాహకులు, స్థానికులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.

# ఈనెల 26న అయ్యప్ప స్వామి భక్తుల సమావేశం

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 (ప్రజావాణి)**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో ఈనెల 26న అయ్యప్ప స్వామి భక్తుల సమావేశం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ, శంకుస్థాపన విషయాలపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్తులు, అన్ని వర్గాల ప్రజలు సమావేశానికి విచ్చేసి తమ విలువైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. సమావేశంలో నిర్మాణ కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, పశ్య శ్రీనివాస్ రెడ్డి, పోలిశెట్టి నరసింహారావు, అట్లూరి హరిబాబు, కోలా నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర గౌడ్, దేవరం ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి కిరణ్ పాల్గొన్నారు.



# ప్రేగు క్యాన్సర్ తో బాధపడుతున్న బాలిక కు అండగా “ మార్నింగ్ ఫ్రెండ్స్ గ్రూప్”....

**హుజురాబాద్ ప్రజావాణి సెప్టెంబర్:22** “తీవ్రమైన ప్రేగు క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ ఆసుపత్రి ఖర్చులకు సైతం ఇబ్బంది పడుతున్న నిరుపేద బాలికకు హుజురాబాద్ పట్టణానికి చెందిన ‘మార్నింగ్ ఫ్రెండ్స్ గ్రూప్’ సభ్యులు అండగా నిలిచారు. తమ వంతు సామాజిక బాధ్యతగా 20,500 ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ?వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన మైస శరణ్య అనే చిన్నారి గత కొంతకాలంగా ప్రేగు క్యాన్సర్‌తో బాధపడుతోంది. కుటుంబం అత్యంత నిరుపేద స్థితిలో ఉండటంతో చికిత్స అందించడం తల్లిదండ్రులకు భారంగా మారింది. చివరికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లేందుకు కనీస రవాణా ఖర్చులు కూడా లేక ఆ కుటుంబం తీవ్ర దీనస్థితిని అనుభవిస్తోంది. ఈ విషయాన్ని కాట్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాసగోని కిరణ్ కుమార్ హుజురాబాద్‌లోని ‘మార్నింగ్ ఫ్రెండ్స్ గ్రూప్’ దృష్టికి తీసుకెళ్లారు. బాలిక దీనగాథను విని చలించిపోయిన గ్రూప్ సభ్యులు తక్షణమే స్పందించి విరాళాలు సేకరించారు. ఇందులో భాగంగా.కౌన్సిలర్ వర్దినేని రవీందర్‌రావు 5,000,నాగార్జున డైరీ చైర్మన్ ప్రభాకర్‌రావు 5,000,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ 2,000,?మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్ 1,000,పాక సతీష్ 1,000,?ధనవర్ష రాజు 1,000,?చంద్రగిరి ప్రవీణ్ 500 లు మొత్తం 20,500 నగదును సమకూర్చి బాధిత కుటుంబానికి అందజేశారు.దాతలు స్పందించాలి : -మాజీ సర్పంచ్ కిరణ్ ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాసగోని కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. శరణ్య క్యాన్సర్ చికిత్సకు భారీగా ఖర్చు అవుతుందని, పేద కుటుంబం కావడం వల్ల ఆ భారాన్ని మోయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారిని కాపాడేందుకు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలనుకునే దాతలు 9866907717 నంబర్‌కు ఫోన్‌పే,గూగుల్‌పే ద్వారా నగదు పంపి ప్రాణదానం చేయాలని కోరారు.



# మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణకు కూరపాటి శివకృష్ణ కృషి

- 2 అడుగులతో ప్రారంభించి6 అడుగుల మట్టి గణపతిగా రూపుదిద్దిన కళాకారుడు





**జమ్మికుంట 22 సెప్టెంబర్ (ప్రజావాణి)**పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని కూరపాటి శివకృష్ణ గత ఐదు సంవత్సరాలుగా తనదైన శైలిలో మట్టి గణపతులను స్వయంగా తయారు చేస్తున్నారు తొలుత 2 అడుగుల మట్టి గణపతితో ప్రారంభించిన ఆయనప్రస్తుతం 6 అడుగుల భారీ మట్టి వినాయక విగ్రహాన్ని స్వయంగా తయారు చేశారు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు దూరంగా పర్యావరణానికి హాని కలిగించని సహజ రంగులను ఉపయోగిస్తూ విగ్రహాన్ని రూపొందించడం విశేషం.ప్రకృతిని కాపాడుతూ భక్తి భావాన్ని చాటేలా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న కూరపాటి శివకృష్ణను పలువురు అభినందించారుఈ సందర్భంగా కూరపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి భక్తులు స్థానికులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు

## బాల గణేష్ ఉత్సవ కమిటీ వారి గణపతి దర్శించుకున్న

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని తను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి 23వ వార్డులో బాల గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన మట్టి గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ కాలుష్య దృశ్య మట్టి గణపతిని నవరాత్రి పూజల కోసం ఏర్పాటుచేసిన బాల గణేష్ ఉత్సవ కమిటీ వారికి శుభాకాంక్షలు తెలిపి అందరు కూడా రాబోయే కాలంలో ఇలాంటి మట్టి గణపతి ఏర్పాటు చేసుకొని ఎక్కడి వారూ అక్కడే నిమర్జనం చేసుకునేల మట్టి గణపతి లోని ఏర్పాటు చేసుకోవాలని తద్వారా కాలుష్య నివారణకు తమ వంతు ఉపకారం చేసిన వారు అవుతారని ఇలా ఒకరిని చూసి ఒకరు మట్టి గణపతినీ పూజించేలా తయారవుతారని ఈ నవరాత్రుల పూజలు అందుకున్న గణనాధుని ఆశీస్సులు 23వ వార్డు ప్రజలందరిపై పట్టణ ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వార్డు ప్రజలు విగ్నేశ్వర స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సమస్యలపై ఉద్యమం







**మేడిపల్లి సెప్టెంబర్ 22( మన ప్రజావాణి)** విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్ పేర్కొన్నారు.మంగళవారంఏఐఎస్ఎఫ్ మేడిపల్లి మండల మహాసభ ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్,సిపిఐ మేడిపల్లి మండల రచ్చ కిషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు కేంద్రంలో బీజేపీ పాలనలో విద్యార్థులకు చేసింది ఏమీలేదని అన్నారు.తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా విద్యార్థుల కు కేంద్రం నుంచి తీసుకువచ్చిందే మీలేదన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన కౌన్సిల్ ని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడు: శ్రీకాంత్ కార్యదర్శి: అరవింద్ ఉపాధ్యక్షుడు:వెంకట్ సహాయ కార్యదర్శి: హర్షవర్ధన్ కోశాధికారి:శివమణి ఎన్నికయ్యారు.

## సేవే లక్ష్యంగా.. బోడుప్పల్‌లో అన్నదాన మహోత్సవం

● టీఎన్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు రామోలా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**మేడిపల్లి సెప్టెంబర్ 22( మన ప్రజావాణి)** చత్రపతి శివాజీ మహారాజ్ టీమ్ ఆధ్వర్యంలో, తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టీ.ఎన్.ఎస్.ఎఫ్) బోడుప్పల్ అధ్యక్షుడు రామోల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ కళ్యాణ్ కుమార్,మల్కాజిగిరి పార్లమెంట్ కార్యదర్శి వసునూరి సన్నీ పాల్గొని వినాయకుడుకి ప్రత్యేక పూజలు చేసి,అన్నప్రసాద వితరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు తమవంతు సహకారం అందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఆంధ్రప్రభ రిపోర్టర్ వెంకన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు,స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ం

## ఎర్రగట్టు శివ భక్తాంజనేయ ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ

● కోరే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద పంపిణీ





**జమ్మికుంట సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి రంగమ్మపల్లి గ్రామ పరిధిలోని ఎర్రగట్టు శివ భక్తాంజనేయ ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు కోరే కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారుహైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అన్నప్రసాద దాతలు కోరే లక్ష్మి, కీర్తిశేషులు కోరే కొమురయ్య ఆశీస్సులతో ఈ మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారుసంస్థ చైర్మన్ కోరే నవ్య రాజ్‌కుమార్ కోరే స్రవంతి రమేష్ భరద్వాజ్ సుచిత ప్రణయ్ శ్రీచరణ్ తదితర కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణను పర్యవేక్షించారుఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని అందజేశారు స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారుఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగాభక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయిభక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు హేమలత వీరన్న వార్డు సభ్యులు గ్రామ ప్రజలు దేవస్థాన చైర్మన్ పడీదల సంపత్ రావు కమిటీ సభ్యులు రామాయణ కళాకారులు భజన భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారుఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తుల్లో భక్తిభావంతో పాటు సేవా స్ఫూర్తి పెంపొందుతుందని పలువురు అభిప్రాయపడ్డారుమహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కోరే కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలుభక్తులు అభినందించారు

## మిషన్ భగీరథ నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలి

● ప్రతి నల్లాకు ఆన్--ఆఫ్ బటన్ ఏర్పాటు చేసుకోవాలి:
● ఏఈ మాల్యాద్రి



**మంచాల, సెప్టెంబర్ 22 (ప్రజావాణి):** మంచాల మండల కేంద్రంలోని మంచాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ -- జలార్పణ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ మాల్యాద్రి పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏఈ మాల్యాద్రి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటిని ప్రజలు వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఇంటి నల్లాకు ఆన్--ఆఫ్ బటన్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా వచ్చి ఆగిపోయిన తర్వాత నల్లాలను అలాగే వదిలేస్తే ట్యాంకుల్లోని నీరు వెనక్కి వెళ్లి కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.
గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నందున కొత్తగా ఐదు బోర్లు వేయించాలని, అలాగే మిషన్ భగీరథ పైప్‌లైన్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రతి ఇంటికీ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ కోరారు. ముఖ్యంగా గ్రామంలోని 1, 2, 3 వార్డుల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని, సంబంధిత అధికారులు వెంటనే పైప్‌లైన్లను పరిశీలించి మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని అన్నారు.గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ కోరారు. నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ పందుగుల లింగం గౌడ్, వార్డు సభ్యులు గ్యార జంగయ్య, పుదుత సాయిలు, నీళ్ల పారిజాత, కృష్ణ, గద్దం పారిజాత, బాబయ్య, దూసరి కల్పన కుమార్, మాజీ

## శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

● పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్,కొత్త కిషోర్ గౌడ్,



**మేడిపల్లి సెప్టెంబర్ 22( మన ప్రజావాణి)** శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
గణపతికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు,
అభిషేకాలు,కుంకు మార్చనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఉత్సవాలు కొనసాగు తున్నాయి.ఈ ఉత్సవాలకు విగ్రహ దాతగా గుండెకారి నరేష్--లాస్య దంపతులు సహకరించగా, అన్నప్రసాద దాతలుగా కుంచాల హేమంత్ రావు--లక్ష్మి దంపతులు, ఎలక్ట్రికల్ వర్క్ నల్లనా కిషోర్ పద్మ తమ సేవలను అందిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అసోసియేషన్ సభ్యులు కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా దాతలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయు రారోగ్యాలు, శాంతి సమృద్ధులు నెలకొనాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్,బొమ్మక్ కళ్యాణ్ కుమార్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, పడతాం లోకేష్,ఆసర్ల బీరప్ప,రాపోలు ఉపేందర్ కమిటీ సభ్యులు జయకృష్ణ,జి.నరేష్ ,సాయి కుమార్,రామకృష్ణ, పరమేష్,విజయ్,సాయి ప్రవీణ్,ప్రసాద్ గౌడ్,బండారి శ్రీధర్,బొబి,నరసింహ, రామకృష్ణ ,నందు,నిఖిలంద్ర,కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

■ కార్తీక మాస బ్రహ్మోత్సవాలకు భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం
■ శ్రీ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
■ ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి
■ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రజావాణి):** జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లాలోని లింగాల ఘనపూర్ మండలంలోని జీడికల్ గ్రామంలో గల శ్రీ రామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో 2026 కార్తీక మాస బ్రహ్మోత్సవాలు, జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి గొప్ప చరిత్ర, ప్రాశస్త్యం ఉందని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రెండు నెలల ముందుగానే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
నవంబర్ 24 నుంచి 29 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆలయం చుట్టూ కనీసం ఒక కిలోమీటరు పరిధిలో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించేలా సూక్ష్మ స్థాయిలో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గతసారి సుమారు 25 వేల మంది భక్తులు హాజరయ్యారని, ఈసారి 40 వేల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా శుద్ధ తాగునీరు, ముడి నీటి సరఫరా చేయాలన్నారు. అలాగే శాశ్వత టాయిలెట్ బ్లాక్‌లను తగిన నీటి, విద్యుత్ సరఫరాతో నిర్మించాలని సూచించారు.జనగామ--జీడికల్ రహదారి పనులను పూర్తి చేయాలని, ఆలయం ఎదురుగా ఉన్న ఫోర్‌లైన్ రోడ్డులో మీడియన్ అభివృద్ధి, హార్టికల్చర్ శాఖ ద్వారా పచ్చదనం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో ఆలయం నుంచి వెళ్లే మూడు కిలోమీటర్ల రహదారి పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.
ఆలయ కళ్యాణ మండపం సమీపంలోని భూమిలో పచ్చదనం, చిన్నపాటి పార్కును అభివృద్ధి చేయాలని, ఆలయ పరిసరాల్లో లెవలింగ్, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.
బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించి, జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి ఆలయ ఖ్యాతిని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా, ఫెన్సింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈఈ పీఆర్ ద్వారా సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, తదితర పనుల అంచనాలను సిద్ధం చేయాలన్నారు.
వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆలయ ప్రాంగణాల్లో లైటింగ్, డెకరేషన్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.
బ్రహ్మోత్సవాల కోసం రూట్ మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు. రూట్ మ్యాప్‌కు క్యూఆర్ కోడ్ రూపొందించి జిల్లా, పోలీసు వెబ్‌సైట్లలో ఉంచాలన్నారు. సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.
అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం సమగ్ర పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. బందోబస్తును పటిష్ఠంగా నిర్వహించి, షీ టీమ్స్, క్రైమ్ టీమ్స్, పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా మోహరించనున్నట్లు తెలిపారు.
లిసీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
అనంతరం (30) మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు.
అంతకుముందు ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని వారికి అందించారు.
జాతర ప్రధాన తేదీలులి

- జాతర ప్రారంభం: 23-11-2026 (సోమవారం)
- కార్తీక పౌర్ణమి: 24-11-2026 (మంగళవారం)
- ఎదురుకోళ్లు: 27-11-2026 (శుక్రవారం)
- కళ్యాణం: 28-11-2026 (శనివారం)
- రథోత్సవం: 29-11-2026 (ఆదివారం)
- జాతర ముగింపు: 05-12-2026 (శనివారం)

ఈ సమీక్ష సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, ఎంపీడీఓ శివశంకర్ రెడ్డి, తహసీల్దార్ ఆండాలు, ఆలయ కమిటీ ఛైర్మన్ మూర్తి, ఈఓ వంశీ, సర్పంచ్, డీఎంహెచ్‌వో వాణిశ్రీ, ఎస్ఈ ఎన్‌పీడీసీఎల్ సంపత్ రెడ్డి, మిషన్ భగీరథ ఇన్‌ట్రా ఈఈ శ్రీకాంత్, ఈఈ పీఆర్ రవీందర్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన బయ్యారం రైతులు



**ప్రజావాణి ?బయ్యారం సెప్టెంబర్ 22.** బయ్యారం పెద్ద చెరువు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన రాస్తారోకో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.ఇరిగేషన్,రెవెన్యూ అధికారుల తీరుపై మండిపడుతూ రైతులు,రైతు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు.తొలుత పంటలకు నీరు విడుదల చేస్తామని చెప్పి,ప్రస్తుతం అధికారులు ఆ మాటను విస్మరించడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుత పంటలకు,అపరాలకు నీటిని విడుదల చేస్తారా.లేదా. అంటూ ఇరిగేషన్ అధికారులు,ఎమ్మార్వోను నేరుగా నిలదీశారు.?ఈ ఆందోళనపై ఇరిగేషన్ ఏఈ పృథ్వి స్పందిస్తూ... బయ్యారం పెద్ద చెరువు 'మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు'గా ఉందని,నీటి విడుదలపై ప్రభుత్వం,ఉన్నతాధికారుల నుంచి ఇప్పటివరకు తమకు ఎటువంటి సమాచారం రాలేదని తెలిపారు.రైతు ఆందోళనను పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి,రెండు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.అయితే అధికారుల సమాధానంతో సంతృప్తి చెందని రైతు సంఘాల నాయకులు, రాబోయే 15 రోజుల్లోగా నీటిని విడుదల చేయకపోతే తమంతట తామే తూములు బద్దలు కొట్టి నీటిని పారించుకుంటామని కఠినంగా హెచ్చరించారు.?అనంతరం తహసీల్దార్ సప్పిడి నాగరాజు,సీఐ రవీందర్, ఎస్ఐ ప్రశాంత్ బాబు, ఇరిగేషన్ ఏఈ పృథ్వి రైతుల నాయకులతో చర్చలు జరిపి నీటి విడుదలపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో రైతులు తమ రాస్తారోకో ఆందోళనను విరమించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు,ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు,బీజేపీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ రావు,తిరుమల చంద్రారెడ్డి,ఏనుగుల ఐలయ్య,సూరం రవీందర్ రెడ్డి,కొండ్రేడ్డి సోమిరెడ్డి,కత్తి రమేష్,భూషయ్య,వల్లాల వెంకన్న, యరసంగి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

● మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 22. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల లో జరుగుతున్న రెండు కాంప్లెక్స్ మీటింగులలో పాల్గొన్నానీ విద్యార్థిని, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా తరగతులను నిర్వహించాలని, ఇంగ్లీష్ భాష పై ప్రావీణ్యం వచ్చే విధంగా వారికి శిక్షణ ఇవ్వాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ ఉంటూ అందరికీ డిజిటల్, ఎఫ్ ఎల్ ఎన్, తరగతుల ద్వారా అత్యుత్తమ బోధనలు అందించాలని, కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న (34) ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలో పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆరోగ్య మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని తెలిపారు, పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు విద్య బోధనలపై వివరంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు జరుగుతున్న పోషణ అభియాన్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా, మన అంగన్వాడీ – మన బాధ్యత కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆహారం వైవిధ్యం ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన నిర్వహించారు. జిల్లా స్థాయి, ప్రాజెక్టు స్థాయి, గ్రామం/ వార్డ్ లలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు (ఫీడింగ్ ప్రాక్టీస్ డే ) నిర్వహించి, గ్రామస్తులతో





స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో రుచికరమైన ఆరోగ్యకరమైన వంటకాలు తయారు చేయించడం జరిగిందని, అంగన్వాడి ఆయాలు, కార్యకర్తలు, సూపర్వైజర్స్, ప్రాజెక్ట్ అధికారులు సిడిపివోలు, అందరూ గ్రామస్థాయిలో అంగన్వాడీలలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారంగా నిర్వహించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలు, ఆడవారికి ప్రభుత్వం నుండి అందిస్తున్న సౌకర్యాలను కచ్చితంగా అందజేసే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. తాహసిల్దారు కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాసేవల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సర్టిఫికెట్లకు సంబంధించి జాప్యం చేయకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంట వెంటనే జారీ చేయాలని, మండల స్థాయిలో వచ్చిన ప్రజావాణి దరఖాస్తులలో రెవిన్యూ సదస్సులు, సాదా బైనామా తదితర దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షం లో సంబంధిత విభాగానికి సిఫారసు చేసి దరఖాస్తుదారునికి సమాచారం అందించాలని తెలిపారు, ఎస్ ఐ ఆర్, ప్రక్రియను



నోటీసులు అందుకున్న వారి గ్రీవెన్స్ లను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఓటు ను మ్యాపింగ్ చేయాలని, ఇప్పటివరకు రెస్పాండ్ గాని ఓటరు ను స్వయంగా కలిసి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఇన్చార్జి డిఈఓ మందుల శ్రీరాములు, ఇంచార్జ్ వెల్ఫేర్ అధికారిని శిరీష, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో అనురాధ, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మట్టె సురేష్ కి అక్షర కిరీటి బిరుదు



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 22. (మనం సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన, 176వ కవి సమ్మేళనంలో దేశవ్యాప్తంగా వచ్చిన కవులు, రచయితలకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి చెందిన మట్టె సురేష్ కు సాహిత్య పరంగా తాను చేసిన సేవలకు గుర్తించి, సమాజం పైన జరుగుతున్న అనేక సమస్యలపై తన కవిత్వం తో తన సిరా చుక్కతో ప్రశ్నించడం మొదలుపెట్టాడు. సాహిత్యంపరంగా భద్రాద్రి, కొత్తగూడెం పాల్ ఇంజనీరింగ్ కాలేజ్ లో జరిగిన 176 కవితా గానం కల వైభవం కార్యక్రమం లో సురేష్ కి 'అక్షర కిరిటి' బిరుదును ప్రధానం చేశారు. సురేష్ మాట్లాడుతూ... మహాత్మా అంటూ తన రాసిన కవితని ఆవేశ పూర్వకంగా, కవిత ద్వారా సమాజాన్ని ప్రశ్నించడం మొదలుపెట్టాడు. అలాగే ప్రపంచవ్యాప్తంగా తెలుగు కీర్తిని పెంచాలని అందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా అతనికి అక్షర కిరిటీ బిరుదు అందించిన శ్రీ శ్రీ కళావేదిక సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# చింతకుంటలో తాగునీటి కోసం బోరు ఏర్పాటు

● దాతృత్వంతో ముందుకొచ్చిన కాదులూరి కుటుంబ సభ్యులు

**చింతకుంట సెప్టెంబర్ 22: మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి** అందోల్ మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కాదులూరి సత్యనారాయణ, సుధాకర్, రాధాకిషన్ కుటుంబ సభ్యులు తమ వంతు సహకారంతో ముందుకు వచ్చారు. వారి తండ్రి కాదులూరి రాములు, తల్లి దుర్గమ్మ జ్ఞాపకార్థం గ్రామంలో మంచినీటి కోసం బోరు ఏర్పాటు చేశారు. చింతకుంట గ్రామ పెద్దలు బంగారిగల్ల మల్లయ్య ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామానికి ఫిల్టర్ వాటర్ అందించేందుకు దాతలు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు ఉన్న సమయంలో దాతలు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు దుర్గయ్య, గుండెగల్ల మల్లయ్య, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ఎం. యాదగిరి, నిరూడి యాదగిరి, బి. కృష్ణ, బి. అశోక్, సీతారాల దుర్గయ్య, చక్రాల లక్ష్మయ్య, శీను, వి. నారాయణ, చాంద్ పాషా, ఎం. శ్రీశైలం, అర్జున్, రాజు, ముదిరాజు సంఘం పెద్దలు బి. రాములు, గోపాల్, సీహెచ్. మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



# దసరా నాటికి పెద్దపల్లి ఆర్టీసీ బస్సు డిపో ప్రారంభం

● రూ.8 కోట్లతో కొనసాగుతున్న నిర్మాణ పనుల పరిశీలన.. నాణ్యతలో రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలి

● రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 22** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రూ.8 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఆర్టీసీ బస్సు డిపో పనులు వేగంగా కొనసాగుతున్నాయని, దసరా పండుగ నాటికి డిపోను ప్రారంభించేలా పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న నూతన ఆర్టీసీ బస్సు డిపోను ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ విజయరమణ రావు పరిశీలించారు. డిపో నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న పనులు, నిర్మాణ నాణ్యత, ఇతర మౌలిక వసతులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు



మాట్లాడుతూ.. పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నంగా ఉన్న ఆర్టీసీ బస్సు డిపోను రూ.8 కోట్లతో మంజూరు చేయించామని తెలిపారు. డిపో నిర్మాణ పనులు ప్రస్తుతం వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి అనుకూలంగా ఉండేలా అన్ని సౌకర్యాలతో డిపోను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి దసరా పండుగ సందర్భంగా దేవి నవరాత్రుల్లో నూతన ఆర్టీసీ బస్సు డిపోను



ప్రారంభించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి నూతన బస్సు డిపో అందుబాటులోకి రావడంతో ప్రజా రవాణా మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. డిపో ప్రారంభం అనంతరం పెద్దపల్లి నుంచి వివిధ ప్రాంతాలకు బస్సు సర్వీసులను మరింత విస్తరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్, నూగిల్లా మల్లయ్య ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మనస్తాపం: బావిలో దూకి మహిళ ఆత్మహత్య



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ సెప్టెంబర్ 22 (ప్రజావాణి):**అనారోగ్య సమస్యలు తాళలేక ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎండపల్లి మండలంలోని రాజారంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... రాజారంపల్లి గ్రామానికి చెందిన క్యాతం శంకరమ్మ (58) కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన శంకరమ్మ, ఇంట్లో ఉన్న చేద బావిలో దూకి ప్రాణాలు విడిచింది. మృతురాలి సోదరుడు గాజుల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# పెద్దకోడెపాక గ్రామంలో రైతు రిజిస్ట్రీపై అవగాహన సమావేశం

**ప్రజావాణి శాయంపేట** మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో నిర్వహించిన ఈ అవగాహన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామ సర్పంచ్ మంద దినా, వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ పాల్గొన్నారు. 01-01-2026 నుండి 13-08-2026 మధ్యకాలంలో కొత్త పట్టాదారు పాస్బుక్లు పొందిన రైతులు, అలాగే ఇంతకు ముందు రైతు రిజిస్ట్రీ చేయించుకోని పాత రైతులు తమ సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ప్రియదర్శిని సూచించారు. ప్రత్యామ్నాయంగా, సమీప మీ సేవా కేంద్రాల్లో కూడా రైతు రిజిస్ట్రీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వరి, పత్తి మరియు ఇతర పంటల కొనుగోళ్లకు రైతు ఐడీ తప్పనిసరి అని, అలాగే యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడానికి రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని ఆమె



పేర్కొన్నారు. పంట రుణాలు పొందేందుకు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రయోజనాలను పొందేందుకు కూడా రైతు రిజిస్ట్రీ అవసరమని తెలిపారు. రైతు రిజిస్ట్రీ నమోదును వేగవంతం చేసేందుకు 22-09-2026 నుండి 30-09-2026 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు మరియు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి రైతు రిజిస్ట్రీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించిన రైతులు మరియు భూమిని విక్రయించిన కేసులు వ తేదీ నాటికి 100 శాతం రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలని ఆమె సూచించారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు రైతులతో సమన్వయం చేసుకుని, వారికి అవసరమైన సహకారం అందిస్తూ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# గణపతి వేడుకల్లో టీ-షర్టుల వితరణ

**ప్రజావాణి,ఇనుగుర్తి:**మండల కేంద్రం ఇనుగుర్తి లో మాల యువత గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు లో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త, జీ మార్ట్ యాజమాన్యం గుగులోత్ రమేష్ ప్రత్యేక ఆర్థిక సహకారం అందించారు ఉత్సవాల్లో పాల్గొని యువకులకు మంగళవారం టీ-షర్టులను వితరణ చేశారు. దాతగా అందజేశారు. ఈ సందర్భంగా గుగులోత్ రమేష్ మాట్లాడుతూ... గ్రామంలో భక్తిభావం పెంపొందించడంతో పాటు ఉత్సవాలను ఆధ్యాత్మికతతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మాల యువత కమిటీ సభ్యులు రమేష్ ఉదారతను కొనియాడారు. సకాలంలో తమకు మద్దతుగా నిలిచి, ఉత్సవ కమిటీకి సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, మాల యువత సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం



# మానవత విలువలు పెంపొందించుకోవాలి

● ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ పంజాల ఐలయ్య





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రజా వాణి )**ప్రతి ఒక్కరూ మానవత విలువలను పెంపొందించుకొని జీవించాలని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ పంజాల ఐలయ్య అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆకాంక్ష ట్రస్ట్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రున్ వాల్ వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన మానవత విలువలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మానవత విలువలు ఐదు రకాలు సత్యం,ధర్మం,ప్రేమ,దయ, అహింస ఉంటాయని అవగాహన కల్పించారు. మానవత విలువలతో నిస్వార్థంగా జీవించినప్పుడే మానవుని జీవితానికి సార్థకత అన్నారు. మానవత విలువలతో పెంపొందించుకోవాలంటే శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకాంక్ష ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వరరావు,గిరిజన సమైక్య జిల్లా నాయకులు భూక్యా హరినాయక్,ట్రస్ట్ సభ్యులు పి.రామారావు, కస్తూరిబా స్కూల్ ఇన్చార్జి ఎస్ఓ బి.విజయ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యం

● విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్, వైద్యాధికారి



**ప్రజావాణి ?బయ్యారం సెప్టెంబర్ 22.**బయ్యారం మండలం జగ్గుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ హాస్టల్‌లో మంగళవారం విద్యార్థుల కోసం మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాలం,చలికాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణలు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన సూచనలు అందించారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు మంజూరైన స్కూల్ బ్యాగులు,షూస్,నోట్ పుస్తకాలను సర్పంచ్,డాక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరంవిద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్,వైద్యాధికారి విద్యార్థులతో కలిసి ఆరారించి,భోజనం నాణ్యతను,రుచిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఓ బుగ్గ రామయ్య,హాస్టల్ వార్డెన్ నర్సింగ తిరుమలరావు,హాస్టల్ ఏఎన్ఎం పార్వతి,జగ్గుతండ పంచాయతీ ఏఎన్ఎం సమ్మక్క, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీముని పాదం జలపాతం

● పచ్చని దట్టమైన అడవిలో ప్రసిద్ధ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక క్షేత్రం





**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 22. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, అటవీ శాఖ గూడూరు రేంజ్ పరిధిలో ఉన్నటువంటి భీముని పాదం జలపాతం తాటివారి వేంపల్లి బీట్ కంపార్ట్ మెంట్ నెంబర్ 1027 లో ఉన్నందున, భీముని పాదం జలపాతం కు సంబంధించిన ఏకో డెవలప్మెంట్ కమిటీని అన్ని విధాలుగా అర్హత కలిగిన తాటివారి వేంపల్లి జిపి నుండి ఎంపిక చేయాలని, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు వినతి పత్రాన్ని, సర్పంచ్ తాటి వసంత రమణయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంజేడు ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సోలం వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు బీరబోయిన తిరుమలేష్ లు పాల్గొన్నారు

# స్వర్ణం సొంతమాయె



## ఫైనల్లో శ్రీలంకపై భారత్ ఘన విజయం

### ఆసియా క్రీడల మహిళల క్రికెట్

నాగోయ (జపాన్) : ఆసియా క్రీడల్లో భారత మహిళలు తొలి స్వర్ణం సాధించారు. టీ20 ఫార్మాట్‌లో జరిగిన టోర్నమెంట్‌లో తిరుగులేని విజేతగా నిలిచారు. మంగళవారం జరిగిన ఫైనల్లో శ్రీలంకపై భారత్ 147 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. భారత్ తొలుత 20 ఓవర్లలో 3 వికెట్లకు 216 పరుగులు చేయగా, ఛేదనలో శ్రీలంక 15.4 ఓవర్లలో 69 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆసియా క్రీడల్లో పసిడి పతకం టీమ్ ఇండియా అమ్మాయిల సొంతమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు టాప్ ఆర్డర్ భారీ స్కోరు అందించింది. ఓపెనర్లు స్మృతీ మంధాన (79, 45 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సులు), షెఫాలీ వర్మ (48, 29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు), రిచా ఘోష్ (49 నాటౌట్, 22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. మంధాన ఏడు సిక్సర్లు, ఐదు ఫోర్లతో అర్థ సెంచరీ బాదింది. షెఫాలీ వర్మ తనదైన శైలిలో మూడేసి సిక్సులు, ఫోర్లతో దండెత్తింది. రిచా ఘోష్ డెత్ ఓవర్లలో అదిరే ముగింపు అందించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (19, 17 బంతుల్లో 3 ఫోర్లు) నిరాశపరిచింది. భారీ ఛేదనలో శ్రీలంక అమ్మాయిలు చతికిల పడ్డారు. భారత బౌలర్లు దీప్తి శర్మ (3/6), షెఫాలీ వర్మ (2/3), శ్రేయాంక పాటిల్ (2/9), శ్రీ చరణి (2/13) వికెట్ల వేటలో విజృంభించారు. దీంతో 15.4 ఓవర్లలోనే శ్రీలంక మహిళలు 69 పరుగులకు ఆలౌటయ్యారు. కెప్టెన్ చమరి ఆటపట్టు (29, 21 బంతుల్లో 5 ఫోర్లు) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ చెప్పుకోదగిన ప్రదర్శన కనబరచలేదు. 147 పరుగులతో భారీ విజయం సాధించిన భారత్ స్వర్ణం సొంతం చేసుకోగా.. శ్రీలంక రజత పతకంతో సరిపెట్టుకుంది.

**బ్యాడ్మింటన్‌లో పతకం ఖాయం** బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు పతకం ఖాయం చేసింది. మంగళవారం జరిగిన మెన్స్ టీమ్ ఈవెంట్ క్వార్టర్‌ఫైనల్లో ఆతిథ్య జపాన్‌పై 3-0తో భారత్ ఘన విజయం సాధించింది. జపాన్‌పై విజయంతో ఆసియా క్రీడల్లో 40 ఏండ్ల తర్వాత మెన్స్ జట్టు బ్యాడ్మింటన్‌లో పతకం అందుకోనుంది. తొలి సింగిల్స్‌లో లక్ష్యసేన్ 11-21, 21-5, 21-19తో కొడాయ్ నరొకపై గెలుపొంది అదిరే ఆరంభం అందించాడు. డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 21-18, 24-22తో హోకి, యుగోలపై గెలుపొందారు. రెండో సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి 21-10, 21-19తో కొకిపై ఖతర్నాక్ విజయం సాధించాడు. నేడు సెమీఫైనల్లో అగ్ర జట్టు చైనాతో భారత్ తలపడనుంది.

# గట్టెక్కిన అయ్యర్‌సేన!



## ● జపాన్‌పై 2 పరుగులతో గెలుపు

**శానో (జపాన్) :** పసికూన జపాన్‌పై అగ్రజట్టు భారత్ కష్టంగా గట్టెక్కింది. ఐదు ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో భారత్ తొలుత 32/4 పరుగులు చేసింది. బ్యాటింగ్‌కు కష్టమైన పిచ్‌పై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (16, 12 బంతుల్లో 1 ఫోర్), సంజు శాంసన్ (9, 7 బంతుల్లో 1 ఫోర్) రాణించారు. అభిషేక్ శర్మ (0), ఇషాన్ కిషన్ (3), తిలక్ వర్మ (1 నాటౌట్), శివం దూబె (0 నాటౌట్) నిరాశపరిచారు. 30 బంతుల భారత ఇన్నింగ్స్‌లో కేవలం రెండు బౌండరీలు మాత్రమే రాగా.. ఒక్క సిక్సర్ కూడా కొట్టలేదు. ఊరించే ఛేదనలో జపాన్ అద్భుతానికి చేరువైంది. 5 ఓవర్లలో 3 వికెట్లకు 30 పరుగులు చేసింది. వాషింగ్టన్ సుందర్ (2/13) రెండు వికెట్లు పడగొట్టినా.. జపాన్ బ్యాటర్లు లక్ష్యం దిశగా సాగారు. ఓపెనర్ ఫ్లెమింగ్ (12, 12 బంతుల్లో 1 ఫోర్), బెంజమిన్ (9 నాటౌట్, 8 బంతుల్లో), ఇబ్రహీం (4, 3 బంతుల్లో ఓ ఫోర్) పరుగుల వేట సాగించారు. ఆఖరు ఓవర్లలో జపాన్‌కు 9 పరుగులు అవసరం కాగా.. భారత్ ఐదు పరుగులే ఇచ్చి ఊపిరీ పీల్చుకుంది. ఆసియా క్రీడల ముంగిట ఆతిథ్య జపాన్, భారత్ ఏకైక టీ20 మ్యాచ్‌లో గెలుపొందిన అయ్యర్‌సేన సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఆసియా క్రీడల క్రికెట్‌లో భారత్ నేరుగా క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకోగా.. ప్రత్యర్థి ఇంకా ఖరారు కాలేదు.



# చాంపియన్ నజాముద్దీన్

హైదరాబాద్ : తెలంగాణ షో జంపింగ్ పోటీల్లో 11 ఏండ్ల యువ రైడర్ మిర్ నజాముద్దీన్ చాంపియన్‌గా నిలిచాడు. కండ్లుచెదిరే నైపుణ్యాలను నిలకడగా ప్రదర్శించిన నజాముద్దీన్.. 105-110సెమీ షో జంపింగ్ (అండర్-14)లో రికొట్ట హార్స్‌తో అదరగొట్టాడు. ఇదే విభాగంలో సూర్యరామ్ వర్మ, ఐజా మిర్‌లు టాప్-3లో నిలిచారు. 60సెమీ షో జంపింగ్ అండర్-14, ఓపెన్ విభాగంలో సైతం మిర్ నజాముద్దీన్ ఆజామ్ విజేతగా నిలిచాడు.

# ముగిసిన తెలంగాణ షో జంపింగ్

హైదరాబాద్ : 10 రోజులు, 120 పతక ఈవెంట్లు, 450 రైడర్లు పోటీపడిన ఈఎఫ్ఐ జాతీయ క్వాలిఫయర్, తెలంగాణ షో జంపిన్ చాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. వయో విభాగాలు సహా ఓపెన్ కేటగిరీల్లో షో జంపింగ్‌లో పతక ప్రదర్శన కనబరిచిన రైడర్లను నాసర్ పోలో, ఈక్వెస్ట్రియన్ అకాడమీ ప్రతినిధులు అభినందించారు. విజేతలకు ఎన్ఎఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ నవాబ్ మీర్ కుతుబుద్దీన్ ఖాన్ బహుమతులు ప్రదానం చేశారు.






# రిటైర్మెంట్ ప్రకటించిన ఫాస్ట్ బౌలర్

హైదరాబాద్ : ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ (36) అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. వరుస గాయాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే, ఫ్రాంచైజీ లీగుల్లో మాత్రం కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లండ్ తరఫున అన్ని ఫార్మాట్లలో కలిపి 146 మ్యాచ్‌లలో 253 వికెట్లు తీసిన మార్క్ వుడ్, 38 టెస్టుల్లో 119 వికెట్లు సాధించారు. 2015 యాషెస్, 2019 వన్డే వరల్డ్ కప్, 2022 టీ20 వరల్డ్ కప్ గెలిచిన జట్లలో ఆయన సభ్యుడిగా ఉన్నారు



# ఓసీఏ అబ్జర్వర్‌గా రవికాంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** జపాన్‌లో జరుగుతున్న 20వ ఆసియా క్రీడల్లో ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) అబ్జర్వర్‌గా తెలంగాణ స్పోర్ట్స్ కమిటీ సభ్యుడు, అర్జున అవార్డు గ్రహీత వి. రవికాంత్ రెడ్డి నియమితులయ్యారు. భారత క్రీడారంగానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా ఓసీఏ ఈ కీలక బాధ్యతలు అప్పగించింది.

# క్రికెట్‌కు వుడ్ వీడ్కోలు

లండన్: ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్ గెలిచిన రెండు ప్రపంచకప్ (2019 వన్డే, 2022 టీ20) లలో సభ్యుడిగా ఉన్న అతడు.. 11 ఏండ్ల కెరీర్‌లో 38 టెస్టులు, 70 వన్డేలు, 38 టీ20ల్లో ఇంగ్లిష్ జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. 2015లో అరంగేట్రం చేసిన ఈ బౌలర్.. టెస్టుల్లో 119, వన్డేల్లో 80, టీ20ల్లో 54 వికెట్లు పడగొట్టాడు.






# అక్టోబర్ 1న ఐఎల్‌టీ20 వేలం..

ఇంటర్నేషనల్ టీ20 లీగ్ వేలానికి సమయం దగ్గరపడింది. అక్టోబర్ 1వ తేదీన దుబాయ్‌లో ఆక్షన్ జరుగనుంది. ఐసీసీ అకాడమీ ఇండోర్ ఫెసిలిటీలో నిర్వహించనున్న వేలంలో 20 దేశాలకు చెందిన ఆటగాళ్లు పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే.. ఈసారి ఎనిమిది వందలకు పైగా క్రికెటర్లు రిజిష్టరవ్వగా.. వడబోత అనంతరం రెండొందల మంది మాత్రమే వేలంలో నిలిచారని నిర్వాహకులు వెల్లడించారు.దుబాయ్ వేదికగా ఐఎల్‌టీ20 వేలం జరుగుంది. అక్టోబర్ 1వ తేదీన అక్కడి ఐసీసీ అకాడమీ ఇండోర్ ఫెసిలిటీలో ఆక్షన్ ఉండనుంది. వేలానికి మరో తొమ్మిది రోజులే ఉండడంతో.. ప్రతి ఫ్రాంచైజీ వద్ద ఎంత డబ్బుంది? ఎంత మంది క్రికెటర్లు వేలంలో ఉన్నారు? ఎన్ని స్లాట్లు ఖాళీగా ఉన్నాయి? అనేవి కీలకంగా మారాయి. ఈసారి ప్రతి ఫ్రాంచైజీ 13 లక్షల అమెరికన్ డాలర్లు(భారతీయ కరెన్సీలో రూ.12.42 కోట్లు) ఖర్చు చేయనుంది. అయితే.. రిటెన్షన్‌కు దాదాపు రూర.6 కోట్లు పోగా.. మిగతా ఆరు కోట్లలో అవసరమై ఆటగాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నాయి ఫ్రాంచైజీలు.

# బ్లడ్ బ్యాంక్‌ను నిస్వార్థంగా నడిపిస్తున్నా

**రక్తాన్ని అమ్ముకుంటున్నాడు అనే ఆరోపణలపై చిరంజీవి ఘాటు స్పందన**



తన సినీ ప్రస్థానంలో 48 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 'మెగా యూత్ ఫోర్స్ ఫ్యాన్స్ మీట్'లో మెగాస్టార్ చిరంజీవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా, తనపై, చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌పై గత కొంతకాలంగా ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారాలు, నిందలపై ఆయన అత్యంత తీవ్రస్థాయిలో స్పందించారు. దశాబ్దాలుగా ఎంతో పవిత్రంగా, నిస్వార్థంగా నడిపిస్తున్న బ్లడ్ బ్యాంక్‌లో రక్తాన్ని అమ్ముకుంటున్నారంటూ కొంతమంది చేస్తున్న దారుణమైన ఆరోపణలు పూర్తిగా మూర్ఖత్వంతో కూడుకున్నవని ఆయన కొట్టిపారేశారు.

సినిమాల్లో తాను తీసుకునే భారీ పారితోషికంతో సమానమైన మొత్తాన్ని రక్తం విక్రయించడం ద్వారా సంపాదించాలంటే.. అసలు ఎన్ని కోట్ల రక్తం ప్యాకెట్లను విక్రయించాల్సి ఉంటుందో విమర్శలు చేసేవారికి కనీస ఆలోచన ఉందా? అని చిరంజీవి ఘాటుగా ప్రశ్నించారు. ఎవరి వద్ద నుంచి ఎలాంటి డొనేషన్లు స్వీకరించకుండా, కేవలం తన సొంత కష్టార్జితంతోనే ఈ సేవా సంస్థను స్థాపించి నడుపుతున్నానని స్పష్టం చేశారు. రక్తదానం అనే పవిత్ర ప్రక్రియ ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడుతున్న వేళ, ఇటువంటి పనికిమాలిన వ్యాఖ్యలను తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇవ్వనని, ధర్మమే తనను కాపాడుతుందని వ్యాఖ్యానించారు.

# సినీ ప్రయాణంలో 48 ఏళ్లు పూర్తి..



**'శివశంకర వర ప్రసాద్' నుంచి 'చిరంజీవి' వరకు అపూర్వ ప్రయాణంపై మెగాస్టార్ భావోద్వేగం**




తన జీవితంలో అతిపెద్ద విజయమని వ్యాఖ్య తెలుగు చలనచిత్ర పరిశ్రమలోకి ఒక సామాన్యుడిగా అడుగుపెట్టి, ఎన్నో విజయాలను సొంతం చేసుకుని మెగాస్టార్ గా అవతరించిన చిరంజీవి... తన సినీ ప్రయాణంలో 48 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా అత్యంత భావోద్వేగపూరిత పోస్ట్‌ను పంచుకున్నారు. 1978 సెప్టెంబర్ 22న తాను నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' వెండితెరపై విడుదలైన రోజే తన జీవితంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ రోజున కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే తన అసలు పేరును 'చిరంజీవి'గా మార్చుకున్నానని, నేడు అదే పేరు తనకు కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత గుర్తింపుగా మిగిలిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు.

సుదీర్ఘమైన ఈ 48 ఏళ్ల పయనంలో ఎన్నో రకాల పాత్రలను పోషించానని, లెక్కలేనన్ని అపూర్వ విజయాలు, గౌరవాలు, జాతీయ అంతర్జాతీయ అవార్డులను అందుకున్నానని చిరంజీవి పేర్కొన్నారు. తనకు నటుడిగా అవకాశాలు ఇచ్చిన నిర్మాతలు, తనలోని సరికొత్త నటనను ఆవిష్కరించిన దర్శకులు, అహర్నిశలు శ్రమించిన సాంకేతిక నిపుణులు, తోటి నటీనటులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇవన్నీ ఒకెత్తయితే తనపై కోట్లాది మంది అభిమానులు చూపిస్తున్న నిరంతర ప్రేమాభిమానాలే తన జీవితంలో అతిపెద్ద విజయమని, అభిమానులను తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ శిరస్సు వంచి ధన్యవాదాలు అర్పిస్తున్నానని వెల్లడించారు. కాగా, చిరు నటించిన మొదటి సినిమా 'పునాది రాళ్లు' అయినప్పటికీ, 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదలైంది. ప్రస్తుతం ఆయన 'కాకా', 'విశ్వంభర' వంటి భారీ ప్రాజెక్టులతో వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతున్నారు.

# మహావీర్ కర్ణగా రాఘవ లారెన్స్..

**అంచనాలు పెంచుతున్న ఫస్ట్ లుక్!**




ప్రముఖ నటుడు రాఘవ లారెన్స్, దర్శకుడు రమేశ్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'మహావీర్ కర్ణ' నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో కర్ణుడి పాత్రలో రాఘవ లారెన్స్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ మూవీస్ తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఈ పోస్టర్‌ను విడుదల చేయడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. పెన్ మూవీస్ అధినేత జయంతిలాల్ గడ, ఆర్‌వి స్టూడియోస్ మరియు శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాఘవ లారెన్స్ తన కెరీర్‌లో మొదటిసారిగా ఒక పౌరాణిక పాత్రను పోషిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమాను ప్రేక్షకులకు ఒక గొప్ప విజువల్ ఫీస్ట్‌గా అందించాలనే లక్ష్యంతో మేకర్స్ పని చేస్తున్నారని సమాచారం. ఇందుకోసం భారీ సెట్లు, ఆనాటి కాలాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్లు, కళ్లు చెదిరే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అత్యాధునిక విఎఫ్ఎక్స్ హంగులతో కర్ణుడి ప్రపంచాన్ని అపూర్వమైన రీతిలో తెరపై ఆవిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. గంభీరమైన రాజ్యాలు, పురాతన యుద్ధ క్షేత్రాలు, ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలని దర్శకుడు రమేశ్ వర్మ భావిస్తున్నారు. గౌరవం, విధి, విశ్వాసం, త్యాగాలకు ప్రతీకగా నిలిచే కర్ణుడి పాత్రలో లారెన్స్ ఎలా ఉంటారన్నది ఆసక్తికరం. సినిమాలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ఒక్కొక్కటిగా వెల్లడిస్తామని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# రష్మిక అంకితభావం అద్భుతం..

**: 'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లే**




రష్మిక మందన్న ప్రధాన పాత్రలో తాను దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా' గురించి, ఆమెతో తనకున్న అనుబంధం గురించి దర్శకుడు రవీంద్ర పుల్లే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రష్మికతో కలిసి పనిచేయడం ఒక స్ఫూర్తిదాయకమైన, మర్చిపోలేని అనుభూతి అని ఆయన అన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సుదీర్ఘమైన, ఎమోషనల్ పోస్ట్ చేశారు. "కొన్ని పుట్టినరోజులు కేవలం శుభాకాంక్షల వల్ల ప్రత్యేకంగా నిలుస్తాయి. కానీ ఈ పుట్టినరోజు మాత్రం ఆ విషెస్ చెప్పిన వారి వల్ల మరింత ప్రత్యేకంగా మారింది. నాకు కాల్స్, మెసేజ్‌లు, పోస్టుల ద్వారా విషెస్ చెప్పిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీరు చూపించిన ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది" అంటూ రవీంద్ర తన పోస్టులో పేర్కొన్నారు. అనంతరం 'మైసా' చిత్రం గురించి ప్రస్తావిస్తూ.. "మా ప్రయాణంపై నమ్మకం ఉంచి, 'మైసా' చిత్రాన్ని ఇంతగా ఆదరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రోత్సాహం మాటల్లో చెప్పలేనిది. ఈ కల నిజం కావడానికి అండగా నిలిచిన నా టీమ్, కుటుంబం, స్నేహితులు, ముఖ్యంగా రష్మిక మందన్న గారికి నేను ఎంతో రుణపడి ఉంటాను" అని ఆయన వివరించారు. రష్మిక గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "ఈ సినిమాను నమ్మి, ఎంతో విశ్వాసంతో నిలబడిన రష్మిక గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. 'మైసా' కోసం ఆమె ఎంతో నిజాయితీ, అంకితభావం, హృదయంతో పనిచేశారు. ఆమెతో కలిసి పనిచేయడం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఈ ప్రయాణంలో ఆమె ఒక ముఖ్యమైన భాగం కావడం సంతోషంగా ఉంది" అని రవీంద్ర పుల్లే తెలిపారు. "మీ అందరి ప్రేమ నన్ను మరింత బాధ్యతాయుతంగా ఉండేలా చేస్తుంది. మెరుగైన పని చేయడానికి నన్ను ప్రోత్సహిస్తుంది. మరిన్ని మంచి కథలతో మీ ముందుకు వస్తాను. ఈ ప్రయాణంలో అందరం కలిసి ముందుకు సాగుదాం" అని చెబుతూ ఆయన తన పోస్టును ముగించారు. ప్రస్తుతం రవీంద్ర పుల్లే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# స్టైలిష్ అవతార్‌లో రాశి ఖన్నా..

**మోనోక్రోమ్ ట్రెండ్ సెట్!**



టాలీవుడ్ లోనే కాక బాలీవుడ్ చిత్ర పరిశ్రమలలో పవర్-డ్రెస్సింగ్ గోల్స్‌ను సెట్ చేస్తూ అలరిస్తున్న బ్యూటీ రాశి ఖన్నా, తాజాగా తన స్టైలిష్ ఫోటోలతో సోషల్ మీడియాను ఊపేస్తోంది. షార్ప్‌గా ఉన్న క్లాసీ వైట్ బ్లేజర్ మిని డ్రెస్‌లో ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ అండ్ రాయల్ పోజులు నెటిజన్లను అవాక్కయ్యేలా చేస్తున్నాయి. మోడర్న్ టచ్‌తో ఉన్న ఈ మోనోక్రోమ్ అవతార్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఫ్యాన్స్ మనసులను కొల్లగొడుతున్నాయి..ఆ విశేషాలు చూద్దాం.. తాజా స్పెషల్ ఫోటోషూట్ కోసం రాశి ఖన్నా ప్రసిద్ధ స్టైలిస్ట్ షీఫా జే గిలానీ డిజైన్ చేసిన వైట్ బ్లేజర్ మిని డ్రెస్‌ను ఎంచుకుంది. ఇక ప్లంగింగ్ నెక్‌లైన్, స్ట్రక్చర్డ్ షోల్డర్స్‌తో ఉన్న ఈ వైట్ అవుట్‌ఫిట్‌లో రాశి ఎంతో ఎలిగంట్‌గా కనిపిస్తోంది. దీనికి తగ్గట్టుగా సాఫ్ట్ రెట్రో వేవ్ బ్యాంగ్స్, వార్మ్ బ్లష్ టోన్స్, నూడ్ లిప్‌స్టిక్ జత చేసి ఆమె ఇచ్చిన రాయల్ లుక్ ఈ ఫోటోషూట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది సోషల్ మీడియాలో ఈ గ్లామరస్ పిక్స్ షేర్ చేస్తూ రాశి ఖన్నా "మీరు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తూ ఉన్న సమయంలో.." అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు "స్టన్నింగ్", "బ్యూటిఫుల్ ఐకాన్", "ఫ్యాషన్ క్వీన్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. వరుస విజయాలతో సక్సెస్ ట్రాక్: ఇక 'యోధ', 'అరన్మనై 4', 'ది సబర్మతి రిపోర్ట్' వంటి సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించి మంచి విజయాలు అందుకుంది రాశి. నటిగా తనలోని వైవిధ్యాన్ని చూపుతూనే, మరోవైపు హెవీ ఫ్యాషన్ ఎడిటోరియల్ షూట్స్‌తో సౌత్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ టాప్ స్టైల్ ఐకాన్‌గా గుర్తింపు తెచ్చుకుంది.

# రణబాలి నుంచి మెలోడీ సర్ప్రైజ్..



టాలీవుడ్ మోస్ట్ హిట్ పేయిర్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కాంబినేషన్‌లో వస్తున్న సరికొత్త పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీగా నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి "ఏందయ్యా స్వామి" అనే బ్యూటిఫుల్ లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. 1850ల కాలం నాటి పల్లెటూరి వాతావరణం, నూతన దంపతుల ముద్దుల అనుబంధాన్ని చాటే ఈ పాట వినగానే శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తోంది. ఘాశ్రీంశీ =ఘుం - నాని సినిమాల్లో ఇప్పటివరకు ఇలాంటి విలనే లేడా? రాయల్ మ్యాజిక్‌లా విజయ్-రష్మిక కెమిస్ట్రీ: 'రణబాలి' సినిమాలో విజయ్ దేవరకొండ రణబాలిగా, రష్మిక మందన్న జయమ్మగా నటిస్తున్నారు. ఈ "ఏందయ్యా స్వామి" పాట వీరిద్దరి పెళ్లి వేడుక నేపథ్యంతో పాటు నూతన దంపతుల మధ్య ఉండే అమాయకమైన ప్రేమను, సాన్నిహిత్యాన్ని ఎంతో అందంగా చూపుతోంది. ఇక 19వ శతాబ్దపు తెలుగు సాంప్రదాయ పెళ్లి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన తీరు, వారిద్దరి మధ్య ఉన్న హిట్ కెమిస్ట్రీ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అజయ్-అతుల్ దివ్యమైన సంగీతం: ఈ పాటకు ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన స్వరాలు ప్రధాన బలం. పల్లెటూరి జానపద శైలి, ఆధునిక మెలోడీ ట్యూన్స్ కలబోతగా రూపొందిన ఈ పాట వినగానే రిపీట్ మోడ్‌లో పెట్టుకునేలా ఉంది. శ్వేతా మోహన్, అజయ్ గోగావాలే తమ తియ్యని గొంతుతో ఈ మెలోడీకి ప్రాణం పోయగా, సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం నూతన దంపతుల అనురాగాన్ని ఎంతో చక్కగా ఆవిష్కరించింది. ఈ పాట పూర్తి స్థాయిలో విడుదలకాక ముందే, దీనికి సంబంధించిన చిన్న వెడ్డింగ్ ప్రోమో సోషల్ మీడియాను ఊపేసింది. ఇప్పుడు ఫుల్ లిరికల్ సాంగ్ రావడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. విజువల్ గ్రాండియర్, ఎమోషనల్ స్టోరీ టెల్లింగ్, అద్భుతమైన మ్యూజిక్ కలగలిసి ఈ పాటను ఒక టైమ్‌లెస్ లవ్ యాంథమ్‌గా మార్చేశాయి. అక్టోబర్ 16న థియేటర్లలోకి రణబాలి: ఇప్పటికే "ఏందయ్యా స్వామి" పాటతో శ్రోతల మనసు దోచుకున్న 'రణబాలి' చిత్రంపై అంచనాలు తారస్థాయికి చేరాయి. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రం అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఇక విజయ్-రష్మిక మ్యాజిక్ మళ్లీ రిపీట్ కావడం ఖాయమని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com